వాయిస్ గతి నిరంతరుల పై దిలేట్స్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

28-9-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 239, పేజీలు : 10+4 వెల : 6.50


కావేరి జలాలపై 'సుప్రీం'కు: సిఎం సిద్ధరామయ్య

5లో

పెళ్లి వేడుకలో అగ్నిప్రమాదం: 100 మందిపైగా సజీవదహనం

# రైతులకు నష్టం కలిగితే ఇక సహించం

## ● ఆక్వా ఫీడ్ ధరలను వ్యాపార సిండికేట్‌లు పెంచితే తీవ్రచర్యలు ● వ్యవసాయంతో పాటు ఆక్వారంగం గణనీయంగా అభివృద్ధి: సిఎం జగన్



**విజయవాడ, సెప్టెంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆక్వా రైతులకు నష్టం కలిగించాలని చూస్తే ఎంత మాత్రం సహించమని సిఎం జగన్మోహనరెడ్డి హెచ్చరించారు. ఆక్వా ఫీడ్ ధరలను వ్యాపారులు సిండికేట్ మారి భారీ పెంచడాన్ని తీవ్రంగా పరిగణ ిస్తున్నట్లు తెలిపారు. మేత ధరలు పెంచి ఆక్వా ఉత్పత్తుల ధరలను గణనీయంగా తగ్గిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని అసహనం వ్యక్తం చేసారు. ఆక్వా రైతులకు అన్నివిధాలుగా అండగా ఉండాలని అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. తన దృష్టికివచ్చిన అంశాలను తీవ్రంగా పరిగణించిన ముఖ్యమంత్రి జగన్ రైతులకు నష్టం కలిగిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.వ్యాపారులు సిండికేట్‌గా మారి మేత విషయంలో రైతులకు ఇక్కట్లు కలిగిస్తున్న అంశంపై మంత్రులు,.అధికారుల కమిటీ నివేదికను అనుసరించి చర్యలు తీసుకున్నామన్నారు.

ఫీడ్ మార్కెట్ ధరకు భిన్నంగా పెంచి అమ్ముతున్న ఆక్వాఫీడ్ దుకాణాలపై దాడులు నిర్వహిస్తామన్నారు. ఆక్వారంగం అభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టిందన్నారు. మనం రాష్ట్ర ఆక్వా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. మత్స్య సంపద ఉత్పత్తి, ఎగుమతి రంగాల్లో ≫2



**రోబో చాయ్‌వాలా!:** బుధవారం ప్రధాని మోడీ అహ్మదాబాద్‌లోని రోబోటిక్స్ గ్యాలరీని సందర్శించిన వేళ.. ఓ రోబో ఆయనకు చాయ్‌ని అందించిన దృశ్యం

# ప్రధానికి 'రోబో' చాయ్!

**గాంధీనగర్, సెప్టెంబరు27:**ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన సొంతరాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్ 20వ వార్షికోత్సవం సందర్భంగా అహ్మదాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రోబోటిక్స్ గ్యాలరీని ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా ఆ గ్యాలరీలో ప్రదర్శించిన ఓ రోబో మోడీకి చాయ్ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ప్రధాని సామాజిక ≫2



పర్యాటకశాఖ ఉద్యోగులకు అవార్డులు ఇస్తున్న మంత్రి రోజా

# పర్యాటకంలో ఎపి 3వ స్థానం

## అవార్డులు ప్రదానం చేసిన మంత్రి రోజా

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యాటకరంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు మార్పులు తీసుకుని వచ్చిందని ఎపి సాంస్కృతిక,పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా తెలిపారు. సిఎంజగన్ నేతృత్వంలో ఆయన ఆలోచనలకు అనుగుణంగా తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రంలో పర్యాటక, అతిధేయ రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రూ.వేల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయన్నారు.ప్రఖ్యాత ఒబెరాయ్ సంస్థ ఎపిలో 7 స్టార్ హోటళ్లు ప్రారంభించనున్నదన్నారు. 117 టూరిజం ప్రాజెక్టులకు విశాఖలో జరిగిన అంతర్జాతీయ సమ్మిట్‌లో ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. దేశంలోనే 3వ ప్రజాదరణ కలిగిన పర్యాటక ప్రాంతంగా ఎపి ఉందని కేంద్ర పర్యాటకశాఖ వెల్లడించినట్లు తెలిపారు.

బుధవారం విజయవాడలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను మంత్రి రోజా ప్రారంభించారు. ఎపి,ఆన్యువల్ టూరిజం ఎక్స్‌లెన్స్ అవార్డులను మంత్రి రోజా అందజేసారు.5 స్టార్,7 స్టార్ బడ్జెట్ హోటల్స్, ఎకో ఫ్రెండ్లీ విభాగాల్లో పలు హోటల్స్. పలువురు చెఫ్‌లు,ట్రావెల్ ఏజన్సీలకు, అడ్వెంచర్ క్లబ్బులకు అవార్డు అందించారు. ఈసందర్భంగా మంత్రి రోజామాట్లాడుతూ టూరిజంలో అనేక మార్పులు వస్తున్నాయన్నారు. టూరిజంలో ఈజనరేషన్‌కు క్రియేటివిటీ పెరిగిందన్నారు.

స్ట్రెస్ రిలీఫ్‌కు డెస్టినేషనే సొల్యూషన్ పర్యావరణ హిత టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. 2023 సంవత్సరానికి లేపాక్షి ఉత్తమ పర్యాటక ప్రాంతంగా ఎంపికైంది. సిఎం జగన్ పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ దేశంలోనే నెంబరువన్‌గా ఉందన్నారు.టెంపుల్ టూరిజం, నేచర్ టూరిజంకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పర్యాటక స్థలాలను అన్యాక్రాంతంగా కాకుండా కాపాడుతున్నామన్నారు. టూరిజంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రోత్సాహకంగా అవార్డులు ఇస్తున్నామన్నారు.

# జిపిఎస్ ఏకగ్రీవంగా ఆమోదం



## అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి బుగ్గన

### ఉద్యోగి వార్షిక ఆదాయంలో తగ్గుదల ఉన్నా నెలకు రూ.10వేలు కనీస పింఛను భరోసా


### ఉద్యోగి రిటైర్ అయ్యే నాటికి ఉన్న బేసిక్‌పేలో 50శాతం గ్యారెంటీ పెన్షన్

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో ప్రభుత్వ ఉద్యోగుల కోసం నూతనంగా అమలులోకి తీసుకుని రావాలను కుంటున్న గ్యారెంటీ పెన్షన్ స్కీమ్‌కు ఆమోదం లభించింది. కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సిపిఎస్) పరిధిలో ఉన్న ఉద్యోగులు తమకు గతంలో అమలులో పాత ఫించను విధానాన్ని అమలు చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు సిఎం జగన్‌తో నేరుగా సమావేశమైన పరిస్థితి ఉంది.వారి ఎదుట జిపిఎస్‌ను అమలులోకి తీసుకుని వస్తామని సిఎం జగన్ వెల్లడించారు. మంత్రి మండలి సమావేశం ఇందుకు ఆమోదం తెలిపింది.ఈ క్రమంలో జీపీఎస్ బిల్లు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు చివరి రోజున సమావేశంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లులోని కీలక అంశాలను పరిశీలించినట్లు తెలిపారు. ఉద్యోగులకు సిపిఎస్‌కు ప్రత్యామ్నయంగా ఎలా న్యాయం చేయగలమనే దిశలో సిఎం జగన్ పలు మార్లు అధికారులతోచర్చించారు.దాదాపు రెండేళ్లకు పైగా చర్చించి.సముచితమనే అభిప్రాయం ఏర్పడిన తరువాత జిపిఎస్‌ను అమలులోకి తీసుకుని రావాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.సిపిఎస్ పథకం రద్దు, జిపిఎస్ అమలు సందర్భంలో పలువురు ప్రభుత్వానికి పలు సలహాలు ఇచ్చారన్నారు. 2024 తరువాతనో మరి కొన్నాళ్లకో అమలుచేస్తామని, ఇప్పటికి ఈఅంశాన్ని దాటవేయమని చెప్పారన్నారు.ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు చేసిన వాగ్దానానికి కట్టుబడి మంచి చేయాలనుకున్నారన్నారు. జిపిఎస్‌ను అమలు ప్రతిపాదన తెచ్చారన్నారు.ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలకన్నా ఉద్యోగుల ప్రయోజనం కీలక మన్నారు.ఇది ఒక చారిత్రాత్మకంగా నిలిచి ఉండే పథకంగా నిలవాలన్నారు.

ఇక అన్ని రాష్ట్రాలు ఈదిశలో ఆలోచిస్తాయన్నారు. ఉద్యోగి రిటైర్డ్ అయ్యే నాటికి ఉన్న బేసిక్‌పేలో 50శాతం గ్యారెంటీ పెన్షన్ ఇవ్వనున్నారన్నారు. పెన్షన్‌దారు మరణిస్తే భార్యలేదా భర్తకు ఫించన్‌లో 60శాతం గ్యారెంటీ పొందుపర్చారన్నారు. ద్రవ్యోల్బణం ప్రకారం సర్దుబాటు చేసిన డిఎగా లాస్ట్ డ్రా బేసిక్‌పేపై జీవన వ్యయం సర్దుబాటు చేస్తారన్నారు. ఉద్యోగి వార్షిక ఆదాయంలో తగ్గుదల ఉన్నా నెలకు రూ.10వేలు కనీస పింఛను భరోసా ఇవ్వబోతున్నారన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ స్కీం వర్తింపచేస్తారన్నారు. జిపిఎస్ పథకం వర్తించాలంటే బిల్లు ప్రకారం ప్రభుత్వం పేర్కొన్న నిబంధనలు ఓ సారి పరిశీలిస్తే వాలంటరీ రిటైర్మెంట్ అయితే 20 ఏళ్ల ≫6

## 'క్వాష్'పై 'సుప్రీం' విచారణ

# 3కు వాయిదా



**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణను సుప్రీం కోర్టు అక్టోబరు 3కు వాయిదా వేసింది.దీనికి ముందు సుప్రీం కోర్టులో అనుహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి.బుధవారం చంద్రబాబు స్పెషల్ లీవ్ పిటిషన్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టీ ధర్మాసనం ముందుకు వచ్చింది.చంద్రబాబు న్యాయవాది సిద్దార్ లూథ్రా అత్యవసరంగా విచారణ చేపట్టాలని ధర్మాసనంకు తెలిపారు.ఈ కేసును విచారించేందుకు జస్టిస్ ఎస్వీఎన్‌భట్టి విముఖతను వ్యక్తం చేసారు.నాట్ బిఫోర్‌మీ అంటూ వ్యాఖ్యానించారు.మరో బెంచికి ఈ కేసు మరో బెంచి బదిలీ అయింది. ఈ విషయాన్ని లూథ్రా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ దగ్గర ప్రస్తావించేందుకు వెళ్లారు. సిజెఐ ధర్మాసనం కేసును విచారించడానికి అంగీకరించింది.లూథ్రా ధర్మాసనం ఎదుట తన వాదన విన్పిస్తూ కేసు ఈ రోజు లిస్టయినా వాదనలు జరుగలేదని సిజెఐ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఎఫ్‌ఐఆర్‌లో పేరు లేకుండా అరెస్ట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని లూథ్రా వాదించారు. 17ఏను అనుసరించి గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబు అరెస్ట్ చేయకూడదన్నారు. 17ఏను సవరణ చేయక ముందు ఈ స్కామ్ జరిగిందని సిఐడి న్యాయవాది లాయర్ రంజిత్ వాదించారు. విచారణ దశలో ఉండగా ఈ కేసును ఎలా క్వాష్ చేస్తామని సిజెఐ చంద్రబాబు న్యాయవాదిని ప్రశ్నించారు.

మీరు ఈ కేసులో చంద్రబాబుకు బెయిల్ కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. తాము బెయిల్ కోరడం లేదని లూథ్రా తెలిపారు.కేసును త్వరగా లిఫ్ట్ చేయాలనుకుంటున్నామని సిజెఐకి తెలిపారు.చంద్రబాబును సిఐడి కస్టడీ అడుగుతుందని, దానిలోంచి మినహాయింపు ఇవ్వడంతో పాటు, కేసు క్వాష్ చేయాలని కోరారు.

అయితే కేసును ధర్మాసనం విచారిస్తుందని,వారం రోజుల తరువాత విచారణ జరుగుతుందని సిజెఐ స్పష్టం చేసారు.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం ఈ కేసును మరో బెంచికి బదిలీ చేసింది.కోర్టుకు ఇంచుమించు వారం రోజుల సెలవులున్నందున వచ్చే మంగళవారం విచారణ జరిగే అవకాశాలున్నాయి. ≫2




# 'ముందస్తు' బెయిల్ కోసం లోకేష్ అప్పీలు

## హైకోర్టును ఆశ్రయించిన వైనం

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ఇన్నర్‌రింగ్ అలైన్మెంట్ కుంభకోణం కేసులో బుధవారం మరో మలుపుతిరిగింది. తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న లోకేష్ తరుపున న్యాయవాదులు హైకోర్టులో ఈ పిటిషన్ వేసినట్లు తెలుస్తోంది. ఇక ఈ కేసులో ఏ14 నిందితునిగా లోకేష్‌ను సిఐడి చేర్చింది. సదరు పిటిషన్‌ను న్యాయస్థానానికి సమర్పించింది. రాజధాని పేరుతో అమరావతిలోని అన్ని రోడ్లును కలుపుతూ ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్‌ఆర్) వేసే ప్రాజెక్టు పేరిట నాటి టిడిపి సర్కార్ ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడిందంటూ అధికారపార్టీకి చెందినమంగళగిరి శాసనసభ్యుడు ≫2



బుధవారం అనంతలో కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

# పెల్లుబికిన ప్రజావెల్లువ

## వేల సంఖ్యలో రోడ్లపైకి జనం

### కాగడాల ప్రదర్శనతో కదం తొక్కిన మహిళలు

### లెక్కచేయని పోలీస్ ఆంక్షలు

### ర్యాలీలో టిడిపి, జనసేన, సిపిఐ నేతలు

**అనంతపురం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు అరెస్టు నిరసిస్తూ జనం వేల సంఖ్యలో రోడ్లపైకి వచ్చారు. మహిళలు సామాన్య ప్రజలు కూడా పెద్ద ఎత్తున ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని ప్రధాన వీధుల్లో టిడిపి, జనసేన, సిపిఐ నేతలు ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శనపేరుతో జరిగిన ర్యాలీలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగడాల ప్రదర్శనతోపాటు ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా, చంద్రబాబుకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మాజీ సీఎం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారంటూ ఉమ్మడి జిల్లా టిడిపి నేతలు, జనసేన, సిపిఐ నాయకులు కార్యకర్తలు, ఆయా పార్టీల అభిమానులు ర్యాలీ నిర్వహించారు.

ఈ కాగడాల ప్రదర్శనకు, ర్యాలీకి అనుమతి లేదని పోలీసు అధికారులు ప్రకటించడంతోపాటు నిరసన కార్యక్రమాలకు అడ్డంకులు సూచించినప్పటికీ ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున తరలి రావడం విశేషం అని చెప్పొచ్చు. అనంతపురం శివారులోని రుద్రంపేట బైపాస్ నుంచి జిల్లా ప్రభుత్వ ≫2

# అవి నిరూపించలేని కేసులు

## స్కిల్ కేసులో బాబు అరెస్టుకు ఒక్క ఆధారమూ చూపలేదు

## అక్రమ అరెస్టుపై నిరసన చేస్తే హత్యాయత్నం కేసులా

## సీతానగరం నిరసన దీక్షలో నారా భువనేశ్వరి



సితానగరంలో బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన దీక్షలో మాట్లాడుతున్న భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 27:** స్కిల్ డవ్‌లప్‌మెంట్‌కేసులో అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేసారు కానీ ఇప్పటివరకూ ఒక్క అదారమూ చూపలేకపోయారని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. రూ 371 కోట్లు దారి మళ్లించారని చెబుతున్న అ డబ్బులు ఎక్కడికి వెళ్లాయో నిరూపించడంలేదని అన్నారు. ఏకేసులో అయినా అధారాలు చూపించి అరెస్టుచేస్తారు కానీ ఈ కేసులో అధారాలు లేకుండా అరెస్టు చేసి ఇపుడు డబ్బులు ఎక్కడికి వెళ్లాయో విచారిస్తున్నారని అన్నారు. ఇలాంటి విచిత్రాలు ఎవరూ చూసి వుండరని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం సితానగరంలో బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన దీక్షలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబు ప్రజల సోమ్ము దోచుకోలేదని అయినా జైల్లో నిర్బందించారని అయన కోసం మీరందరూ పోరాటానికి వచ్చారు. ప్రజల మనిషని జైల్లో వేసి పందోమ్మిది రోజులైంది. చంద్రబాబు వేసిన ప్రశ్నలకు సిఐడి సమాధానం చెప్పలేక పోయింది. నలభై ఐదేళ్ల రాజకీయ ప్రస్తానంలో ఎన్నో కేసులు పెట్టారుకానీ ఏదీ నిరూపించలేక పోయారు. సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉండి పనిచేసిన వ్యక్తి చంద్రబాబు. ≫2

## జడ్జిల నియామకాల్లో ఇంత జాప్యమా?

### కేంద్రంపై సుప్రీంకోర్టు అసహనం

5లో



బుధవారం ఇండోర్‌లో జరిగిన స్మార్ట్‌సిటీల సదస్సులో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# పోలవరం బ్యాక్‌వాటర్‌పై తెలంగాణ ఆగ్రహం

## కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్న ఏపి

## కేంద్ర జలసంఘానికి తెలంగాణ సర్కార్ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త :** పోలవరం బ్యాక్‌వాటర్‌తో తెలంగాణకు చెందిన 954 ఎకరాల భూమి ముంపుకు గురవుతున్నా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. ముంపు కారణంగా జనవాసాల్లో ప్రజలు జంతుజాలం అనేక ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ ఈ ఎన్ సి మురళీధర్ కేంద్ర జల సంఘానికి లేఖ రాసి తక్షణమే పోలవరం బ్యాక్ వాటర్ వల్ల సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. పోలవరంపై తొమ్మిది అభ్యంతరాలు ఎత్తి చూపినా ఒక్క దానిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించడంలేదని ఆయన లేఖలో పేర్కొన్నారు. సిడబ్ల్యుసి పిపిఏ సమావేశాలో ఇచ్చి హామిలు కూడా అమలు చేయడలేదని తెలంగాణ అభ్యం తరాలను పెడచెవినపెడుతున్న ఆంధ్రప్రదేశ్ సర్కార్‌ను సహజన్యాయ సూత్రాలకు అనుగుణంగా నడుచుకొనేలా మార్గ నిర్ధేశం చేయాలని మురళీ కోరారు.సుప్రీం కోర్టుకు కేంద్రం నివేదించినట్లు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడంలేదని కంటి తుడుపు చర్యలు సరివని ఆయన పేర్కొన్నారు. మరోవైపు మంగళవారం తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తనంతట తాను 90 టిఎంసిల నీరు కేటాయించుకున్నదని ఆంధ్రప్రదేవ్ ప్రభుత్వం కేంద్రజలసంఘం చైర్మన్‌కు లేఖ రాసింది. తెలంగాణకు 90 టిఎంసిల నీరు కేటాయించుకునే హక్కు లేదని ఏపి ప్రభుత్వం తెలిపింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో ఎగువ రాష్ట్రాలకు మళ్ళించే 45 టిఎంసిలు పూర్తిగా తెలంగాణకు దక్కుతాయని అనడం కోర్టు దిక్కరణ అని ఆంధ్రప్రదేశ్ జలవనరులశాఖ ఈ ఎన్ సి చీఫ్ సి.నారాయణరెడ్డి ఆరోపిస్తూ లేఖరాశారు.

దీనికి ప్రతిగా బుధవారం పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తమ అభ్యంతారలు వినతులను పట్టించుకోవడంలేదని తెలంగాణ ప్రభుత్వం ఆక్షే పిస్తూ లేఖా యుద్దంకు దిగింది.

# 3కు వాయిదా

**>>ఇఆర్ఆర్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ 29కి వాయిదా**

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపి హైకోర్టులో విచారణ ఈ నెల 29 వాయిదా పడింది.ఆ రోజు మధ్యాహ్నం ఈ కేసుపై విచారణ జరుగుతుంది.ఈ చంద్రబాబు బెయిల్ పిటీషన్‌పై బుధవారం జరిగిన విచారణలో సిఐడి తరపున ఎజి శ్రీరామ్ వాదనలు విన్పించారు. చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వడం సరికాదని,అలా చేస్తే ఆయన సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉందని వివరించారు.రాజధాని నగరానికి సంబందించిన మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్ రింగ్ రోడ్డు ,దాన్ని అనుసంధానించే రహదారుల ఎలైన్‌మెంట్‌లో అక్రమాలు చోటు చేసుకున్నాయని వైకాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి 2022 ఏప్రిల్ 27న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అదే ఏడాది మే 9న సిఐడి పలువురిపై కేసు నమోదు చేసింది.చంద్రబాబును మొదటి నిందితుడిగా పేర్కొంది. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని చంద్రబాబు హైకోర్టులో నిటిషన్ వేసారు.చంద్రబాబు తరపున వర్చువల్‌గా సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్ధ లూథ్రా ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు పూర్వాపరాలను హైకోర్టు దృష్టికి తెచ్చారు. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేసారని వివరించారు.తమ క్లయింట్‌ను ఇతరులపైన ఉద్దేశం పూర్వకంగానే సీఐడీ కేసులు నమోదు చేస్తోందన్నారు.ఈ కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వాల్సి న అవసరాన్ని వివరించారు.అయితే ఈ కేసును వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది.

**ఎసిబి కోర్టులో 4కు వాయిదా**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్ ఆయనను కస్టడీకి కోరుతూ సిఐడి దాఖలు చేసిన పిటిషన్లను విజయవాడ ఎసిబి న్యాయస్థానం అక్టోబరు4వ తేదికి వాయిదా వేసింది.వీటితో పాటు చంద్రబాబును అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఫైబర్‌నెట్ కేసుల్లో పీటీ వారెంట్లుపై విచారణకు అనుమతిని కోరుతూ సిఐడి దాఖలు చేసిన పిటిషన్లను అదే రోజుకు వాయిదా వేసింది.చంద్రబాబు స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయ్యారు.ఆయన ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలు రిమాండ్‌లో ఉన్నారు. అక్టోబర్5 వరకు ఆయనకు ఎసిబి విజయవాడ కోర్టు రిమాండ్‌కు ఆదేశించింది.ఈ కేసులో చంద్రబాబును ఈ నెల24,25 తేదిలో సిఐడి కస్టడీలో ఉంచి విచారించారు.కస్టడీలో ఆయన సహకరించలేదని,మరో అయిదు రోజులు కస్టడీకి అవకాశం ఇవ్వాలని సిఐడి ఎసిబి కోర్టులో పిటిషన్ వేసింది.అదే సమయంలో చంద్రబాబుకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాదులు ఎసిబి కోర్టు పిటిషన్ వేసారు.ఈ పిటిషన్‌లపై ఎసిబి కోర్టు విచారణ చేపట్టాల్సి వుంది.ఈ నెల 4వ తేదిన విచారణ జరుగుతుంది.చంద్రబాబు కేసులో క్వాష్‌ను కోరుతూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్ వచ్చే నెల 3న విచారణకు వస్తుంది.

# పెల్లుబికిన ప్రజావెల్లువ

>> ఆసుపత్రి జిల్లా పరిషత్, సప్తగిరి సర్కిల్, టవర్‌క్లాక్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు కాగడాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మాజీ మంత్రులు పరటాల సునీత, కాలవ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి మల్లికార్జున, అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, పరిటాల శ్రీరామ్ సతీమణి, జనసేన జిల్లా నాయకులు భవాని రవికుమార్, టిడిపి నాయకులు సరిపూటి రమణ, ఆదినారాయణ, మహిళా నాయకురాలు గాండ్ల విశాలాక్షి, విజయశ్రీరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి అనుమతి లేదని పోలీసు అధికారులు ప్రకటించి ప్రధాన కూడలిలలో పోలీసు బృందాలు మకాం వేసినా కాగడాల ప్రదర్శనతోపాటు నిర్వహించిన ర్యాలీలో ఎక్కువమంది జనం పాల్గొనడం విశేషం. సీఎం జగన్‌డౌన్ డౌన్, చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి తదితర డిమాండ్లతో ప్లకార్డులు పెట్టుకుని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నేతలు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, పార్థసారధి, కందికుంట వెంకట ప్రసాద్, పరిటాల శ్రీరామ్ తదితరులు మాట్లాడుతూ.. టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. వైఎస్సార్సీ ప్రభుత్వంపై తిరగబడేవిధంగా జనం రోడ్లపైకివచ్చారని ఇందుకు అనంతపురంలో జరిగిన ర్యాలీనే ఉదాహరణ అన్నారు. సిఎం జగన్ కక్ష సాధింపు చర్యతో టిడిపి నేతలపైనే అక్రమ కేసులు పెడుతూ వస్తూ చివరకు తమ అధినేతపైనే అక్రమ కేసులు పెట్టాడన్నారు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు ఈ ప్రజా నిరసన అద్దం పడుతోందని, ఇప్పటికైనా పాలకులు తమ తప్పును తెలుసుకోవాలని హెచ్చరించారు.



బుధవారం రాజస్థాన్ ఝుంఝునులోని బిట్స్ పిలానీలో జరిగిన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ ప్రభృతులు

# అవి నిరూపించలేని కేసులు

>> అయన ఊపిరి అలోచన ప్రజలే. ప్రజలకు ఏం చేస్తే మంచి జరుగుతూందో, రాష్ట్రం ఎలా అబివృద్ధి చెందాలి అని నిరంతరం అలోచిస్తారని అన్నారు. స్కిల్ డవ్‌లప్‌మెంట్ కేంద్రాల ద్వారా అనేక మంది సిఇఒలుగా ఎదిగారని అన్నారు. ఎప్పడూ బైటకి రాని నాకు హెరిటేజ్ అప్పగించి ఒక కంపెనీనీ ఎలా నడిపించాలో చెప్పి కంపెనీని అప్పగించగా మూడు నెలల్లో కంపెనీని నడిపించ గలిగాను. తాను వెళ్తున్న దారిలో గుంతలను వీధి లైట్లను కూడా పట్టించుకుని వాటిని పరిష్క రించేవారు. ఇంత బాధ్యతగా ఉన్న వ్యక్తిని జైల్లో పెట్టి ఎం సంతోషంగా ఉంటారు. కుటుంబ పెద్దను జైల్లో పెడితే బిడ్డలు ఊరుకుంటారా నిరసన తెలిపితే హత్యాయత్నం కేసులు పెడుతూన్నారు. సృష్టికి ఆడదే మూలమన్న విషయం మరచిపోయి మహిళలు అనికూడా చూడకుండా కేసులు పెట్టడం దారుణం. రాష్ట్ర ప్రజల పోరాటం ఎన్నటికీ మరచి పోలేమని అన్నారు.యువత భవిష్యత్‌కోసమే లోకేష్ యువగళం ప్రారంభించారని అయన పాదయాత్రను అడ్డుకునేందుకు ఈప్రభుత్వం వాహానాలు, మైకులు ఇతర సామా గ్రీని ఎత్తుకెళ్లిందని ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళం అగదని అన్నారు. చేయిచేయికలిపి చంద్రబాబుకు మద్దతుగా ఉందామని అన్నారు. పోలీ సులు వారి విధులను మరిచి ప్రభుత్వం ఏదిచెబితే అదిచేస్తూన్నారు. రాష్ట్రం మీ జీవితాల గురించి అలోచించి ఎన్నికల్లో మీ ఒటును వినియో గించాలని ధైర్యంతో ఉంటే ఈ ప్రభుత్వాలు ఏమీ చెయ్యలేవదని అన్నారు.

## లోకేష్ అప్పీలు

>>ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) ఫిర్యాదుతో సిఐడి ఈ కేసును దర్యాప్తు చేసింది. ఐపిసి , అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద గత ఏడాది ఏప్రిల్‌లో సిఐడి కేసు నమోదు చేసింది. దర్యాప్తు అనంతరం ఇన్నర్ రింగ్ రోడ్డు అక్రమ అలైన్‌మెంట్ కేసులో చంద్రబాబు కీలక నిందితులుగా ఉన్నట్లు సిఐడి పేర్కొంది.ఈ కేసులో ఇప్పటికే ఏ-1గా చంద్రబాబు,ఏ-2గా నారాయణను సిట్ పేర్కొంది. ఇప్పుడు ఏ-14గా పేర్కొంటూ విజయివాడలోని ఏసీబీ న్యాయస్ధానం మంగళవారం ప్రత్యేక మెమో దాఖలు చేసింది.

ఈ పరిణామాల నడుమ నారా లోకేష్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టాల్సి ఉంది.

## 'రోబో' చాయ్!

>> మాధ్యమాల్లో పంచుకున్నారు. గుజరాత్ సైన్స్ సిటీలో రోబోటిక్స్ గ్యాలరీ ఎంతగానో ఆకట్టుకుంది. రోబో మాకు చాయ్ ఇచ్చిన ఫొటోను మిస్ అవ్వొద్దు అని మోడీ ఆ ఫొటోలకు క్యాప్షన్ ఇచ్చారు. ఈ గ్యాలరీలో అధునాతన రోబోలను ఆసక్తిగా తిలకించిన ప్రధాని వాటిని తన ఫోన్లో ఫొటోలు తీసుకున్నారు. 2003లో గుజరాత్‌కు మోడీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ వైబ్రంట్ గుజరాత్ తొలి సదస్సు జరిగింది. నాటి సంగతులను మోడీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ తొలి సదస్సు జరిగినప్పుడు అప్పటి కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులెవరూ సమావేశాలకు రాలేదు. నేను అభివృద్ధి గురించి ఆలోచిస్తే వారు రాజకీయాలు చూశారు అంటూ పరోక్షంగా కాంగ్రెస్‌ను విమర్శించారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:27/09/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 944138
2nd Prize Rs.7000/- 44042
3rd Prize Rs.3500/-
07894 14492 34053 42668 46360
47492 49797 59811 61618 68977
4th Prize Rs.200/-
1522 2584 2690 3321 3876 4827 7799
8310 9054 9266
5th Prize Rs.100/-
2546 3378 5165 5306 5398 6488 7813
8166 8369 8774
6th Prize Rs.50/-
0011 1845 3050 4652 5738 6968 9173
0049 1851 3062 4724 5741 7109 9197
0065 1879 3218 4888 5751 7215 9292
0170 1898 3441 5108 5866 7241 9452
0296 2084 3653 5147 5958 7440 9460
0436 2138 3816 5154 6230 7450 9634
0497 2280 3911 5208 6394 7803 9711
0557 2705 3914 5248 6483 7809 9763
0610 2713 4145 5324 6555 8507 9794
0978 2851 4238 5383 6596 8585 9817
1022 2862 4289 5474 6707 8604
1072 2889 4470 5571 6725 8625
1103 2891 4473 5585 6905 8992
1446 3009 4533 5621 6918 9067
1623 3020 4564 5655 6928 9164

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 429288
2nd Prize Rs.7000/- 35241
3rd Prize Rs.3500/-
02228 17535 28610 31450 32326
33535 42218 45729 56869 90567
4th Prize Rs.200/-
2652 3101 3574 4268 6788 8321 8427
8936 9063 9273
5th Prize Rs.100/-
0182 0394 1322 1926 3481 4501 6197
8384 8842 9966
6th Prize Rs.50/-
0073 1788 3404 5796 6791 7904 9174
0390 1990 3946 5859 6905 7955 9259
0438 2025 4243 5868 6995 8226 9318
0532 2263 4254 5881 7126 8262 9416
0534 2290 4382 5990 7220 8277 9458
0543 2317 4466 6046 7224 8365 9666
0724 2654 4473 6199 7258 8404 9718
0829 2718 4639 6214 7311 8519 9954
0977 2804 4785 6223 7465 8520 9961
1205 2855 4881 6333 7484 8555 9963
1293 2870 5039 6335 7561 8665
1310 2943 5066 6345 7582 8683
1587 3126 5255 6382 7623 8717
1688 3308 5545 6491 7628 8903
1730 3390 5657 6751 7829 8938

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:27/09/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 847990
2nd Prize Rs.7000/- 24253
3rd Prize Rs.3500/-
42358 49887 56569 66117 66736
71982 75369 81394 84933 89563
4th Prize Rs.200/-
2656 3696 4339 5144 8288 8542 8793
8799 9966 9971
5th Prize Rs.100/-
1014 1417 2515 2889 3333 4135 7536
7949 9290 9478
6th Prize Rs.50/-
0407 1188 2798 4269 6076 7424 8987
[illegible] 2887 4297 6119 7780 9030
0564 1345 3137 4351 6150 7925 9050
0566 1378 3169 4455 6205 7962 9203
0599 1387 3482 4684 6223 7964 9264
0627 1665 3575 4697 6442 8025 9438
0751 1696 3602 5061 6445 8158 9442
0760 1724 3605 5120 6464 8221 9646
0762 1795 3744 5152 6535 8324 9847
0769 1868 3760 5197 6591 8346 9892
0831 2034 3772 5262 6628 8467
0952 2309 3966 5272 6815 8607
0995 2405 4063 5522 6831 8742
1061 2508 4087 5670 7227 8860
1074 2773 4218 6006 7250 8953

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 579566
2nd Prize Rs.7000/- 94516
3rd Prize Rs.3500/-
01924 02303 05832 55310 60107
65527 70011 72550 82211 84899
4th Prize Rs.200/-
1614 3509 4090 4165 5286 5453 5806
6593 9267 9772
5th Prize Rs.100/-
1171 2625 5574 5729 6118 6178 6895
7648 8511 9937
6th Prize Rs.50/-
0004 1542 2669 4297 5906 7466 9222
0007 1546 2779 4310 5945 7475 9272
0047 1707 2946 4336 6062 7527 9542
0149 1805 3266 4458 6111 7654 9567
0558 1952 3276 4489 6221 7675 9568
0736 2004 3358 4676 6348 7807 9625
0763 2020 3515 4892 6529 8284 9640
0921 2181 3558 5078 6681 8319 9667
0961 2238 3724 5098 6686 8596 9808
1123 2326 3738 5116 6749 8651 9854
1188 2353 3919 5145 6918 8666
1228 2410 3956 5252 6938 8700
1287 2465 3981 5332 6941 8760
1414 2508 4169 5494 7108 8765
1529 2561 4223 5774 7416 9105

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:27/09/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 317650
2nd Prize Rs.7000/- 02509
3rd Prize Rs.3500/-
05591 21718 58850 64956 69462
74777 83326 92253 95682 98355
4th Prize Rs.200/-
0396 1122 1777 2001 3986 4696 5807
6830 8304 9639
5th Prize Rs.100/-
3011 4524 4795 6387 6446 6483 6694
6719 8887 9005
6th Prize Rs.50/-
0104 2017 2991 4831 6344 7752 8788
0159 2058 3218 4843 6351 7787 8972
0195 2115 3335 4924 6462 7805 9047
0328 2243 3447 4993 6754 7955 9273
0406 2329 3594 5008 6825 7969 9287
0492 2366 3727 5331 6865 7999 9401
0602 2435 3764 5560 6869 8123 9587
0692 2660 4155 5586 6900 8250 9690
0706 2692 4171 5666 6967 8289 9781
0863 2745 4221 5761 7324 8391 9855
1201 2848 4455 5838 7423 8416
1513 2881 4517 6045 7428 8509
1616 2922 4523 6077 7551 8540
1737 2961 4556 6247 7557 8548
1843 2964 4661 6251 7693 8641

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 218603
2nd Prize Rs.7000/- 75132
3rd Prize Rs.3500/-
07366 12593 14624 28754 34483
38716 39252 66572 75337 92666
4th Prize Rs.200/-
0124 0660 1158 2379 2599 3221 4273
4541 4795 7996
5th Prize Rs.100/-
2227 2358 2370 3307 4903 5548 5663
6263 6891 8763
6th Prize Rs.50/-
0017 1241 2951 4516 5993 8042 9475
0044 1441 3103 4569 6356 8139 9536
0047 1486 3185 4748 6426 8180 9581
0140 1669 3242 4760 6474 8345 9657
0172 1742 3337 4834 6624 8597 9732
0415 1766 3504 4859 6684 8663 9803
0491 1795 3625 5042 6878 8705 9861
0560 1796 3762 5329 6941 8852 9871
0787 2178 3824 5399 7245 8930 9875
0910 2222 3835 5560 7334 9163 9982
1010 2265 4001 5582 7416 9213
1057 2350 4016 5619 7623 9223
1189 2474 4063 5852 7683 9280
1193 2521 4271 5863 7707 9342
1229 2662 4507 5919 7929 9463

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:27/09/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 228132
2nd Prize Rs.7000/- 28676
3rd Prize Rs.3500/-
11459 19001 20180 25088 25840
44115 55037 64825 75981 79408
4th Prize Rs.200/-
0428 1484 1862 2638 2941 4010 4655
6755 7965 8510
5th Prize Rs.100/-
0210 1888 2550 2726 3694 4578 5847
7727 9525 9863
6th Prize Rs.50/-
0069 1401 2860 4579 6174 7337 9005
0108 1408 2981 4611 6320 7460 9185
0111 1535 3145 4743 6400 7674 9443
0236 1579 3213 5236 6518 8035 9610
0326 1778 3408 5471 6703 8102 9654
0334 1898 3434 5476 6789 8143 9656
0349 2002 3460 5514 6977 8152 9795
0465 2046 3474 5527 7072 8252 9802
0471 2250 3660 5583 7123 8474 9821
0516 2311 3873 5588 7175 8482 9929
0749 2391 4182 5655 7181 8550
0944 2562 4250 5683 7187 8617
1004 2614 4264 5931 7189 8826
1100 2812 4347 5954 7251 8851
1352 2830 4449 5970 7323 8990

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 386985
2nd Prize Rs.7000/- 59004
3rd Prize Rs.3500/-
10415 17461 21125 40000 50462
58011 59308 60858 74047 82624
4th Prize Rs.200/-
1885 1919 2757 4202 4463 4600 4633
5669 7222 8600
5th Prize Rs.100/-
0589 0742 3048 3944 4000 4543 5029
5525 7994 8203
6th Prize Rs.50/-
0118 2279 3528 4987 6202 7408 8691
0278 2516 3669 5011 6345 7413 8782
0352 2541 3913 5069 6661 7465 9024
0788 2601 4003 5126 6719 7674 9278
0943 2648 4028 5222 6796 7774 9314
1195 2680 4101 5416 6920 7813 9439
1442 2803 4119 5493 7006 7963 9538
1480 2821 4538 5503 7060 7977 9720
1573 2960 4619 5556 7084 8054 9893
1624 3145 4664 5597 7086 8347 9926
1829 3203 4695 5923 7114 8467
2056 3258 4721 6004 7115 8505
2093 3269 4782 6141 7244 8510
2094 3326 4803 6145 7249 8525
2145 3419 4892 6194 7386 8572

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:27/09/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 736445
2nd Prize Rs.7000/- 28292
3rd Prize Rs.3500/-
12779 16850 34019 55748 61930
70995 84676 86018 87683 88601
4th Prize Rs.200/-
0883 1562 4428 6203 6998 7736 8694
9075 9127 9490
5th Prize Rs.100/-
1110 2912 4704 5056 5450 6080 7563
8518 8799 9114
6th Prize Rs.50/-
0120 1880 3724 4979 6515 7737 9222
0183 1916 3725 5130 6566 7756 9290
0607 1920 3744 5199 6737 7858 9325
0651 1970 3765 5262 6864 8044 9657
0744 2061 3784 5359 6910 8123 9685
0784 2256 3814 5556 7216 8152 9690
0833 2264 3839 5591 7234 8153 9767
0984 2269 3840 5693 7322 8264 9835
1232 2716 3853 5756 7373 8492 9931
1312 3079 3931 5758 7472 8527 9995
1376 3085 4362 5844 7523 8584
1408 3245 4466 6126 7573 8682
1450 3352 4475 6254 7616 8710
1652 3368 4598 6311 7648 8854
1792 3412 4668 6396 7732 8988

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 564341
2nd Prize Rs.7000/- 38916
3rd Prize Rs.3500/-
01464 10768 11511 15300 20918
26393 30650 30986 44857 52822
4th Prize Rs.200/-
2474 3360 4024 6402 6625 6687 6820
7901 9273 9614
5th Prize Rs.100/-
0395 1889 1929 2209 2656 3924 6267
6602 8189 8398
6th Prize Rs.50/-
0058 1222 2645 4671 6017 7536 8199
0123 1236 2762 4713 6048 7612 8202
0232 1397 3025 4740 6090 7821 8393
0343 1565 3079 4750 6247 7829 8407
0492 1647 3440 4886 6252 7883 8437
0596 1688 3465 4894 6254 7891 8446
0850 1753 3776 4920 6311 7939 8961
0853 1813 3902 4963 6388 7952 9040
0866 1823 4082 4974 6409 8011 9581
0895 1840 4198 5145 6424 8067 9957
0945 1869 4349 5400 6600 8072
0975 1953 4359 5430 6641 8089
1102 1970 4528 5498 6957 8111
1110 2439 4565 5683 7224 8149
1155 2530 4645 5821 7346 8162

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:27/09/23

SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 965482
2nd Prize Rs.7000/- 98440
3rd Prize Rs.3500/-
19291 21198 32479 43142 43795
54230 54407 76233 76738 87329
4th Prize Rs.200/-
1315 1736 2659 2958 3797 4301 4788
6070 7641 9180
5th Prize Rs.100/-
0241 5090 5549 5707 5897 7063 7468
8700 9540 9626
6th Prize Rs.50/-
0080 1026 2641 4382 5975 7865 9008
0206 1270 2877 4622 6029 8060 9087
0276 1311 2887 4659 6106 8106 9164
0319 1536 2912 4669 6294 8189 9359
0362 1590 2924 4792 6456 8247 9504
0544 1663 2976 4819 6516 8347 9665
0611 1898 2985 5063 6873 8539 9741
0623 2153 2999 5195 6936 8556 9837
0701 2242 3275 5354 7056 8571 9913
0740 2301 3287 5432 7120 8604 9945
0785 2416 3483 5525 7144 8606
0841 2422 3953 5527 7151 8676
0954 2439 4184 5545 7287 8722
0998 2456 4232 5566 7381 8781
1018 2556 4255 5944 7637 8915

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 153704
2nd Prize Rs.7000/- 97763
3rd Prize Rs.3500/-
18449 29714 31595 31921 42837
64172 64792 75538 86219 86929
4th Prize Rs.200/-
3326 4451 5830 5889 6204 6622 6725
6762 7799 8942
5th Prize Rs.100/-
1006 1129 2047 2242 2521 2554 4739
4773 6574 9016
6th Prize Rs.50/-
0075 1964 3610 4674 6131 7740 8906
0186 2147 3663 4680 6143 7762 9012
0463 2349 3694 4705 6147 7872 9039
0779 2389 3749 4733 6158 7938 9079
0916 2414 3791 4858 6244 8019 9226
1016 2501 3798 5016 6317 8053 9460
1022 2652 3911 5076 6421 8054 9473
1063 2694 3934 5162 6444 8111 9556
1223 2718 4142 5263 6598 8248 9576
1364 2747 4146 5267 6751 8345 9759
1424 2831 4188 5280 6754 8372
1483 2880 4305 5296 6879 8418
1786 2946 4426 5386 7291 8601
1826 3195 4477 5417 7330 8693
1929 3386 4579 5514 7646 8863

# ఇక సహించం

>>అనూహ్య ఫలితాలను సాధిస్తామన్నారు. రాష్ట్రం నుంచి అధికంగా ఆక్వారంగం నుంచి ఎగుమతులు బాగానే ఉన్నాయన్నారు.అయితే ఆక్వా రైతులకు వ్యాపారుల నుంచి రావాల్సినంత సహకారం లేదంటున్నారన్నారు.ఈ సమస్యను అధిగమించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటామన్నారు.ఆక్వా ఉత్సత్తుల క్వాలిటీ పెంచడానికి వీలుగా రైతులకు సహకరించే విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్వా ఉత్పత్తుల క్వాలిటీ పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్బీకెల ద్వారా ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలో మెరైన్ ఉత్సత్తుల్లో 46శాతం రాష్ట్రం నుంచే జరుగుతున్నాయన్నారు.అందుకనే ఈ రంగాన్ని తగిన విధంగా ప్రోత్సహించాలన్నారు.సింగిల్ డెస్క్ పద్ధతిలో పరిశ్రమలకు అనుమతుల విధానంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. అత్యంత పారదర్శక విధానంలో భాగంగా ఈ మార్పులను తీసుకుని వస్తున్నామన్నారు. విశాఖలో డేటా సెంటరును ఏర్పాటు చేస్తున్నామన్నారు.త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆక్వా రైతులకు జరుగుతున్న నష్టంపై ఆరా తీసి,అక్రమాలకు పాల్పడుతున్న వారిపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకునేందుకు వీలుగా ఒక కమిటీని ఏర్పాటు చేసారు.ఈ కమిటీలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ,సిదిరి అప్పలరాజుతో పాటుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ,సీనియర్ ఉన్నతాధికారులు విజయానంద్, పూనం మాల కొండయ్య,కన్నబాబు సభ్యులుగా ఉంటారని తెలిపారు.రాష్ట్రంలో ఆక్వా రైతులు తీవ్ర నష్టాలను చవి చూస్తున్నారు. ఉత్పతి వున్నా చేపలు,రొయ్యలు పెంపకానికి వాటి మేత ధరలు అధికంగా పెరగడం సమస్యగా మారింది.ఆక్వారంగంపై పెట్టుబడికి తగిన రేటు,ఉత్పత్తి,.ఎగుమతి రంగాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇదే సందర్భంగా ఆక్వాఫీడ్ ధరలను వ్యాపారులు జట్టు కట్టి పెంచేసారు.అయితే ఆక్వా ఉత్పత్తుల ధరలు తగ్గించారని వివరించారు.దీని వలన ఆక్వారంగం తమకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తోందని వివరించారు.ఈ ఇబ్బందులను రైతు సంఘాలు,ఇతర నిఘా వర్గాలు ద్వారా సీఎం జగన్‌కు సమాచారం అందించింది.పలువురు రైతులు సైతం సీఎం జగన్‌కు ఫిర్యాదు చేసారు.శ్రీకాకుళం జిల్లా బడగట్ల పాలెంలో మేజర్ ఫిషింగ్ హార ్బర్‌ను, అదే జిల్లాలోని మంచినీళ్లపేటలో ఫిష్ ల్యాండ్ నిర్మాణం చేస్తారు.విశాఖ జిల్లా పూడిమాడకలోను,పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలోను, కృష్ణాజిల్లా మచిలీపట్టణంలోను,గుంటూరు జిల్లా నిజాం పట్టణంలోను, ప్రకాశం జిల్లా కొత్త పట్టణంలోను, నెల్లూరు జిల్లా జువ్వల దిన్నెలో మేజర్ ఫిషింగ్ హార్బరులు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.అంతే కాకుండా ఆక్వా రంగాభివృద్ధికి అనుగుణంగా 8పిషింగ్ హార్బర్లు నిర్మిస్తోందన్నారు.టెస్టింగ్ ల్యాబ్‌లు కోల్డ్‌చైన్లు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ విధమైన నిర్దిష్ట చర్యలు ప్రక్రియల ద్వారా ఓడరేవులు,పోర్టులపై ఆధారపడిన పరిశ్రమలను ప్రోత్సహించడం,తద్వారా ఆర్ధిక పురోగతి సాధించడంతో పాటు,సువిశాల తీర ప్రాంతం ఉన్న రాష్ట్రంలో నూతన ఆర్ధిక నగరాల నిర్మాణం జరిగే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇదే సందర్భంలో నాడు,నేడు కింద రాష్ట్రంలోని అన్ని పశువైద్యశాలను ఆధునీకరించాలని, అవసరమైన చోట నూతన నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు. పశువులకు సైతం అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చిన క్రమంలో అందుకు అనుగుణంగా విస్తృత ప్రయోజనం కల్పించాలని కోరారు.రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున్న వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు.అందులో భాగంగానే ఆక్వా రంగాన్ని ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతులకు ఉద్యానపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు.వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు,శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు,రైతు భరోసా కేంద్రాల.పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకున్నారు.రాష్ట్ర సమాచార శాఖ.సీఎంవో ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి ఆయా అంశాలపై ఆయన అధికారులకు మార్గదర్శకాలు ఇస్తూ మన ప్రభుత్వం అంటే రైతు పక్షపాతి నమ్మకం రైతులో సడలనివ్వకూడదన్నారు.అదే సందర్భంలో ఆక్వా రంగానికి అండగా నిలవాలన్నారు.రైతుల సంక్షేమం కోసం ఎంత ఖర్చుపెట్టడానికైనా ప్రభుత్వం వెనుకంజ వేయదన్నారు,రైతుకు అవసరమైన సమయంలో సాయం అందాలని విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అడుగడుగునా తోడుగా ఉంటామన్నారు. గ్రామాల్లో ఏదీకావాలన్నా లంచంలేకుండా పనులు చేసుకోవచ్చునన్నారు.రైతుల ఉత్పత్తులలో స్దానిక మార్కెట్లు,జనతా బజార్లు ద్వారా కనీసం 30శాతం విక్రయాలు జరగాలని సీఎం జగన్ అన్నారు.మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషి చేయాలన్నారు.రైతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేసారు.దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు,అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు,. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సిఎం జగన్ సూచించారు.రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బికెల్లో అందివ్వగానే అది మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు.ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్దను చూపించాలన్నారు. మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు.వ్యాపారుల వివరాలు కూడా రైతులకు వెంటనే తెలుగు భాషలో తెలియజేసేలా సదుపాయం కల్పించాలన్నారు.ఆర్‌బికెలను అందుకు అనుగుణంగా రూపొందించాలన్నారు.వీటన్నింటి వల్ల రైతుల ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు,ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్దితి ఉండ కూడదని సిఎం వైఎస్ జగన్ అన్నారు.ఇందుకు సంబంధించి ఒక ప్రణాళికను రూపొందించి నెల రోజుల లోపు అమలులోకి తీసుకుని రావాలన్నారు.ఆక్వా రంగంలో ఉత్పత్తులకు మార్కెట్ డిమాండ్ పెరగడానికి వీలుగా నాణ్యమైన విత్తనం అందే విధంగాను చర్యలు ఉండాలన్నారు.ఆక్వా రంగానికి ప్రభుత వ్ం వ్యవసాయ రంగంతో పాటుగా పూర్తి అండగా ఉంటుందని తెలిపారు.

## వారం - వర్జ్యం

**28-9-2023, గురువారం**
**శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, వర్షఋుతువు, శుక్లపక్షం**

చతుర్దశి సా.6.49, పూర్వాభాద్ర రా.1.48, వ.ఉ.10.10-11.35, దు.ఉ.9.58-10.46, 2)మ.2.46-3.34, శుభసమయం - ఉ.5.10-5.45, రాహుకాలం - మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** శుభకార్య ప్రసంగాలను సాగిస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**వృషభం :** తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటారు. అయినప్పటికీ సానుకూల ఫలితాలను సాధిస్తారు.

**మిథునం :** ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అవసరం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది.

**కర్కాటకం :** కుటుంబ సమస్యలు వృత్తిమీద ప్రభావం చూపకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.

**సింహం :** చర్చలు ప్రయాణాలు ఫలిస్తాయి. ముఖ్యమైన ఒప్పందాలలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి.

**కన్య :** హక్కుల కోసం న్యాయ పోరాటాన్ని సాగిస్తారు. సనాతన సాంప్రదాయ విషయాల మీద ఆసక్తిని కనబరుస్తారు.

**తుల :** కోపతాపాలకు దూరంగా ఉండండి. విలువైన సమాచారాన్ని సకాలంలో అందుకుంటారు.

**వృశ్చికం :** వృత్తి,ఉద్యోగ వ్యాపారాల పరంగా మీ స్థాయి యధాతథంగా ఉంటుంది. సంతాన విద్యా అవసరాలపైన దృష్టిని సారిస్తారు.

**ధనుస్సు :** విదేశీ విద్యా, ఉద్యోగ వ్యవహారాలు సానుకూల పడతాయి. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు అనుకూలం.

**మకరం :** ఆర్థిక వెసులుబాటు లభిస్తుంది. స్తంభించిన కార్యక్రమాలలో కదలిక ఏర్పడుతుంది.

**కుంభం :** కటుంబ విషయాలలో గోప్యత అవసరం. వాహానాలకు రిపేర్స్ తప్పక పోవచ్చు.

**మీనం :** పెద్దగా ఉపయోగం లేని ప్రయాణాలను చేస్తారు. వ్యవసాయ రంగంలోని వారికి అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'ఇన్నర్'పై జగన్ సర్కార్ కట్టుకథలు



ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

## వేయని రోడ్డులో రూ.2,400 కోట్లు లబ్ది అనడం రాజకీయ కుట్ర

## పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

**అమరావతి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని లేని రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని భావించిన నాటి సిఎం చంద్రబాబు, శివరామకృష్ణన్ కమిటీ సిఫార్సుల ప్రకారం నీటి వసతి, రవాణా సౌకర్యం ఉండి, రాష్ట్రానికి మధ్యలోఉండే ప్రాంతాన్ని రాజధాని నిర్మాణానికి ఎంపిక చేశారని టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఇన్నర్ రింగ్ రోడ్డుప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఆమె పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు..

అమరావతిని రాజధానిగా ప్రకటించి నపుడు ప్రతిపక్షనేతగాఉన్న జగన్‌రెడ్డి కూడా టిడిపి ప్రభుత్వ నిర్ణయాన్ని చప్పట్లతో స్వాగతించారని అన్నారు.. రాజధాని నిర్మాణంలో భాగంగా అమరావతి ప్రాంతంలో నిర్మించాలనుకున్న ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులో అవినీతి జరిగిందని నేడు జగన్‌రెడ్డి, వైఎస్సార్సీ ప్రభుత్వందుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏమీ లేని దానిలో అవినీతి జరిగిందని చెప్పడటం పిచ్చివాగుడేనని అనురాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సిఎం నరపభుత్వం రాజకీయ కక్షసాధింపుల్లోభాగంగానే ఇలాంటి పిచ్చి అంశాలను తెరపైకి తెస్తున్నాయని అన్నారు. అనురాధ వెల్లడించిన అంశాలు ఇలా ఉన్నాయి.

**ఇన్నర్ రింగ్‌రోడ్డు..ప్రాజెక్టు.. వాస్తవాలు:** రూపాయి అవినీతికి ఆస్కారం లేని ప్రాజెక్టు.. ఇన్నర్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టు అన్నారు. ఈ ప్రాజెక్టుపై టిడిపి ప్రభుత్వంలో కేవలం చర్చమాత్రమే జరిగిందన్నారు. అదికూడ ఎక్కడా కార్యరూపం దాల్చలేదన్నారు.. రాజధాని అమరావతి ప్రాంతానికి ఇతర ప్రాంతాలను అనుసంధానిస్తూ ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజెక్టుపై చర్చించిందన్నారు.. దానిలో భాగంగా సింగపూర్‌కు చెందిన ప్రతిష్టాత్మక సంస్థ సుర్బానా జూరాంగ్ వారు తయారుచేసిన మాస్టర్ ప్లాన్‌ను అనుసరించి స్టంప్ కన్సల్టెంట్‌సంస్థ దీన్ని తయారు చేసిందన్నారు. స్టుప్ తయారుచేసిన ఇన్నర్‌రింగ్ రోడ్డు ముసాయిదాలో మూడు ఆప్షన్‌లు ఇవ్వగా, ఎపి సిఆర్డీఏ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో 8.2.2017న (101-2017) తీర్మానంలో ఒక ఆప్షన్ ఎంచుకుని నిర్ణయంతీసుకున్నారని తెలిపారు. దీనిపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపిన తర్వాత 12.2.2018న (202-2018)సమావేశంలో ఇన్నర్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్‌ముసాయిదాను ఆమోదించారన్నారు. ఈ ముసాయిదాను 17.2.2018న ప్రముఖ దినపత్రికల్లో ప్రచురించి గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 30రోజులలోపు ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించార న్నారు.. వచ్చిన 1185 అభ్యంతరాలు,సూచనలను ఒక ప్రత్యేక కమిటీద్వారా పరిశీలనచేయించి వాటికి అనుగుణంగా మార్పులుచేశారన్నారు.. 10 రోజులపాటు వీరితో చర్చలు కూడ జరిపారన్నారు. ఈవిధంగా తయారైన ఇన్నర్ రింగ్‌రోడ్ అలైన్‌మెంట్ తుది ప్రణాళికను ఎగ్జిక్యూటివ్ కమిటీ 10.9.2018న సిఫారసు చేయగా దాన్ని సిఆర్డీఏ అథారిటీ 19.9.2018న ఆమోదించిందన్నారు. ఈ తుది నమూనా ప్రకారం ఇన్నర్ రింగ్‌రోడ్ 75 మీటర్ల వెడల్పుతో 96.25 కిలోమీటర్ల మేరకు, అమరావతిలోని 27 రోడ్లను కలుపుతూ 87.19 కిలోమీటర్ల రోడ్డును ప్రతిపాదించారిని తెలిపారు.. ఈ నిర్మాణంలో 41 గ్రామాల్లో 3521.7 ఎకరాల భూమి అవసరం అవుతుందని అమరావతిని కలిపి 27 రోడ్లకు గాను 109.88ఎకరాల భూమి అవ సరం అవుతుంది నిర్ధారించినట్టు తెలిపారు. ఈ 41 గ్రామాల్లో ఏయే సర్వే నెంబర్లనుంచిరోడ్డు వెళుతుందో సర్వేనెంబర్లతో సహా బహిరంగంగా ప్రకటిం చారన్నారు.. మే2023లో సమాచార హక్కు చట్టం కింద ఎపి సిఆర్డీఏఇచ్చిన సమాచారంప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డు కోసం ఒక్క ఎకరాభూమి కూడ సేకరించలేదన్నారు.ఏ రకమైన బడ్జెట్‌ను కేటాయించలేదన్నారు. 2018 సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ ఇవ్వటంతోనే ఆగిపోయిందన్నారు.

**కార్యరూపం దాల్చని ప్రాజెక్టుపై కట్టు కథలు..వాస్తవాలు:** వైఎస్సార్సీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి 27.4.2022న ఎపి సిఐడికి ఈ రోడ్డును ప్రతిపాదించటంలో చంద్రబాబు, నారాయణ కుట్రచేసి హెరిటేజ్, రామకృష్ణా హౌసింగ్, లింగమనేని సంస్థలకు వేలకోట్ల రూపాయలు లబ్ది కలిగేవిధంగా అవకతవకలకు పాల్పడి అధికార దుర్వినియోగం చేశారని ఫిర్యాదుచేశారన్నారు.వెంటనే సిఐడి 6.5.2022లో రిజిస్టర్ చేయటం జరిగిందన్నారు.. అంటే కేవలం వారం రోజుల్లో ఇంతపెద్ద వ్యవహారంపై ప్రాథమిక దర్యాప్తు ముగించటం, రామకృష్ణారెడ్డి ఆరోపణలను ధృవీకరించటం, సిఐడివిభాగం 16-2022 నెంబర్‌తో 9.5.2022న ఎఫ్ఐఆర్ నమోదు చేయటం అంతా ఆఘమేఘాలపై జరిగిపోయిందన్నారు. ఇది జరిగాక గత 16 నెలల్లో నారాయణ, లింగమనేని రమేష్, రామకృష్ణ సంస్థలకు చెందిన వ్యక్తులను అరెస్టు చేయటానికి వారి ఆస్తులను జప్తుచేయటానికి సిఐడి చేయని ప్రయత్నమే లేదన్నారు..దీంతో ఎవరిపైన అయితే తప్పుడు ఆరోపణలు చేసి, విచారణ పేరుతో వేధించిందో వారందరూ కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకున్నారని, దాంతో ఈ కథ అపుడే ముగిసిందన్నారు. దాన్ని మరలా బయటకు తీసి ఇపుడు చంద్రబాబు, లోకేష్‌ను అదే కేసులో విచారించటానికి సిద్ధమయ్యారని అన్నారు. కాగితాల్లో తప్ప కన్పించని ఇన్నర్ రింగ్‌రోడ్ వ్యవహారంలో పెద్దకుంభకోణం జరిగిందని, రూ.3400 కోట్లు అక్రమంగా లబ్దిపొందాలని జగన్ రెడ్డి జేబు సంస్థ సిఐడి, ఎసిబి కోర్టులో మెమో దాఖలుచేసిందన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో చంద్రబాబుపై పెట్టిన కేసు అయినా, ఇన్నర్‌రింగ్‌రోడ్ వ్యవహారంలో లోకేష్ పేరు చేర్చడమైనా టిడిపిలో అలజడి రేపి, ప్రజలను గందరగోళ పరచాలన్న ప్రభుత్వ కుట్రల్లో భాగమే అన్నారు. నాలుగేళ్లుగా వైఎస్సార్సీ ప్రభుత్వం రాష్ట్రంలోవిధ్వంసాలు సృష్టిస్తూ, అవినీతి దోపిడీయే ధ్యేయంగా పాలన సాగించిందన్నారు. ఈ ప్రభుత్వం పని అయిపోయందని వచ్చే ఎన్నికల్లో టిడిపినే విజయం సాధిస్తుందని, ఇప్పటికే అన్ని సర్వేలు చెబుతున్నాయని అనురాధ అన్నారు. దీంతోఏదో రకంగా తెలుగుదేశంను దెబ్బ తీయాలని, ఆ పార్టీ అధినేతను మానసికంగా దెబ్బ కొట్టాలన్న దురాలోచనలో భాగమే మొన్నటి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకేసు, నేడు ఇన్నర్ రింగ్‌రోడ్డ ప్రాజెక్టుపై చేస్తున్న దుష్ప్రచారం అన్నారు, ఇన్నర్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టులో అవినీతి జరిగిందటూ ఏ14గా లోకేష్ పేరు చేర్చటం రాజకీయ కక్ష సాధింపులో భాగమే అన్నారు. రైతులు రాజధాని నిర్మాణానికి ఇచ్చిన భూములను ఎవరైనా అన్యాక్రాంతం చేస్తుంటే, వారు చూస్తూ ఊరుకుంటారా? ఈ నీతిమాలిన ప్రభుత్వానికి ఆ మాత్రం ఇంగిత జ్ఞానం కూడ లేదంటూ అనురాధ ఎద్దేవాచేశారు.



అటవీశాఖ నిర్మించిన నూతన ఏకో పార్క్‌ను బుధవారం ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

# నగరవనాలన్నీ వచ్చే ఎన్నికల్లోపు పూర్తిచేసి ప్రజలకు అంకితం

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**మంగళగిరి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మొదలు పెట్టిన నగరవనాలన్నీ వచ్చే ఎన్నికల్లోపు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళగిరి తాడేపల్లి రోడ్డు మార్గంలో ఎయిమ్స్ ఆస్పత్రికి సమీపంలో ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు 20హెక్టార్ల విస్తీర్ణంలో అటవీశాఖ నిర్మించిన నూతన ఏకో పార్క్‌ను బుధవారం ఉదయం రాష్ట్ర ఎనర్జి,ఎన్విరాన్‌మెంట్, ఫారెస్టు, సైన్స్ అండ్ టెక్నాలజీ, మైన్స్ అండ్ జియాలజీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, శాసన సభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలతో కలసి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ వినూత్నంగాపట్టణాలకు దగ్గరలోఉన్న అటవీ ప్రాంతంలో ఆహ్లాదకర నిర్మాణాచే చేసి వాటికి నగరవనాలని పేరు పెట్టడం జరుగుతుందన్నారు. ఈ నగరవనాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే కాకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగిందన్నారు.

ఈ కోవలోనే ఈరోజు మంగళగిరి ఏకోపార్కును ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఏకో పార్కునందు రూపొందించిన ఎంట్రన్స్ ఆర్చ్, పిల్లలు ఆడుకునే స్థలం, వాకింగ్ ట్రాక్, విశ్రాంతిగది, సిట్టింగ్ బెంచీలు, ఓపెన్‌జిమ్, యోగా సెంటర్, పిల్లలకు అద్వం చర్ ప్లే జోన్, కొండపైకి నడిచి వెళ్ళేందుకు ఏర్పాటు చేసిన దారిని మంత్రి పెద్దిరెడ్డి పరిశీలించి చాలా అందంగా రూపుదిద్దడం జరిగిందని సంతో షాన్ని వ్యక్త పరిచారు. ఏకో పార్కులో మొక్కలు నాటి వాటికి నీరు అందించారు.

## మిలాద్- ఉన్- నబీ శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్



**విజయవాడ, సెప్టెంబరు27, ప్రభాతవార్తప్రతినిధి:** మిలాద్- ఉన్- నబీ సందర్భంగా ముస్లిం సోదరులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌భవన్ నుంచి విడుదలైన ప్రకటనల్లో సర్వమానవ సౌభాతృత్వమే ఇస్లాం లక్ష్యమన్నారు. మహమ్మద్ ప్రవక్త జీవితం మానవాళిరి ప్రేమ, మానవత్వం.ధర్మాలను బోధిస్తుందన్నారు. మనం మన తోటి ప్రజలకు విశ్వాసం, నమ్మకం, శ్రద్ధ, కరుణతో సేవ చేసినప్పుడు ప్రవక్త లక్ష్యం నేరవేరుతుందన్నారు. ఈద్ మిలాద్- ఉన్- నబీ శుభదిన మన్నారు. దయ, కరుణలతో పాటు పవిత్ర ప్రవక్త బోధనలను గుర్తు చేస్తుందన్నారు. మహమ్మద్ జన్మదినం అందరిలో శాంతి, సద్భావనలను కలిగిస్తుందన్నారు.

## ఎఎన్‌యుకు ప్రపంచ వర్సిటీల ర్యాంకు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఏఎన్‌యు మరొక ప్రపంచ స్థాయి ర్యాంకును సాధించింది. లండన్‌లోని టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంస్థ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2024ని విడుదల చేసింది. ఇందులో ఏఎన్‌యు ప్రపంచవ్యాప్తంగా 1201-1500వ ర్యాంకును పొందిందన్నారు. తద్వారా వర్సిటీని భారతదేశంలోనే ఉత్తమయూనివర్సిటీగా పేర్కొంది. టైమ్స్ సంస్థ ర్యాంకులు ప్రకటించేందుకు ఇనిస్టిట్యూట్ టీచింగ్ విషయాల పరిశీలన, పరిశోధన, అనులేఖనాలు, అంతర్జాతీయ ఔట్‌లుక్, పరిశ్రమ ఆదాయం వంటి అంశాలను పరిశీలించి ఈ ర్యాంకులను ప్రకటిస్తారు. దేశంలోని 91 యూనివర్సిటీలలో 58వ ర్యాంకును, ప్రపంచ వ్యాప్తంగా 1904 వర్సిటీలలో టీచింగ్‌లో విభాగంలో వర్సిటీ 207వ ర్యాంకును పొందింది. ఈసందర్భంగా వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తంలో ఈ ర్యాంకు వర్సిటీ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఈ ర్యాంకు సాధనకు ఉద్యోగుల కృషి, పరిశ్రమలు, సమాజం, ప్రభుత్వం సహాయసహకారాలు మూలం అన్నారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణలు మాట్లాడుతూ వర్సిటీ దినదినాభివృద్ధికి కృషిచేస్తున్న ప్రతీ ఒక్కరిని అభినందించారు. ఈ సందర్భంగా ర్యాంకుల విభాగం కోఆర్డినేటర్ డాక్టర బి.నాగకిషోర్‌ను వీసి రాజశేఖర్ అభినందించారు. వర్సిటీకి ప్రపంచ ర్యాంకు రావడం పట్ల వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్, విభాగాధిపతులు, కోఆర్డినేటర్లు సంతోషం వ్యక్తం చేశారు.

## న్యాయవాదులపై పోస్టులు పెట్టిన 26 మందికి నోటీసులు

**విజయవాడ,సెప్టెంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అరెస్ట్ తరువాత ఆయన పిటిషన్‌లను విచారించిన జడ్జిలపై రాజకీయ పరంగా, ఉద్దేశపూర్వకంగానే దూషణపర్వం కొనసాగిందని ఎపి ప్రభుత్వం కోర్టుదృష్టికి తీసుకుని వెళ్లింది. హైకోర్టులో ఇవాళ క్రిమినల్ కంటెంప్ట్ పిటిషన్‌పై విచారణజరిగింది. పిటిషన్‌పై విచారణ నేపథ్యంలో పలుఅంశాలను ప్రభుత్వఅటర్నీ జనరల్ శ్రీరామ్ హైకోర్టుకు వివరించారు. చంద్రబాబు అరెస్ట్ తరువాత హైకోర్టు. దిగువన కోర్టు జడ్జిలపై అనేక అనుచిత వ్యాఖ్యానాలు, అభ్యంతర పోస్టింగ్‌లు వచ్చాయి. టిడిపి నేతలు, చంద్రబాబు సానుభూతి పరులు న్యాయ వ్యవస్థపై దుర్మార్గపు వ్యాఖ్యలు చేసారు. న్యాయమూర్తులపై నిందలు, ఆరోపణలు, విమర్శలు చేసింది. ఈ వ్యహారంలో టిడిపి నేత బుద్దా వెంకన్న, గోరంట్లబుచ్చయ్యచౌదరి. ఎస్.రామకృష్ణ, కల్యాణి సహా 26 మందికి నోటీసులు జారీ చేయాలని హైకోర్టు ఏపీ డీజీపిని ఆదేశించింది. వీరికి చెందిన గూగుల్, ఎక్స్, ఫెస్‌బుక్‌కు కుడా నోటీసులు ఇవ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది. స్కిల్ స్కామ్‌లో చంద్రబాబును సిఐడి అరెస్ట్ చేసింది. ఎసిబికోర్టులో హాజరుపరిచింది. కోర్టులో 10గంటలవాదనల తరువాత చంద్రబాబుకు రిమాండ్ విధించింది. ఆపై హైకోర్టులో క్వాష్‌పిటిషన్ దాఖలు చేసారు. దానిని హైకోర్టు కొట్టేసింది. ఈ తీర్పులను ఇచ్చిన జడ్జీలను సామాజిక మాధ్యమాల వేదికగా రాయడాని, చూడటానికి వీలులేనిరీతిలో ట్రోల్ చేసారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై పాట విడుదల



చంద్రబాబు అరెస్టుపై రూపొందించిన పాటను విడుదల చేస్తున్న ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారంటూ రూపొందించిన పాటను బుధవారం రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విడుదల చేశారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ అట్లూరి నారాయణరావు ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న ఈపాటను ఇక్కడిఎన్టీఆర్ భవన్‌లో రిలీజ్ చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలకు వాస్తవాలు వివరించేలా ఉందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, టిడి జనర్ధాన్, పంచుమర్తి అనురాధ, షరీఫ్, నిమ్మల రామానాయుడు, గద్దె రామ్మోహన్, బోండా ఉమామహేశ్వరరావు, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి, అనగాని సత్యప్రసాద్, ఏలూరి సాంబశివరావు, ఉండి రామరాజు, ఉండల్లి శ్రీదేవి, బీద రవీంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మిలాద్- ఉన్- నబీ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ, సెప్టెంబరు27 ప్రభాతవార్త ప్రతినిధి :** మహ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సమస్త జనం సంక్షేమాన్ని మహ్మద్ ప్రవక్త ఆకాంక్షించారని జగన్ అన్నారు. మిలాద్ -ఉన్- నబీ ప్రాధాన్యతను ప్రస్తావించారు. కరుణ, సామరస్యత, సోదరభావం పెంపొందించుకోవాలన్న మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళిని ధర్మమార్గంలో నడిపేందుకు స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. ఇస్లాం సంప్రదాయాలు ఆదర్శ జీవన విధానాన్ని ప్రోత్సహిస్తాయని వ్యాఖ్యానించారు.

## గేరు మార్చినా ఉపయోగం లేదు

### అన్నిరంగాల్లో రాష్ట్రం సర్వనాశనం

### టిడిపి సీనియర్ నేత కళావెంకట్రావు

**అమరావతి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలంతా వైఎస్సార్సీ అరాచక, దౌర్జన్య,మోసపూరిత పాలన పట్ల ఉగ్రులై నిన్ను భరించలేం జగన్‌రెడ్డీ..అని అంటుంటే... సిఎం జగన్ మాత్రం 'ఆంధ్రాకు మళ్లీ జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం చేపట్టటం సిగ్గుచేటని టిడిపి సీనియర్‌నేత, మాజీ మంత్రి కళా వెంకట్రావు వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో విధ్వంసం, విద్వే షంతో అన్ని రంగాలను నాశనం చేసి అన్నివర్గాల ప్రజలను సమస్యల వలయంలోకి నెట్టారన్నారు. నిన్నగాక మొన్న ఇండియా టుడే సీఓటర్ నిర్వహిం చిన సర్వేలో వైఎస్సార్సీకి 3 స్థానాలకు మించి రావన్న విషయం బట్టబయలైందని అన్నారు. ఇపుడు 175 స్థానాల్లో గెలుపంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ ప్రజలను మభ్యపెట్టటానికి జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి అరాచకాలను, అప్రజాస్వామిక నిర్ణయాలను నిరసిస్తూ వైఎస్సార్సీ శ్రేణులు టిడిపిలోకి చేరుతు న్నారని అన్నారు. సర్పంచ్‌లు టిడిపిలోచేరుతుంటే వారిని కిడ్నాప్ చేయటానికి యత్నించారన్నారు.. రాష్ట్రానికి జగన్ రెడ్డి పాలన ఒక యమగండంగా మారిందన్నారు. ఎందుకు జగన్ ఆంధ్రాకు కావాలో ఆయన చెప్పాలన్నారు. 2.13 లక్షల ఉద్యోగాలను ఇవ్వకుండా యువతను మోసం చేసినందుకా? కమీషన్ల కోసం పరిశ్రమల్ని తరిమేసి యువతకు ఉపాధి లేకుండా చేసినందుకా? అని ప్రశ్నించారు.

# కెఎల్ శాటిలైట్ ప్రయోగం సక్సెస్



కెఎల్ శాట్ ఉపగ్రహ ప్రయోగాన్ని ప్రారంభిస్తున్న కెఎల్‌యు చైర్మన్ కోనేరు సత్యనారాయణ

## రాకెట్ ప్రయోగం దిశగా అడుగులు

## కెఎల్‌యు చైర్మన్ కోనేరు సత్యనారాయణ

**మంగళగిరి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** అనుకున్నట్లుగానే కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులతో కలసి రూపొందించిన కెఎల్ శాట్-1 విజయవంతమైంది. దీంతో వర్సిటీ ప్రాంగణంలో సంబరాలు అంబరాన్నంటాయి. విశ్వవిద్యాలయ చైర్మన్ కోనేరు సత్యనారాయణ సతీసమేతంగా హాజరై స్వహస్తాలతో శాటిలైట్‌ను నింగిలోకి వదిలారు. సర్వత్రా ఉత్కంఠ నడుమ కొనసాగిన ఈ ప్రక్రియ ఎట్టకేలకు విజయవంతం కావడంతో అందరూ ఊపిరి పీలు ్చకున్నారు. ప్రత్యేకంగా చెన్నైలో తయారు చేయించిన బెలున్‌లో గ్యాస్‌ను నింపడంతో ఆ బెలూన్ కాస్తా తెలికై భూ గురుత్వాకర్షణను దాటుకొని నింగిలోకి దూసుకెళ్లడానికి సిద్దంగా ఉన్న సమయంలో సరిగ్గా కిలోన్నర బరువున్న చిన్నతరహా ఉపగ్రహాన్ని ఆ బెలూన్‌కి అనుసంధానం చేసి నింగిలోకి పంపారు.

**అంతా అనుకున్నట్లుగానే...**

పరిశోధకులు ముందుగా చెప్పినట్లుగానే సుమారు గాలిలో గంటన్నపాటు ప్రయాణించిన కెఎల్ శాట్-1 భూమి గురుత్వాకర్షణను దాటుకొని సుమారు 35 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుంది. అక్కడ కొంతసేపు ఉన్న తర్వాత మండే సూర్యతాపానికి గ్యాస్‌తో నిండిఉన్న బెలూన్ ఒక్కసారిగా పగలిపోయింది. దాంతో వెంటనే భూ గురుత్వాకర్షణకు లోనై ఉపగ్రహం తిరిగి సమాంతరంగా భూమిని వేగంగా చేరుకునే ప్రయత్నం చేస్తున్న సందర్భంలో అప్పటికే అనుసంధానించబడి ఉన్న పారాచూట్ యాక్టివేట్ అయి ఉపగ్రహ వేగాన్ని నియంత్రిస్తుంది. నిదానంగా భూమిని చేరుకుంటున్న ఉపగ్రహం కెఎల్ యూనివర్సిటీకి 80 కిలోమీటర్ల వృతంలో ఏదో ఒక ప్రాంతంలో పడే అవకాశం ఉన్నట్లు అంచనా వేశారు. ఈరోజు ఉదయం 10.30గంటలకు శాటిలైన్ పంపిన సిగ్నల్స్ ప్రకారం సత్తెనపల్లి సమీపంలో ట్రాక్ అవుతున్నట్లు రూపకర్త డాక్టర్ కె.శరత్‌కుమార్ వెల్లడించారు.

ఈ సందర్భంగా వర్సిటీ చైర్మన్ కోనేరు సత్యనారాయణ మాట్లా డుతూ తమ విద్యార్థులు రూపొందించిన శాటిలైట్‌ను తాను లాంచ్ చేయడం చారిత్రాత్మకఘట్టమన్నారు. గన్నవరం, చైన్నై ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్ అనుమ తితో ఈ ప్రయోగం చేసినట్లు పేర్కొన్నారు. తాము వాతావరణ పరిస్థితులపైన అధ్యాయనం చేయడానికి గత పది సంవత్సరాల క్రితమే సూపర్ కంప్యూటర్‌ను రూ.కోటి ఖర్చు చేసి కొనుగోలు చేశామన్నారు. ఇటీవల మరో రూ.4కోట్లు ఖర్చుచేసి ఆ సూపర్ కంప్యూటర్‌ను అప్‌డేట్ చేయించామన్నారు. వాతావరణ మార్పులపైన తమ వర్సిటీలోని పరిశోధన అధ్యాపక బృందం గత పది సంవత్సరాలుగా పరిశోధనలు చేస్తున్నారన్నారు.

అయితే ఈ శాటిలైట్ వలన తమ పరిశోధనలు మరింత ముందుకు వెళతాయన్నారు. రాష్ట్ర ప్రజలకు తమ పరిశోధకుల అధ్యాయనాల నివేదికలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

రానున్నకాలంలో తాము రాకెట్ లాంచింగ్‌చేసే విధంగా అడుగులు వేస్తామన్నారు. ఆ దిశగా ప్రయత్నాలను తమ పరిశోధనా అధ్యాపకులు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో దేశీయ శాటిలైట్లు అందిస్తున్న సమాచారం ప్రకారం ఒక గంట వరకు వాతావరణ పరిస్థితులపై నివేదికలు అందుతూ ఉంటాయని అయితే తాము రూపొందించిన శాటిలైట్ మాత్రం ప్రతి సెకనుకు వాతావరణ నివేదికను అందిస్తుందన్నారు.

తమ శాటిలైట్ అందించే వాతారణ సమాచారం రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కెఎల్ వర్సిటీ కార్యదర్శి కోనేరు శివకాంచనలత, వైస్ చైర్మన్ కోనేరు రాజాహారీన్, వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారధివర్మ, ప్రొఫెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్ వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్లు, విభాగాధిపతులు పాల్గొని శాటిలైట్ రూపొందించిన విద్యార్థులను, డాక్టర్ కె.శరత్‌కుమార్‌ను శ్రీకావ్య, ఇసీఇ విభాగాధిపతి డాక్టర్ ఎం.సుమన్ లను అభినందించారు.

# సిఎం తన ఆస్తులను ధైర్యంగా ప్రకటించే దమ్ముఉందా?



## కన్పించని ఇన్నర్ రింగ్‌రోడ్‌కు, లోకేష్‌కు సంబంధం ఏంటి?

## 1.50లక్షల ఎకరాల చుక్కల భూములను కాజేసిన జగన్‌సర్కార్

## రానున్న ఎన్నికల్లో రైతులే చుక్కలు చూపిస్తారు

## మీడియా సమావేశంలో పల్నాడు టిడిపి అధ్యక్షుడు జివి

**అమరావతి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** నీతిపరులంటే జగన్‌రెడ్డికి ఏహ్యాభావమని, అందుకే చంద్రబాబు, లోకేష్‌లను తప్పుడు కేసులతో అడ్డుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జివి ఆంజనేయులు అన్నారు. అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డువ్యవహారానికి లోకేష్‌కే ఏం సంబంధం అని ప్రశ్నించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా చేసిన లోకేష్‌కు రాజధానిలో వేయని ఇన్నర్‌రింగ్ రోడ్డుకు లింకు పెట్టం జగన్‌రెడ్డి భయానికి నిదర్శనమని అన్నారు. యువగళం పాదయాత్రతో జగన్‌రెడ్డి ప్యాంట్లు తడుపుకుంటున్నారని అన్నారు. లోకేష్‌పై తప్పుడు కేసులు పెట్టి ఆయన్నికూడ జైలుకు పంపే ప్రయత్నాలు చేస్తున్నారని జీవి దుయ్యబట్టారు. బుధవారం ఇక్కడ పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూసేకరణ జరగకుండా ఎక్కడా రోడ్డే వేయకుండా లోకేష్ ప్రమేయం ఉందని సిఐడి చెప్పటంముమ్మాటికీ జగన్‌రెడ్డి దుర్మార్గాల్లో భాగమే అన్నారు.

ఈ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని చెప్పటం నిజంగా బుద్ధిలేనితనమే అన్నారు. అమలుకు నోచుకోని ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ సిఐడి ఎఫ్ఐఆర్‌లో యువనేత పేరును చేర్చారంటే జగన్ రెడ్డి ఎంతగా లోకేష్‌కు భయపడుతున్నారో తెలుస్తోందన్నారు. చంద్రబాబు ఆయన కుటుంబం పదేళ్ల నుంచి తమ ఆస్తుల వివరాలను ప్రకటిస్తుంటే. జగన్‌రెడ్డి ఒక్కసారికూడా ఎందుకు ప్రకటించలేదని జివి ప్రశ్నించారు. అలా ప్రకటించే దమ్ము జగన్‌కు ఉందా? అని ప్రశ్నించారు. రాజకీయాలు అడ్డుపెట్టుకుని ఎక్కడా ఏనాడూ చంద్రబాబు తప్పుచేసిందే లేదన్నారు. నీతినిజాయితీలకు మారుపేరుగా ఉన్నచంద్రబాబును ప్రజలు ఆదరిస్తున్నారనే అక్కసుతోనే అన్యాయంగా తప్పుడు కేసులతో మా నాయకుడిని జైలుకు పంపారన్నారు. జగన్‌రెడ్డి బతుకే బినామీ బతుకని, తన ఆస్తుల్ని కూడ తనవి కావనే చెప్పుకునే దుస్థితిలో ఆయన ఉన్నారని అన్నారు. 1.50 లక్షల ఎకరాల చుక్కల భూములు కాజేసిన జగన్‌రెడ్డి అతని ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో రైతులు చుక్కలు చూపించటం ఖాయమని అన్నారు.

వార్త

ఏమీ తెలియని అమాయకులకు మౌనమే సగం బలం.

- సాధి

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడంలేదు. దేశంలో రాను రాను కల్తీ పెరుగుతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, చివరకు ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ అన్నింటికి మించి పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ, ఇదీఅది అనితేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలు అమలుచేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ కల్తీ మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడంలేదు. బహిరంగ వ్యాపారమే. పాలల్లోనే కాదు పాల ద్వారా తయారయ్యే నెయ్యి, ఇతర తీపిపదార్థాలు, బట్టర్ లాంటివి కూడా కల్తీమయం అయిపోతున్నాయి. మొన్న హైదరాబాద్‌లో కేజీల కొద్దీ కల్తీనెయ్యి పట్టుబడింది. కొందరిని అరెస్టు చేశారు. వారు ఎంతోకాలంగా పాల ఉత్పత్తులను కల్తీ చేస్తూ అమ్ముకుంటున్న విషయం దర్యాప్తులో బయటపడింది. ఇక ఉత్తర భారతదేశంలో అనేక ప్రాంతాల్లో పాలల్లో కల్తీ ప్రమాదకరస్థాయికి చేరుకుందని చెప్పొచ్చు. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీవేనన్న వాస్తవాన్ని సాక్షాత్తు జాతీయ ఆహార భద్రత ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. ఈ దురాఘాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. యేడాదియేడాదికి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడంలేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం చూసినా దేశవ్యాప్తంగా ముప్పైశాతంపైగా లోటు కన్పిస్తున్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. వర్షాకాలంలో కొంత ఉత్పత్తి పెరిగినా ఎండాకాలం వచ్చేసరికి గణనీయంగా పడిపోతున్నది. ఉత్పత్తికి, వినియోగానికి ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేసేందుకు పెద్దఎత్తున కల్తీకి పాల్పడుతున్నారు. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే పాలల్లో భారీ ఎత్తున కల్తీ బయటపడింది. ఇక గ్రామాల నుంచి నగరాలకు వచ్చే పాలఅమ్మకందార్లు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాల ఉత్పత్తులను పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. గతంలో కూడాభారీ ఎత్తున చిన్న సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో గిట్టుబాటుకాక ఎనభైశాతం మంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు. గ్రామాల్లో పాలఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. ఫలితంగా గ్రామాల నుంచికాకుండా పట్టణాల నుంచి నగరాల నుంచి గ్రామాలకు పాలు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేద ప్రజలపరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తి అందుకు ఒకమార్గం. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగా మారిపోయాయి. చిన్న, సన్నకారు రైతుల్లో అధికశాతం పాల ఉత్పత్తికి మంగళం పాడారనే చెప్పొచ్చు. మధ్యతరగతి, పెద్దరైతులు కూడా పాడిపరిశ్రమ పట్ల పెద్దగా శ్రద్ధచూపడం లేదు. గతంలో ఎన్నో భూములు విస్తారంగా ఖాళీగా ఉండేవి. అటు ప్రభుత్వ భూములు, ఇటు పెద్దల బీడుభూములు ఎన్నోపశువులు మేపుకోవడానికి ఉపయోగించుకునేవారు. భూముల డిమాండ్ పెరగడంతో ఎక్కడికక్కడ భూముల చుట్టూ పటిష్టమైన కంచెలు ఎవరికివారు వేసుకున్నారు. దీంతో పశువులు మేయడానికి భూములు లేకుండాపోయాయి. భూములు లేనివారు పశువులను పెంచుకునే అవకాశాలు తగ్గిపోయాయి. పెద్ద రైతులేమో ఆవైపు దృష్టిపెట్టడం లేదు. కూలీల సమస్య తీవ్రరూపం దాల్చడంతో అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతోగ్రామాల్లో పాడిపరిశ్రమ పతనం అంచునకు చేరిందని చెప్పొచ్చు. ఇక ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తున్న పెద్ద పెద్ద డయిరీల్లో అధికశాతం నష్టాల ఊబిలో కూరుకుపోయి కొన్నిమూతపడినా, మరికొన్ని అదే బాటలో పయనిస్తున్నాయి. ప్రభుత్వాల నుండి ప్రోత్సాహకాలు అంతంతమాత్రంగానే ఉండడంతో అసలు పాడిపరిశ్రమ మనుగడ సాగించగలదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి పాడిపరిశ్రమను ప్రోత్సహించకపోతే రాబోయే రోజుల్లో స్వచ్ఛమైన పాలు దొరకడం ప్రశ్నార్థకమే.

దేనిని విశ్వసించాలి, దేనిని కోరాలి, దేనిని విధిగా నిర్వహించాలన్న మూడు విషయాలను ముక్తి సాధకుడు ముఖ్యంగా తెలుసుకోవాలి.



థామస్ అక్వినాస్

మేధావులు తమ మేధను చదువుకోవడానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్‌హౌస్‌గా ఉపయోగించాలి.



హెచ్.డబ్ల్యు. బీచర్

# దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలి

*విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థలను ఎలా దెబ్బతీస్తాయో 80,90 దశకంలో ఆగ్నేయాసియా దేశాల ఆర్థికవ్యవస్థల పతనం చూస్తే తెలిసిపోతుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్నా ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడుల కోసం ఎగబడుతూ చేయని పనిలేదు. దేశీయ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి దేశీయ పొదుపు కీలకం అని సౌత్ కమిషన్ ఏనాడో స్పష్టంగా చెప్పింది. అయినా మన పాలకుల తీరు మారట్లేదు. ప్రజలకు నాణ్యమైన విద్యను ఆరోగ్యాన్ని కల్పించడం, పోషకాహార కల్పన, యువతకి నైపుణ్యాల మెరుగుదల కల్పన వంటివి ప్రభుత్వ తక్షణ ప్రాధమ్యాలు. దేశ పాలకులు వాటిపై దృష్టిపెడితేనే దేశంలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి.*

**పి.సతీష్**

దేశ రాజధాని ఢిల్లీ వేదికగా 18వ జి-20 సమావేశాలను కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. ఇందుకోసం రూ.900 కోట్లు బడ్జెట్‌గా అనుకున్నప్పటికీ దాదాపు రూ. నాలుగువేల కోట్లకు పైగా ఖర్చు చేసింది. ముగింపు ప్రసంగంలో భాగస్వామ్య దేశాలకు కృతజ్ఞతలు చెప్పిన ప్రధాని మోడీ ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తుకు సంబంధించిన విజన్‌పై చేస్తోన్న కృషికి జి-20 వేదికగా మారడం తనకు సంతోషాన్నిచ్చిందన్నారు. జి-20 సమావేశాలకు విచ్చేసిన అతిథులకు బంగారు పళ్లెంలో వడ్డించారని పత్రికలలో వార్తలు వచ్చాయి. మరోవైపు మనదేశ ప్రజలు నిరుద్యోగం, చాలీచాలని వేతనాలు, కుటుంబ బడ్జెట్‌ను ధ్వంసం చేస్తున్న ఆకాశాన్నంటే ధరల లాంటి సమస్యలతో సతమతమవుతున్నారనేది చేదు వాస్తవం. కుటుంబాల పొదుపు సగానికిసగం పడిపోయిందని ప్రజల కొనుగోలు శక్తి నానాటికీ తీసికట్టుగా మారిందనే విషయాన్ని తాజాగా ఆర్థిక గణాంకాలు చెప్తున్నాయి. మనదేశం బ్రిటన్‌ను దాటి ఐదోవ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెగ సంబరపడిపోతున్నారు. అయితే బ్రిటన్ ప్రజల తలసరి ఆదాయం 49,400 డాలర్లు కాగా, మనదేశ ప్రజల తలసరి ఆదాయం సుమారు 2,500 డాలర్లు. అంటే తలసరి ఆదాయం విషయంలో మనకు, బ్రిటన్‌కు దాదాపు 20 రెట్లుతేడా! మనదేశ ఆర్థిక వ్యవస్థ బ్రిటన్‌ను మించిపోతే మనదేశ ప్రజలకు ఏం ఒరిగింది? ప్రపంచ దేశాల్లో తలసరి ఆదాయం విషయంలో మనదేశస్థానం 138. జి-20దేశాల్లో ఇండియా స్థానం18. ఆకలి సూచికలు, మానవాభివృద్ధి సూచికలు, స్వేచ్ఛ, ప్రజల జీవన ప్రమాణాలు ఇలా ఎందులో చూసినా జి-20 దేశాల్లో మన స్థానం తీసికట్టుగానే ఉంది. 1980లో ఇండియా, చైనా ఆర్థిక వ్యవస్థలు సమాన స్థాయిలో ఉంటే నేడు చైనా ఆర్థికవ్యవస్థ మన కంటే ఐదురెట్లు ఎక్కువ. చైనా ప్రస్తుతం ప్రపంచంలో 2వస్థానంలో ఉంది. ఎన్ని ప్రతికూలతలు ఎదుర్కొన్నా చైనా ఇప్పటికీ ప్రపంచానికే గ్రోత్ ఇంజిన్‌గా ఉంది. దీనికి ప్రధాన కారణం చైనా ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్ర గణనీయం. ఫార్చ్యూన్ 500 కంపెనీలలో చైనాప్రభుత్వరంగ సంస్థలు గణనీయమైన సంఖ్యలో ఉంటే, మనదేశానికి చెందిన ఎల్ఐసి, ఎస్‌బిఐ వంటి అతి కొద్ది ఆర్థికసంస్థలే స్థానం సంపాదించాయి. అమెరికా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ వంటి దేశాలు శాస్త్ర సాంకేతిక రంగాల్లో వారి దేశ జిడిపిలలో నాలుగుశాతంపైగా నిధులు ఖర్చుపెడుతుంటే మనదేశం కేవలం 0.65శాతం నిధులు ఖర్చుపెడుతోంది. పేటెంట్స్ కోసం దరఖాస్తులు చేసే విషయంలో ప్రపంచంలో చైనా మొదటిస్థానంలో ఉంటే అమెరికా, జపాన్‌లు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ విషయంలో మన పరిస్థితి వర్ణనాతీతం. ప్రపంచ ఆకలిసూచిలో మనదేశ స్థానం నానాటికీ దిగజారిపోతుంది. 121 దేశాల జాబితాతో వెలువడిన ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 107వ స్థానంలో ఉంది. ఒకపక్కన మల్టీ డైమన్షనల్ పావర్టీ సూచికలు తగ్గాయని దాదాపు 13.5 కోట్ల మంది గత ఐదేళ్ల కాలంలో దారిద్ర్యరేఖపైకి ఎగబాకారని ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. మరొకపక్క దాదాపు 80కోట్ల మందికి గరీబ్ కళ్యాణ్ యోజన పేరుతో ఐదు కిలోల బియ్యం లేదా గోధుమలు, సంక్షేమ పథకాల రూపంలో ఇస్తున్నామని, దీంతో పేద ప్రజలకు పెద్ద లబ్ధి చేకూరుతోందని పత్రికలలో, టీవీ ప్రకటనలలో ప్రచార హోరు గుప్పిస్తున్నారు. 80కోట్లమంది ప్రభుత్వం ఇస్తున్న ఐదు కేజీల తిండిగింజల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉంటే వారు ఎలా పేదరికం నుంచి బయటపడినట్లు? ప్రభుత్వలెక్కల ప్రకారం చూసినా దేశంలో 21 శాతంపైబడి కోట్ల పేదలు ఉండడం గమనార్హం. 2019-21 జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ప్రకారం సగానికిపైగా మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. వారికి సరైన పోషకాహారం లేకపోవడంవల్లే ఇలా జరుగుతోంది. ప్రజాపంపిణీ వ్యవస్థలో పది కోట్ల మంది ప్రజలకు భాగస్వామ్యం లేదు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 14



శాతం మందికి సంవత్సర కాలంలో సగటు పని దినాల్లో పనిచేసే అవకాశం లేకుండాపోయింది. ప్రఖ్యాత లేగాటమ్ ప్రొస్పెర్టీ సూచికల ఆధారంగా 167 దేశాల్లో మనదేశం 103వ స్థానంలో ఉంది. ఆరోగ్య కల్పన విషయంలో 112వ స్థానంలో, విద్యలో 106వ స్థానంలో, వ్యక్తిగత స్వేచ్ఛ విషయంలో 112వస్థానంలో ఉంది. 2014లో మనదేశం రూ.58.6 లక్షల కోట్ల అప్పును కలిగి ఉంటే 2023 నాటికి అది రూ. 155.6లక్షల కోట్లు దాటింది. 2014 నాటికి సగటు ప్రతీ భారతీయునిపై రూ. 43,124 అప్పు ఉంటే అది రూ. 1,09,373 అయింది. అప్పుల్లో మునిగిపోతోన్న ఆర్థిక వ్యవస్థ తారాజువ్వలా ముందుకు ఎలాపోతున్నట్లు? నిరుద్యోగ సమస్య నేడు చాలా జటిలంగా మారింది. యువకుల్లో నిరుద్యోగిత తారాస్థాయికి చేరింది. వియత్నాం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో లేబర్ పార్టిసిపేషన్ 70 శాతం నుండి 80 శాతం ఉంటే, మనదేశంలో అది గరిష్టంగా 54 శాతం మాత్రమే. ప్రభుత్వరంగ సంస్థల డిపార్ట్‌మెంట్ ఇచ్చిన అధికారిక గణాంకాల ప్రకారం2014 నుండి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో రెండు లక్షల డెబ్బై వేల పర్మినెంట్ ఉద్యోగులు తగ్గిపోయారు. ఈ సంస్థలు గత తొమ్మిదేళ్లలో రూ.2.49 లక్షల కోట్లరూపాయల లాభం ఆర్జించాయి. అదే కాలంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు లక్షల్లో పెరిగారు. సంస్థలు లాభసాటిగా ఉన్నా నియామకాలు జరగడం లేదన్నది సుస్పష్టం. భారతదేశంలో ఆదాయాల వ్యత్యాసం మునుపెన్నడూ చూడని దారుణ స్థితిలో ఉంది. దేశవ్యాప్తంగా ప్రజల కొనుగోలుశక్తి పడిపోతుండడం, నిరుద్యోగం పెరుగుతుండడంపై ప్రతిపక్షాలతోపాటు పలువురు ఆర్థిక నిపుణులు కేంద్ర ప్రభుత్వాన్ని కొంతకాలంగా హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి చర్యలు తీసుకోవాలని చేసిన సూచనలను, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి వడ్డీ రేట్లు పెంచడమే మార్గం కాదని, ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టాలని సూచనలు ఇస్తూనే ఉన్నారు. దేశ ఆర్థికాభివృద్ధి తిరోగమనంలో ఉన్నప్పటికీ కార్పొరేట్ వర్గాలకు చెందిన పైస్థాయి బిలియనీర్ల సంఖ్య ప్రతి యేడాది గణనీయంగా పెరుగుతోంది. వీరి సంపదలోని ఈ అనూహ్య పెరుగుదల ఏ విధమైన ఉత్పత్తి క్రమం నుంచి వచ్చిందికాదు. దేశ సహజ వనరులను, దేశ సంపదను ప్రభుత్వమే కార్పొరేట్‌శక్తులకు తాయిలాలుగా ఇస్తోంది. దేశంలో బడా కార్పొరేట్ సంస్థ చేతుల్లో దేశంలోని పోర్టుల్లో 25 శాతం, సిమెంట్ ఉత్పత్తుల్లో 45 శాతం, స్టీల్ పరిశ్రమలో 33శాతం, టెలికాంలో 60శాతం, బొగ్గు ఎగుమతుల్లో 45 శాతం కేంద్రీకృతమై ఉన్నాయి. దేశం సంపద ప్రైవేట్ గుత్త సంస్థల చేతుల్లో కేంద్రీకృతం కారాదని, ప్రభుత్వం అలాకాకుండా చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో 39వ అధికరణలో స్పష్టంగా పొందుపరిచారు. మరి సంపద కేంద్రీకృతం అవుతుండడం రాజ్యాంగ ఉల్లంఘన కాదా? కేంద్ర ప్రభుత్వానికి 2014 నుండి ఇప్పటిదాకా పెట్రోల్, డీజిల్ అమ్మకంపై వచ్చిన ఆదాయం రూ.26లక్షల కోట్ల రూపాయల పైమాటే. మనదేశంలో సగటున 26 కోట్ల కుటుంబాలున్నాయని అంచనా. అంటే కేవలం పెట్రోల్, డీజిల్ ధరల రూపేణా ప్రతికుటుంబంపై పడిన అదనపు భారం లక్ష రూపాయలు పైమాటే. కేంద్ర ప్రభుత్వానికి విపరీతంగా వస్తున్నపరోక్ష పన్నుఆదాయంతో ధరలనియంత్రణచేపట్టలేదా? ఒకపక్క ద్రవ్యలోటు పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా అమ్మేస్తున్నారు. మరొకపక్క బడాబాబులు బ్యాంకులకు బకాయిపడ్డ లక్షల కోట్లు పారుబకాయిలను మాఫీ చేస్తున్నారు. గత 9ఏళ్లలో బ్యాంకులకు బకాయిలు పడిన పెద్దల 14.56 లక్షల కోట్ల పారు బకాయిలను మాఫీచేసికేవలం 15శాతం మాత్రమే వసూలు చేయగలిగారు. మూడేళ్లలో ప్రభుత్వరంగ బ్యాంకులను 12కి కుదించారు. 2021-22లో ఎఫ్‌డిఐ రూపేణా రూ.4.37 లక్షలకోట్లు మనదేశ ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశిస్తే 2022-23 సంవత్సరంలో మనదేశంలోకి విదేశీ పెట్టుబడులు భారీగా తగ్గి రూ. 3.67 లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. అస్థిరమైన విదేశీ పెట్టుబడుల కోసం అర్రులు చాస్తున్నారు. విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థలను ఎలా దెబ్బతీస్తాయో 80,90 దశకంలో ఆగ్నేయాసియా దేశాల ఆర్థికవ్యవస్థల పతనం చూస్తే తెలిసిపోతుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్నా ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడుల కోసం ఎగబడుతూ చేయని పనిలేదు. దేశీయ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి దేశీయ పొదుపు కీలకం అని సౌత్ కమిషన్ ఏనాడో స్పష్టంగా చెప్పింది. అయినా మన పాలకుల తీరు మారట్లేదు. ప్రజలకు నాణ్యమైన విద్యను ఆరోగ్యాన్ని కల్పించడం, పోషకాహార కల్పన, యువతకి నైపుణ్యాల మెరుగుదలకల్పన వంటివి ప్రభుత్వ తక్షణ ప్రాధమ్యాలు. దేశ పాలకులు వాటిపై దృష్టి పెడితేనే దేశంలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఊతం ఇవ్వడంద్వారా ఉపాధి కల్పన పెరుగుతుంది. వ్యవస్థను గాడిలో పెట్టే నిర్ణయాలు తీసుకోకపోతే ప్రజల జీవితాలు ఇంకా దుర్భరంగా మారే ప్రమాదం ఉంది. ●

# ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళలకు రక్షణ కరవే!

**బుగ్గన మధుసూదనరెడ్డి**

మన కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిర్భయ, దిశ చట్టాలు తీసుకువచ్చినా మహిళలపై అత్యాచారాల పరంపర మాత్రం దేశంలో నిత్యకృత్యంగా మారడం అత్యంత దురదృష్టకరం. ప్రతిరోజు ఏ పేపర్, ఏన్యూస్ ఛానల్ చూసినా దేశంలోని ఏదోఒక రాష్ట్రంలో మహిళలపై చిన్నారులపై అఘాయిత్యాలు జరిగిన దుర్వార్తలే మన కంట కనపడుతూ ఉంటాయి. ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి పలు ఉత్తరాది రాష్ట్రాలలో అయితే మహిళలపై అత్యాచారాలు శృతిమించిపోతున్నాయి. అక్కడి రాష్ట్రాలలో మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడం పోలీసు డిపార్ట్‌మెంట్ వారికి సైతం కూడా శక్తికి మించిన భారంగా పరిణమించి లా అండ్ ఆర్డర్ అనేది కూడా ఒక్కొక్కసారి అక్కడ అదుపు తప్పుతుండటం అత్యంత ఆందోళనకరమైన పరిణామం. మనదేశంలో మహిళలు అన్ని రంగాలలో తమదైన శైలిలో దూసుకుపోతున్నప్పటికీ వారి మాన ప్రాణాలకు మాత్రం మనదేశంలో రక్షణ కరవు అవుతుండడం గగన కుసుమంగా పరిణమిస్తుండడం మనదేశంలో ఏర్పడినఅత్యంత ప్రమాదకర పరిస్థితికి అద్దంపడుతున్నది. ఇందుకు ప్రధాన కారణాలను ఒక్కసారి మనం మననం చేసుకోవాల్సివస్తే నిందితులకు, రేపిస్ట్‌లకు సత్వరమే కఠిన శిక్షలు అమలు చేయకపోవడం, చట్టంలోని లొసుగులను వారికి అనుకూలంగా మలుచుకుంటుండడం కూడా ఇలా విచ్చలవిడిగా మహిళలపై అత్యాచారాలు, వేధింపులు, అఘాయిత్యాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోవడానికి సాక్షీభూతంగా నిలుస్తున్నాయి. మనదేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించి దాదాపు 76 సంవత్సరాలు పూర్తి అయినా ఇంకా మహిళలు పట్టపగలు కూడా ఒంటరిగా బయటకు వెళ్లలేని దౌర్భాగ్యస్థితి మనదేశంలో రాజ్యమేలుతున్నది అనే మాట ఎవరు కాదనలేని పచ్చియదార్థం. అహింసావాది, మన జాతిపిత మహాత్మాగాంధీ సెలవిచ్చినట్లు అర్ధరాత్రి నడిరోడ్డున మహిళలు ఎలాంటి భయం, భీతిలేకుండా స్వేచ్ఛగా సంచరించినప్పుడే మన భారతదేశానికి నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లు. కానీ మనదేశంలో అర్ధరాత్రి మాట దేవుడెరుగు కనీసం ఏదైనా పని నిమిత్తం ముఖ్యంగా నగరాలలోని మహిళలు పట్టపగలు సైతం బయటకు వెళ్లలేని సందిగ్ధావస్థలో నేటి మహిళలు కొట్టుమిట్టాడుతున్నారు. అనే విషయం అక్షర సత్యం. ఏదిఏమైనా మన మహిళాలోకానికి అత్యంత పూర్తిస్థాయిలో రక్షణ కల్పించినప్పుడే ఏ పాలకులు అయినా, పోలీసు న్యాయవ్యవస్థ అయినా తమ కర్తవ్యాన్ని, బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించినట్లు లెక్క. కానీ మహిళల రక్షణ విషయంలో మనదేశంలో అలాంటి ఆరోగ్యకరమైన పరిస్థితి కనుచూపుమేరలో కూడా కానరావడం లేదు అనేది పచ్చి యదార్థం. ఏమైనా ఎప్పుడైతే మనదేశంలో మహిళలపై నిత్యం ఏదో ఒక ప్రదేశంలో జరుగుతున్న అఘాయిత్యాలు అత్యాచారాలు, వేధింపులు కొంతలో కొంతైన తగ్గుముఖంపడతాయో అప్పుడే మనదేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో దూసుకుపోయినట్లు లెక్క. కనీసం రాబోయే కాలంలోనైనా మనదేశంలోని మహిళలు ఎలాంటి ఇబ్బందులు వేధింపులు, హింసలకు గురికాకుండా తమ మానాన తాము స్వేచ్ఛగా జీవించే వాతావరణాన్ని కల్పించేలా మన పాలకులు, న్యాయ, పోలీసు వ్యవస్థ చాలా తీవ్రస్థాయిలో కృషిసల్పాలని మనమంతా మనసా, వాచా, కర్మణా హృదయపూర్వకంగా కోరుకుందాం. ●



# ప్రజావాక్కు



## ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలికాలంలో పశుసంపద గణనీయంగా పెరుగుతోంది. ప్రస్తుతం 30లక్షలకుపైగా కుటుంబాలు పశుపోషణపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వ్యవసాయం చేయడంవల్ల వచ్చే ఆదాయం పెట్టిన పెట్టుబడి ఖర్చులకే సరిపోతుండడం వల్ల ఇతర ఆదాయ మార్గాలను కర్షకులు ఎంచుకుంటున్నారు. అయితే పశుసంపద పెరుగుతున్న దానికి అనుగుణంగా మానవ వనరులు పెరగడం లేదు. వైద్యసిబ్బంది కొరత వల్ల రాష్ట్రంలోని అనేక గ్రామాల్లో పశువైద్య శాలలు మూతపడే దశకు చేరుకున్నాయి. ప్రభుత్వం పశుసంపద అభివృద్ధికి పలు పథకాలను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా గొర్రెలు, మేకలువంటి వాటిని అందచేస్తోంది. గొర్రెలపంపిణీ తర్వాత వాటి సంఖ్య పెరుగుతూ వస్తోంది. కానీ వీటి పెరుగుదలకు అనుగుణంగా పశువైద్యసిబ్బంది పోస్టులను భర్తీ చేయడం లేదు. ప్రస్తుతం పశువైద్య శాఖలో 255కిపైగా సిబ్బంది నియామకాలను చేపట్టాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## బెట్టింగ్ మత్తులో యువత

క్రికెట్ క్రీడలో అసామాన్యమయిన క్రీడాకారులను గుర్తించి దేశానికిఅందించడమే కాకుండా వారిలోని నైపుణ్యానికి పదును పెట్టి వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచిందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. అయితే ఇది నాణానికి ఒకవైపు మాత్రమే. ఫ్రాంచైజ్‌ల తరపున ఆడుతున్న కొంతమంది ఆటగాళ్లు కొన్ని సందర్భాల్లో గెలుపుకోసం ఆరాటంలో ఒకరిపై ఒకరు రాగద్వేషాలను ప్రదర్శిస్తూ తమమధ్య దూరాన్ని పెంచుకుంటున్నారు. దేశం కోసం కలసికట్టుగా ఆడే అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఈ పరిస్థితి కొనసాగితే చాలా ప్రమాదం. బెట్టింగ్ మత్తులో పడుతున్న యువత తమ బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటున్నారు.

-ఆర్. ప్రకాశరావు, విశాఖపట్నం

## రైతు మెచ్చే పాలన కావాలి

రైతు అనేవాడు ఈ దేశానికి వెన్నెముక లాంటి వారు. రైతులేనిదే ఏ రాజ్యం, దేశం మనుగడ సాగించలేదు. రైతు మంచి పాడిపంటలతో పదికాలాలపాటు సుభిక్షంగా ఉంటేనే ఏదేశమైన, రాష్ట్రమైన, సుఖ, సంతోషాలతో వర్ధిల్లుతుంది. అలాకాకుండా రైతుల జీవితాలు ఒకవేళకష్టాల, నష్టాల ఊబిలో కూరుకుపోయి వారు తీవ్రదారిద్ర్యాన్ని అనుభవిస్తే మాత్రం అదిఏదేశానికైనా, ఏరాష్ట్రానికైనాఎనలేని అరిష్టమే.

- బి.మధు, నంద్యాలజిల్లా

## క్రీడాకారుల పట్ల వివక్ష తగదు

చైనాలో సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 8వరకు జరగనున్న 19వ ఆసియా క్రీడలలో పాల్గొననున్న అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన క్రీడాకారులకు అతిథ్య చైనా ప్రభుత్వం అక్రిడిటేషన్లు, వీసాలు నిరాకరించినట్లు వార్తలు వస్తున్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను తమ భూభాగంలోనివిగా చెప్పుకుంటున్న చైనా ఉద్దేశ్యపూర్వకంగానే అరుణాచల్‌ప్రదేశ్ క్రీడాకారులుఆసియా క్రీడలలో పాల్గొనకుండా అడ్డుపడినట్లు తెలుస్తుంది. ఇది అంతర్జాతీయ క్రీడా నియమాలకు విరుద్ధం. ఇరుదేశాల మధ్య భూభాగ సమస్యలను దౌత్యస్థాయిలో పరిష్కరించుకోవాలి. అంతేకానీ సమస్యను క్రీడలతో ముడిపెట్టడం సమంజసం కాదు. చైనా వైఖరిని క్రీడాభిమానులు ఖండిస్తున్నారు. ఆసియా ఒలింపిక్ మండలి చొరవ తీసుకొని భారత్‌కు చెందిన అరుణాచల్‌ప్రదేశ్‌క్రీడాకారులను ఆసియాక్రీడలలో పాల్గొనేలా చూడాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## విద్యాలక్ష్మి పథకం అవసరం

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ డిపార్ట్‌మెంట్, సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న ఎస్సీ బాలికలకు ఉచితమైన కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులు, హాస్టల్ వసతి, పుస్తకాలు, దుస్తులు ఉచితంగా అందించి కేజీ టు పిజి విద్యా ఆధ్వర్యంలో నూతన సంక్షేమ పథకాన్ని విద్యా వ్యసంస్కరణలో భాగంగా ప్రవేశపెట్టాలి. దీంతో బాలికల విద్యకు ప్రోత్సాహం లభిస్తుంది. పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

## హోటళ్లలో నాణ్యతాలోపం

రాష్ట్రంలో చాలా హోటళ్లలో నాణ్యత ఉండటంలేదు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆహార పదార్థాల నాణ్యత ఉండేలా చూడాల్సిన అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. పట్టించుకునే నాథుడే లేడనే ధీమాతో హోటల్ యాజమాన్యం యధావిధిగా నాణ్యత పాటించడం లేదు. ప్రభుత్వ నియమం ప్రకారంహోటల్ యజమానులు వారు అందించే ఉత్పత్తులు సేవ, మెనూ, ధర ట్యాగ్‌ను పోస్ట్‌చేయాలి. అయినప్పటికీఇది సక్రమంగా అమలు చేయబడటం లేదు. వారు అందించే ఆహార నాణ్యతలో కూడా ఎటువంటి మెరుగుదల లేదు. చాలా మంది ప్రయాణికులు గత్యంతరం లేక హోటళ్లకు వెళుతున్నారు. కల్తీ ఆహారం తిని ప్రయాణికులు జబ్బుల పాలవుతున్నారు. ప్రభుత్వం ప్రమాణాలు పాటించని హోటళ్లపై కొరడా ఝుళిపించాలి.

-పి.శివసాయి, నల్గొండజిల్లా

# రిజర్వేషన్‌ల అమలులో జాప్యమెందుకు?



డాక్టర్ సంగని మల్లేశ్వర్

భారతదేశంలో మొదటిసారి బ్రిటిష్‌కాలంలో 1931లో కులగణన జరిగింది. జనాభాలో ఏ కులం ఎందరు ఉన్నారనేది అప్పుడే పక్కాగా తేలింది. ఆ లెక్క ప్రస్తుత పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లను కలుపుకుని ఉంటుంది. కానీ ఆ తరువాత ఏ ప్రభుత్వమూ కులాలవారీగా జనాభాను లెక్కపెట్టలేదు. దేశంలోనిమెజార్టీ వర్గాలైన ఒబిసిప్రజలు కులగణన చేయాలని దశాబ్దాలుగా డిమాండ్ చేస్తున్నారు. స్వతంత్ర్య భారతదేశంలో మొదటి జనాభా లెక్కల సేకరణ 1951లో జరిగింది. ఓబిసిల జనగణన విషయంలో మాత్రం నవభారతంలో కులతత్వం సమసిపోతుందనే ఒక ఆదర్శపూర్వక భావనతో నాటి ప్రభుత్వం కులగణకు ద్రోహం చేసింది. 2014లో బిసివర్గాల జనాభా లెక్కలు సేకరిస్తామని బిజెపి గతంలో హామీనిచ్చి గద్దెనెక్కి కమిటీ పేరుతో కాలయాపన చేసింది. ఎన్నికల ముందు 2018లో పార్లమెంట్ వేదికగా నాటి హోంశాఖ మంత్రి 2021లో జరగనున్న జనాభా లెక్కలలో బిసి జనగణన సైతం చేపడతామని మొండి చెయ్యి చూపించారు. దీనివల్ల వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులు తెలిసి ప్రభుత్వ నిధులు, సంక్షేమ పథకాల విషయంలో తమకు దామాషా ప్రకారం దక్కాల్సినవాటా విషయంలో తమకు రిజర్వేషన్ల కోటా తేలాలంటే తమ జనాభా లెక్కలు తెలితేనే సాధ్యమవుతుందని నేడు దేశవ్యాప్తంగా బిసి వర్గాలు డిమాండ్‌ను ముందుకు తెస్తున్నాయి. నరేంద్రమోడీ గొప్పగా చెప్పుకున్న సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అర్థం ఇదేనని సైతం వారు గుర్తు చేస్తున్నారు. బిసిలు తమ జనాభాలో సగం వంతు మాత్రమే రిజర్వేషన్లు పొందుతున్నారు. 92 ఏళ్ల నాటి డేటా ఆధారంగానే ఒబిసిలకు ఆర్థిక, సామాజిక ఫలితాలు అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1980లో వెలుగు చూసిన మండల్ కమిషన్ నివేదిక ఎస్సీ, ఎస్టీ లాగా ఇతర వెనుకబడిన తరగతుల వారు సైతం అనేక రకాల వివక్షకు గురవుతున్నారని, ఆ వర్గాలకు విద్యావకాశాల్లో, ప్రభుత్వ ఉద్యోగాలలో సమప్రాతినిధ్యం ఇంకా దక్కలేదని తేల్చిచెప్పింది. 1990లో విశ్వనాథ్ సింగ్ ప్రభుత్వ మండల్ కమిషన్ నివేదికని ఆమోదించడంతోపాటు బిసి వర్గాలకు విద్యావకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్స్ సౌకర్యం కల్పించింది. 1931 నాటి జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకుని బిసి రిజర్వేషన్లను 27శాతంగా నిర్ణయించింది. బిసిల రిజర్వేషన్ సక్రమంగా అమలు కావాలంటే రాబోయే జనాభా లెక్కల్లో విధిగా బిసి వర్గాల జనాభా లెక్కలు సైతం సేకరించాలని మండల్ కమిషన్ సిఫార్సు చేసింది. దానికనుగుణంగా 1996లో నాటి దేవగౌడప్రభుత్వం 2001లో జరగనున్న జనాభా లెక్కల్లో బిసిల జనాభా లెక్కలు తేల్చాలని పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానంద్వారా ప్రకటించింది. ఆనాడు అధికారంలోఉన్న వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ ఆదేశాలకు అనుగుణంగా మా ప్రభుత్వం బిసిజనగణన చేపట్టబోదు అంటూ నిర్మొహమాటంగా తోసిపుచ్చింది. ఆ కారణంగా స్వతంత్ర్య భారతదేశంలో చేపట్టాల్సిన మొట్టమొదటి బిసి జనగణన అటకెక్కింది. 2011లో యూపిఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బిసిల జనగణనకు ప్రయత్నం జరిగినప్పటికీ కారణాలేమిటో కానీ ఆ గణన సరిగా జరగలేదని వివరాలను దాచిపెట్టింది. పైగా తప్పుల తడకగా ఉన్నదని ప్రభుత్వమే అంగీకరించడం వెనుక బిసిలుఅంటే అగ్రవర్ణాలకు ఎంతటి వ్యతిరేకతఉన్నదో అర్థంచేసుకోవచ్చు. 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒబిసి డేటా బయటకు రాకుండా నాటి నుంచి నేటివరకు పాలకులు జాగ్రత్త పడ్డారు. 2021లో జనాభా లెక్కలు కొవిడ్ కారణంగా ఆగిపోయాయని చెప్పే కేంద్ర ప్రభుత్వం కొవిడ్ తగ్గినా జనాభా లెక్కలు మాత్రం మొదలు పెట్టలేదు. ఒబిసిల గణాంకాలు తేలితే ఆర్థిక, సామాజిక, రాజకీయంగా రిజర్వేషన్లు పొందుతారని కుట్రతో జనగణన చేయడం లేదనే విమర్శ ఉంది. ఈ దేశంలో పులులకు, సింహాలకు సైతం లెక్కలు ఉంటాయి. మా బిసివర్గాల జనాభా ఎంతో తేల్చడానికి అభ్యంతరం ఏమిటి? అంటూ ఒబిసి సమాజం ప్రశ్నిస్తున్నది. ఓట్లు మావి సీట్లు మీకా? అంటూ మెజార్టీ ప్రజల మనోగతాన్ని తెలియచేస్తున్నారు. ఎన్నికల కాలం వచ్చేసరికి నేడు దేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బిసి జనగణనకి మద్దతుగా డంబాచారం చేస్తున్నాయి. తెలంగాణ, ఎపి, బీహార్, ఒడిశా, రాష్ట్రాల అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానాలు ఆమోదించాయి. అధికారంలో లేనప్పుడు బిజెపి సైతం స్వయంగా బిసి జనగణనకు మద్దతునిచ్చి, ఒబిసిగా చెప్పుకునే నరేంద్రమోడీ ప్రధానిగా ఎలాంటి కదలిక లేకపోవడాన్ని మెజార్టీవర్గాల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. 1953లో ఏర్పర్చిన కాకా కాలేల్కర్ కమిషన్‌ఇచ్చిన రిపోర్టు ఏమైనప్పటికీ రాష్ట్రప్రభుత్వాలు రిజర్వేషన్లు పెంచుకోవడమనేది స్పష్టంగా చెప్పడం జరిగింది. దాని ఆధారంగా తమిళనాడు ప్రభుత్వం 50శాతం పైగా అమలుచేస్తుంది. సామాజిక వివక్షకు గురైన తమకు సామాజిక న్యాయం అందించాలని ఒకవైపు బిసి వర్గాలు ఉద్యమిస్తుంటే వారి ఉమ్మడి ప్రయోజనాలను దెబ్బతీసేలా అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్స్ఇచ్చి పుండుమీద కారం చల్లినట్లు చేసింది. ఈ పరిణామాలతో మరింత ఆగ్రహించిన బడుగులు జనాభాలో మేమెంతో మాకంతా శాతం వాటా ప్రభుత్వపథకాలలో నిగ్గుతేల్చాలని నిలదీస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతర్వాత ఒబిసిల జనగణన చేయాలని, అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసింది. ఇటీవల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రానికి లేఖరాశారు. అధికారికంగా మాత్రం స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జనాభా లెక్కల్లో కేవలం ఎస్సీ, ఎస్టీల లెక్కలే వేస్తున్నారు తప్ప ఒబిసిలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. బిసి జనాభా ఇంతా అని తేలితే దానికితగ్గట్టు చట్టసభల్లో ప్రాతినిధ్యంకోసం రాజకీయ రిజర్వేషన్ డిమాండ్ వస్తుంది కాబట్టి, దాన్ని నివారించడానికి ఈ జనగణన చేపట్టడం లేదు. ఏ ప్రాతిపదిక కింద ఒసిలకు పదిశాతం రిజర్వేషన్ ఇచ్చారు? నిజంగానే శాస్త్రీయంగా ఏదైనాకమిషన్ నివేదిక ఉందా? 1993లోనే సుప్రీం కోర్టు జనాభా దామాషా ప్రకారం చూపగలిగితే పెంచుకోవచ్చని స్పష్టం చేసింది. చిత్తశుద్ధిఉంటే రాజ్యాంగ సవరణ ద్వారా ఎప్పుడో సవరించేవాళ్లు. కాంగ్రెస్, బిజెపిలు అధికారంలో ఉండి ఒబిసిల రిజర్వేషన్లకు మొదటి నుండి అడ్డంకులు సృష్టిస్తున్నాయి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జడ్జిల నియామకాల్లో ఇంత జాప్యమా?

## కేంద్రంపై సుప్రీంకోర్టు అసహనం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** దేశవ్యాప్తంగా న్యాయమూర్తుల నియామకాల్లో జరుగుతున్న జాప్యంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. గతేడాది నవంబర్ నుంచి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులు 70 వరకు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించింది. వాటిని ఇన్నాళ్లు ఎందుకు పెండింగ్‌లో ఉంచారని కేంద్రాన్ని ప్రశ్నించింది. న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాంశు ధూలియాలతో కూడిన సుప్రీం కోర్టు బెంచ్ ఈ సమస్య పరిష్కారానికి అటార్నీ జనరల్ కార్యాలయం చొరవ తీసుకోవాలని పేర్కొంది. దీనికి అటార్నీ జనరల్ ఆర్.వెంకటమరణి ఏడు రోజులు సమయం అడిగారు. దీనిపై జస్టిస్ సంజయ్ కిషన్ స్పందిస్తూ నేను ఎన్నో చెప్పాలనుకున్నాను. కానీ నన్ను నేను నియంత్రించుకుంటున్నాను. సమస్య పరిష్కారానికి అటార్నీ జనరల్ ఏడు రోజులు మాత్రమే సమయం అడిగారు. నేను ఇప్పటికి మౌనంగా ఉంటున్నారు. వచ్చేసారి ఇక ఊరుకోను. అటార్నీ జనరల్ కార్యాలయమే కేంద్రం దగ్గరున్న పెండింగ్ సిఫార్సుల సమస్యను పరిష్కరించాలి. ఎందుకంటే న్యాయమూర్తుల కొరత అన్నది అతి పెద్ద సమస్య' అని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ కుండ బద్దలు పెట్టారు. జడ్జీల నియామకం జాప్యం అవుతున్న కొద్దీ చాలా మంది లాయర్లు తమ దరఖాస్తుల్ని వెనక్కి తీసుకుంటున్నారని, అత్యంత ప్రతిభ కలిగిన లాయర్లు న్యాయమూర్తుల పదవుల్లోకి రాకుండా ఉండడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. కిందటి వారం వరకు 80 సిఫార్సులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ తర్వాత 10 మంది నియామకం జరిగింది. ఇప్పుడు పెండింగ్‌లో 70ఉన్నాయి. వాటిలో 26 న్యాయమూర్తుల బదిలీలకు సంబంధించినవి. ఒక సమస్యాత్మక హైకోర్టుకు సంబంధించిన ప్రధాన న్యాయమూర్తి నియామకం కూడా ఇంకా పెండింగ్‌లో ఉంది' అని జస్టిస్ కౌల్ వివరించారు. న్యాయమూర్తుల నియామకం అంశంలో కేంద్రం ఎందుకు మీనమేషాలు లెక్కిస్తుందో అర్థం కావడం లేదన్నారు.

# నెల్సన్ మండేలా మనవరాలు కేన్సర్‌తో మృతి



**దక్షిణాఫ్రికా, సెప్టెంబరు 27:** జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన నల్లజాతి సూరీడు, దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా మనవరాలు జోలేకా మండేలా(43) చనిపోయారు. రచయిత, ఉద్యమకారిణి అయిన జోలేకా రొమ్ము కేన్సర్‌తో పోరాడుతూ కన్నుమూశారు. కేన్సర్ చికిత్స కోసం ఈ నెల 18న జోలేకా మండేలా ఆసుపత్రిలో చేరారు. ఊరిపితిత్తులతో పాటు ఆమె శరీరంలోని ప్రధాన భాగాలకు కేన్సర్ కణాలు వ్యాపించాయి. దీం తో సోమవారం సాయంత్రం ఆమె కన్నుమూశారు. ఇన్ని రోజు లు ఆమెను జాగ్రత్తగా చూసుకున్న వైద్య బృందానికి ధన్య వాదాలు అని ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు వెలువడింది. 1980 లో జన్మించిన జోలేకా మండేలా తన చివరి శ్వాసవరకు రచయితగా, ఆరోగ్య సంరక్షణ కార్యకర్తగా, న్యాయం కోసం ప్రజాగళం వినిపించిన ఉద్యమకారిణిగా పనిచేశారు. జోలేకామండేలాకునలుగురు పిల్లలున్నారు. తనకు కేన్సర్ సోకడంతో దానికి సంబంధించిన చికిత్స, తన చిన్నతనంలో లైంగిక వేధింపులు, డ్రగ్స్‌కు అలవాటు తదితర అంశాలపైఇటీవలే డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు.జోలేకామండేలా మృతిపట్ల నెల్సన్ మండేలా ఫౌండేషన్ సంతాపం తెలిపింది. 32 యేళ్ల వయసులో తొలిసారి ఆమెకు కేన్సర్‌సోకడంతో చికిత్స చేయించుకున్నారు. అనంతరం 2016లో మళ్లీ కేన్సర్ తిరగబెట్టడంతో ఆమె మృతి చెందారు.



# పెళ్లి వేడుకలో అగ్నిప్రమాదం

# ఇరాక్‌లో 100 మందికిపైగా సజీవదహనం

**మొసూల్, సెప్టెంబరు 27:** ఇరాక్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ పెళ్లి వేడుకలో పేల్చిన బాణసంచా కారణంగా ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకొని 100మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇరాక్‌లోని నినెవేహ్ ప్రావిన్స్‌లో మంగళవారంరాత్రి ఈ దుర్ఘటన జరిగింది. స్థానిక కథనాల ప్రకారం, హమ్‌దానియా ప్రాంతంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రాత్రి పెళ్లి వేడుక జరుగుతుండగా ఉన్నట్టుండి మంటలుచెలరేగాయి. చూస్తుండగానే అవి హాల్ అంతా వ్యాపించాయి. దీంతో ఈ వేడుకలో పాల్గొన్న అతిథులు, కుటుంబసభ్యులు అందులో చిక్కుకుపోయారు. సమాచారమందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ దుర్ఘటనలో 114 మంది ప్రాణాలు కోల్పోయినట్లు నినెవేహ్ ప్రావిన్స్ ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 150 మంది గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల కారణాలపై స్పష్టతరాలేదు. అయితే పెళ్లి వేడుకలో పేల్చిన బాణసంచా కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానిక వర్గాలు పేర్కొన్నాయి. వేడుక జరుగుతున్న సమయంలో కొందరు టపాసులను పేల్చారు. ఈ క్రమంలోనే షాండ్లియర్‌కు మంటలు అంటుకున్న క్షణాల్లో వ్యాపించినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఘటన సమయంలో వధూవరులు స్టేజీపై డ్యాన్స్ చేస్తున్నారు. ప్రమాదంలో వారు కూడా గాయపడినట్లు తెలుస్తోంది.

# నా పేరిట సొంత ఇల్లు లేదు..

## లక్షలాది ఆడబిడ్డలను సొంతింటి యజమానులను చేసిన కేంద్రప్రభుత్వం: ప్రధాని మోడీ



**బొడేలీ, సెప్టెంబరు 27:** తన పేరిట ఓ ఇల్లు లేదని, అయితే దేశంలోని లక్షలాది ఆడబిడ్డలను కేంద్రంలోని తమ ప్రభుత్వం సొంత ఇంటియజమానులుగా మార్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీబుధవారం అన్నారు. గుజరాత్‌లో మంగళవారం నుంచి ప్రారంభమైన రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోడీ వచ్చిన సందర్భంగా చొటేదేపూర్ జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన తర్వాత మాట్లాడారు. దాదాపు రూ. 5వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల్లో రూ.4.500కోట్ల వ్యయమైన విద్యా రంగప్రాజెక్టులను ప్రధానిమోడీ ఈ జిల్లాలోని బొడేలీ పట్టణం లో ప్రారంభించారు. అయితే ఈ పట్టణంలో ఎక్కువగా గిరి జనుల ఆధిపత్యమే కొనసాగుతుంది. తాను ఈ రాష్ట్ర ముఖ్య మంత్రిగా కొనసాగిన కాలంలో మీతో ఎక్కువ సమయం గడిపే అవకాశంవచ్చిందని, పేదలు ఎదుర్కొంటున్న కష్టాలు, అంశాల గురించి తనకు అవగాహన ఉందని, వాటిని పరిష్కరించేందుకు తాను ప్రయత్నించానని ప్రధాని మోడీ అన్నారు. ప్రస్తుతం తానుఎంతో సంతృప్తిగా ఉన్నానని, కేంద్రంలోని తమ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలకోసం నాలుగుకోట్ల ఇళ్లను నిర్మించిందన్నారు. పేదలకోసం, వారి గూడు కోసం గత ప్రభుత్వాలు చేసిందేమీ లేదన్నారు. తాము వారు ఆత్మగౌరవంతో బతికేందుకు పేదల కోసం ఇళ్లు నిర్మించామని ప్రధాని మోడీ అన్నారు. అయితే దేశంలోని పేదలప్రజల అవసరాల మేరకు మధ్యవర్తుల ప్రమేయంలేకుండా తమ ప్రభుత్వం ఆవాసాలను నిర్మిస్తున్నదని అన్నారు.ఆక్రమంలోనే లక్షలాది ఇళ్లను నిర్మించి మహిళల పేరిట రిజిస్టర్ చేయించామన్నారు. అయితే తనకంటూ తన పేరిట ఇల్లు లేనప్పటికీ, తమ ప్రభుత్వం దేశంలోని ఆడబిడ్డలను సొంత ఇంటి యజమానులను చేయగలిందని, ఈ విషయంలో తాను చాలా సంతృప్తిలో ఉన్నానని ప్రధాని మోడీ అన్నారు. ఇదిలా ఉండగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లో రాష్ట్ర ప్రభుత్వ విద్యావిభాగానికి చెందిన విద్య సమీక్ష కేంద్ర పేరిట ఏర్పాటయిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌పట్ల ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా చాలా ఆకర్షితుడయ్యారని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటువంటి విద్య సమీక్ష కేంద్రాలను దేశవ్యాప్తంగా నెలకొల్పాలని తనను ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా కోరినట్లు ప్రధాని మోడీ తెలిపారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఏర్పాటైన విద్య సమీక్ష కేంద్రాన్ని ఇటీవల ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా సందర్శించారు. అయితే కార్యక్రమం తర్వాత దేశంలోని అన్నిజిల్లాల్లోనూ ఇటువంటి విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఈ ప్రాజెక్టుకు తమ వంతు సహకరించేందుకు ప్రపంచ బ్యాంకు సిద్ధంగాఉందని అన్నట్లు ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు.మూడుదశాబ్దాల నుంచి సందిగ్ధంలో ఉన్న నూతన జాతీయ విద్యావిధానాన్ని ఎట్టకేలకు తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రధానిమోడీ అన్నారు. ఈ సందర్భంగా పేర్లేవీ ప్రస్తావించకుండానే విపక్షాలపైధ్వజమెత్తారు. రిజర్వేషన్లపై కూడా వారు రాజకీయాలు చేస్తున్నారన్నారు.తానుగుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యేవరకు గిరిజన ప్రాంతాల్లో ఓ సైన్సు పాఠశాల లేదని, ఇటువంటి స్థితిలో, సైన్సు స్కూళ్లు లేని స్థితిలో మీరు ప్రతిష్టాత్మకమైన మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలు పొందడం ఎలా సాధ్యమవుతుందని ప్రధాని అన్నారు.

# మణిపూర్ వెళ్లేందుకు మోడీకి ఒక్కరోజు కూడా వీలు కాలేదా?: కాంగ్రెస్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** మణిపూర్ పర్యటించేందుకు ప్రధాని నరేంద్ర మోడీకి సమయం లేదంటూ కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. మణిపూర్‌లో కల్లోలిత పరిస్థితులను పరిశీలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఒక్క రోజు సమయం కూడా ఎందుకు దొరకడం లేదో అర్థం కావడం లేదు. అన్ని రాష్ట్రాల్లో పర్యటిస్తున్న ఆయనకు మణిపూర్‌ను సందర్శించే సమయం లేకపోవడం ఎంతో బాధాకరం. దేశంలో ఏం జరుగుతున్నా మోడీకి పట్టింపులేదు. మణిపూర్ రాష్ట్రాన్ని విడిచిపెట్టారు. ప్రధానమంత్రి అధికారంలోకి రావాలని మాత్రమే ఆరాటపడుతున్నారు' అని ఆయన ఎక్స్ వేదికగా మండిపడ్డారు. మరోవైపు ఇదే అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా మోడీపై విమర్శలు గుప్పించారు.' 147 రోజులుగా మణిపూర్ ప్రజలు బాధపడుతున్నారు. కానీ ప్రధానికి మణిపూర్ రాష్ట్రాన్ని సందర్శించడానికి సమయం లేదు. మణిపూర్ హింసలో విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్న భయానక ఫోటోలు మరోసారి యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఈ గొడవలో మహిళలు, పిల్లలను హింసించడం ఆయుధంగా మారిందని ఇప్పుడు స్పష్టమవుతోంది. అందమైన మణిపూర్ రణరంగంగా మారడానికి కారణం బిజెపి. ప్రధాని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్‌ను తొల గిస్తేనే అక్కడి హింసాకాండను ఆపేందుకు మొదటి అడుగువేసినట్లు అవుతుంది'అని ఖర్గే పేర్కొన్నారు. జాతుల మధ్యవైరంతో అట్టుడికి పోయిన ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో జులైలో అదృశ్యమైన ఇద్దరు విద్యార్థులు, సాయుధ మూకల చేతిలో హతకు గురైన విషయం విదితమే. వారి మృతదేహాల ఫోటోలు ఇంటర్నెట్‌పై ఆంక్షలు ఎత్తివేయడంతో వెలుగులోకి వచ్చాయి. సోమవారం రాత్రి నుంచి సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో మళ్లీ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

# పన్నూపై నిషేధం విధించండి

## కెనడా హిందూ గ్రూపుల విజ్ఞప్తి



**ఒట్టావా, సెప్టెంబరు 27:** ఖలిస్థానీ టెర్రరిస్టు గురుపత్వంత్ సింగ్ పన్నూపై కెనడాలో నిరసన పెరుగుతోంది. అతడు హిందువులపై విద్వేషపూరిత ప్రసంగాలు చేయడంతో ది హిందూ ఫోరం కెనడా (హెచ్ఎఫ్‌సి) ఆగ్రహం వ్యక్తం చేసింది. అతడు కెనడాలో అడుగుపెట్టకుండా నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని కోరింది. అతడు భారతీయుల్లో భయాన్ని పెంచుతున్నాడని ఆరోపిం చింది. హెచ్ఎఫ్‌సికి చెందిన లీగల్ కౌన్సిల్ పీటల్ థ్రోనింగ్ మంగళవారం దేశ ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్‌ను కలిశారు. ఈ సందర్భంగా హెచ్ఎఫ్‌సి ఆందోళనను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఇమ్మిగ్రేషన్ శాఖ తగిన దర్యాప్తు జరిపి పన్నూపై చర్యలు తీసుకోవాలని కోరారు.' గురుపత్వంత్‌సింగ్ పన్నూ అమెరికాకు చెందిన సిఖ్స్ ఫర్ జస్టిస్‌కు ప్రతినిధిగా ఉన్నారు. అతడు సిక్కులకు ప్రత్యేక దేశం కావాలని కోరుతున్నారు. ఈ క్రమంలో అతడు హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై ప్రకటన విడుదల చేశాడు. ఇప్పటికే పన్నూ,అతడి గ్రూపుపై భారత ప్రభుత్వం ఉగ్రవాదులుగా ప్రకటించింది.అతడు హింసాత్మక వేర్పాటు వాదాన్ని ప్రోత్సహిస్తున్నాడు. అతడు ఇటీవల ప్రకటన చేసిన సమయంలో కెనడాలో ఉన్నాడా అనే విషయంపై దర్యాప్తు చేయాలి. ఆ సమయంలో ఇక్కడ ఉంటే తగిన చర్యలు తీసుకోవాలి.అతడిని కెనడాలోకి రాకుండా నిషేధించాలి' అని హెచ్ఎఫ్‌సి తరపు పీటర్ కోరారు. సిఖ్స్ ఫర్ జస్టిస్ (ఎస్జేఎఫ్) నేత గురు పత్వంత్ సింగ్‌పన్నూపై ఇప్పటికే భారత్ కన్నెర్ర చేసింది. పంజాబ్‌లోని ఆ వేర్పాటువాద నేత ఆస్తులను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) శనివారం జప్తు చేసింది. ఖలిస్థాన్ మద్దతుదారుడు హార్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య అంశంపై కెనడాతో వివాదంరగులుతున్నవేళ, సామాజిక మాధ్యమాల్లో హిందువులపై పన్నూ తీవ్రస్థాయిలో రెచ్చిపోయాడు.కెనడా విడచి వెళ్లాల్సిందిగా హెచ్చరికలు జారీ చేశాడు.

# నిజ్జర్ హత్య వెనుక పాక్ ఐఎస్ఐ!



**ఇస్లామాబాద్, సెప్టెంబరు 27:** ఖలిస్థానీ సానుభూతిపరుడు హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై జస్టిస్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ క్రమం లో నిజ్జర్ హత్యకు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటనలో పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐ హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నిఘా వర్గాల సమాచారాన్ని వెల్లడించాయి. భారత్-కెనడా మధ్య సంబంధాలను దెబ్బతీసేందుకే ఐఎస్ఐ. నిజ్జర్‌ను అంతమొందించి ఉంటుందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ నిజ్జర్‌కు కెనడాలో ఉంటున్న పాక్ ఐఎస్ఐ నిఘా ఏజెంట్లతో సంబంధాలున్నాయి. కెనడాకు వచ్చే తమ గ్యాంగ్ స్టర్లకు పూర్తి మద్దతు ఇవ్వాలని ఐఎస్ఐ గత కొన్నేళ్లుగా నిజ్జర్‌పై ఒత్తిడి పెం చుతోంది. కానీ అతడు మాత్రం ఖలిస్థానీ నేతలకు అనుకూలంగా పని చేస్తున్నాడు. ఇక స్థానికంగా పాపులారిటీ పెంచుకున్న అతడు, డ్రగ్స్ అక్రమ దందాను నియంత్రిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే అతడిపై కోపం పెంచుకున్న ఐఎస్ఐ నిజ్జర్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇద్దరు ఏజెంట్లకు ఈ బాధ్యతను అప్పగించినట్లు నిఘా వర్గాల సమాచారం. ఇక కెనడాలో నిజ్జర్ ఉంటున్న ప్రాంతానికి చుట్టుపక్కల ఐఎస్ఐ మాజీ అధికారులు నివసిస్తున్నట్లు తెలిసింది. వీరిలో మేజర్ జనరల్స్ నుంచి హవల్దార్ స్థాయి అధికారులు ఉన్నారు. వీరి ద్వారానే నిజ్జర్ కదలికలను తెలుసుకున్నట్లు తెలిసింది. ఈ యేడాది జూన్‌లో హార్‌దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలో హత్యకు గురయ్యాడు. బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో ఓ గురుద్వారా సాహిజ్ ప్రాంగణంలో గుర్తుతెలియని వ్యక్తులు అతడిని కాల్చి చంపారు. నిషేధిత ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్,' గురునానక్ సిక్ గురుద్వారా సాహిబ్' అధిపతి అయిన హార్‌దీప్, భారత్‌లో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో ఒకడు. అతడి తలపై రూ.10లక్షల రికార్డు ఉంది. ఈ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉండొచ్చంటూ కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు రాజుకున్నాయి.

## ఇ-మెయిల్ చూడని వైనం..

# 'బెయిల్' వచ్చినా 3యేళ్లు జైల్లోనే!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ఓ కేసులో శిక్ష అనుభవిస్తోన్న వ్యక్తి, బెయిల్ కోసం ప్రయత్నించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం అతడికి శాపంగా మారింది. న్యాయస్థానం బెయిల్ ఇచ్చినప్పటికీ, అందుకు సంబంధించి ఇ-మెయిల్‌లో వచ్చిన ఆర్డరు కాపీని అధికారులు తెరవకపోవడంతో అతడు మూడేళ్లపాటు జైల్లోనే ఉండాల్సి వచ్చింది. దీని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నిందితుడికి రూ.లక్ష పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఉదంతం గుజరాత్‌లో వెలుగు చూసింది. గుజరాత్‌కు చెందిన చందన్‌జీ ఠాకూర్ (27) ఓ హత్య కేసులో దోషి. దీంతో అతడు జీవితఖైదు అనుభవిస్తున్నాడు. అయితే సెప్టెంబరు 29, 2020న అతడి శిక్షను గుజరాత్ హైకోర్టు నిలిపివేసింది. ఇందుకు సంబంధించి హైకోర్టు రిజిస్ట్రీ జైలు అధికారులకు ఆర్డరు కాపీని ఇ-మెయిల్‌లో పంపించింది. కానీ జైలు అధికారులు మాత్రం మెయిల్‌లో ఉన్న అటాచ్‌మెంట్‌ను తెరిచి చూడలేదు. దాంతో ఇప్పటివరకు జైల్లోనే ఉండాల్సి వచ్చింది. తాజాగా అతడు బెయిల్ కోసం మళ్లీ హైకోర్టును ఆశ్రయించడంతో అధికారుల నిర్వాకం వెలుగులోకి వచ్చింది. ఈ అంశాన్ని గుజరాత్ హైకోర్టు తీవ్రంగా పరిగణించింది.' బెయిల్ ఆర్డరు కాపీలు కోర్టు రిజిస్ట్రీ నుంచి జైలు అధికారులకు చేరినప్పటికీ అందులోని అటాచ్‌మెంట్‌ను మాత్రం ఓపెన్ చేయలేకపోయారు.అంతేకాకుండా ఆ ఇ-మెయిల్‌ను జిల్లా సెషన్స్ కోర్టుకు పంపినప్పటికీ, అక్కడకూడా సరైన పర్యవేక్షణ కనిపించలేదు. దరఖాస్తుదారుడికి బెయిల్ వచ్చినప్పటికీ ఆ స్వేచ్ఛను అతడు ఆస్వాదిం చలేక పోయాడు' అని హైకోర్టుధర్మాసనం పేర్కొంది.బాధితుడి దీనస్థితిని పరిగణనలోకి తీసుకొన్న ధర్మాసనం,అధికారులు నిర్లక్ష్యం వహించినందుకుగాను అతడికి రూ.లక్ష పరిహారాన్ని అందించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా కొవిడ్ సమయంలో ఇలా మెయిల్‌లో ఇచ్చిన ఆదేశాలన్నీ అమలయ్యాయా? లేదా అనే విషయాన్ని తెలియచేయాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీకి సూచించింది.

# రోడ్డుపై అత్యాచార బాధితురాలు, సాయం కోరినా కనికరించని వైనం



**భోపాల్, సెప్టెంబరు 27:** సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోతోంది. ఇంటా, బయటా నిత్యం ఏదో ఒకచోట వేధింపులు ఎదరవుతూనే ఉన్నాయి. చిన్నారుల నుంచి పండు ముసలి వరకు ఎవరిని వదిలిపెట్టడం లేదు. దాడులు, వేధింపులు, అఘాయిత్యాలు, అత్యాచారాలతో మృగాళ్లు రెచ్చిపోతున్నారు. ఎన్ని కఠిన చట్టాలు తీసుకొచ్చినా మహిళలపై నేరాలు తగ్గడం లేదు. దుర్మార్గుల ప్రవర్తనలో ఎలాంటి మార్పు రావడంలేదు. తాజాగా మధ్యప్రదేశ్‌లో సభ్యసమాజం తలదించుకునే ఘటన ఒకటి వెలుగు చూసింది. మైనర్ (12) కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అత్యంత పాశవికంగా అఘాయిత్యానికి ఒడిగట్టారు. అత్యాచార బాధితురాలు ఒంటిపై గాయాలతో, ప్రతి ఇంటికి వెళ్తూ సాయం కోసం అర్థించే దృశ్యాలు సోషల్ మీడియాలో కలవరం రేపుతున్నాయి. అర్ధనగ్నంగా, రక్తస్రావంతో బాలిక బాధపడుతూ కనిపిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ దారుణ ఘటన ఉజ్జయిని సమీపంలోని బాద్‌నగర్ రహదారిపై చోటుచేసుకుంది. ఈ దిగ్భ్రాంతికర దృశ్యాలు రోడ్డుపై ఉన్న సిసికెమెరాల్లో రికార్డయ్యాయి. షాక్‌కు గురిచేస్తోన్న ఈ వీడియో 12 ఏళ్ల వయసున్న ఓ బాలిక ఇంటిపై ఓ క్లాత్‌తో వీధుల్లో తిరుగుతూ కనిపిస్తుంది. రోడ్డు మీద ప్రజలు ఆమెను చూస్తూ ఉన్నారే తప్ప సాయం చేసేందుకు మాత్రం ముందుకు రాకపోవడం మరింత సిగ్గుచేటు. సహాయం కోసం ఓ వ్యక్తిని సంప్రదించగా అతను బాలికను వెళ్లిపోమ్మంటూ నేట్టేయడం వీడియోలో స్పష్టంగా తెలుస్తోంది. చివరికి బాధితురాలు ఓ ఆశ్రమానికి చేరుకుంది. అక్కడ ఓ పూజారి ఆమెను చూశారు. ఆమెపై టవల్ కప్పి జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు జరిపిన పరీక్షల్లో బాలికపై అత్యాచారం జరిగినట్లు నిర్ధారించారు. బాలిక ఒంటిపై తీవ్ర గాయాలుండటంతో మెరుగైన చికిత్స కోసం ఇండోర్ తరలించారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు దీనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను వీలైనంత త్వరగా గుర్తించి చర్యలు తీసుకుంటామని ఉజ్జయిని పోలీస్ చీఫ్ సచిన్ శర్మ తెలిపారు. బాలికపై ఎక్కడ అఘాయిత్యం జరిగిందో ఇంకా తెలియరాలేదని, దీనిపై విచారణ జరిపి త్వరలోనే వివరాలు వెల్లడిస్తామన్నారు. ప్రస్తుతానికి బాధితురాలి వివరాలు కూడా తెలియలేదని అయితే ఆమె మాటలు చూస్తుంటే ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కి చెందినట్లు తెలుస్తుందన్నారు. ఈ భయానక సంఘటన మధ్యప్రదేశ్‌లో మహిళలపై జరుగుతున్న ఘోరాలను మరోసారి వెలుగులోకి తెచ్చింది. 2019 నుంచి 2021 మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో అత్యధికంగా మహిళలు, బాలికల అదృశ్యం కేసులు నమోదయ్యాయి. ఎక్కువ అత్యాచారాల ఘటనలు నమోదయ్యాయి. వాటిలో 50 శాతానికి పైగా నేరాలు మైనర్లపైనే జరిగాయి.

# విద్యార్థుల హత్యతో మణిపూర్‌లో మళ్లీ కలకలం

## అఫ్‌స్పా చట్టం మరో 6 నెలలు పొడిగింపు



**ఇంఫాల్, సెప్టెంబరు 27:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మళ్లీ కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన విద్యార్థుల హత్య దృశ్యాలతో రాష్ట్రంలో మరోసారి నిరసనలు పెల్లుబికాయి. పలు చోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో దాదాపు రాష్ట్రమంతటా అఫ్‌స్పా చట్టం పరిధిని విస్తరించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. జాతుల మధ్య వైరంతో అట్టుడికిపోయిన ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అల్లర్ల సమయంలో మైతేయ్ వర్గానికి చెందిన ఇద్దరు విద్యార్థులు దారుణ హత్యకు గురయ్యారు. వారి మృతదేహాల ఫోటోలు తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో మరోసారి నిరసనలు చోటుచేసుకున్నాయి. ఈ హత్యలను ఖండిస్తూ విద్యార్థులు కూడా బుధవారం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. సిఎం నివాసానికి సమీపంలో నిరసనకు దిగారు. ఈ క్రమంలోనే పోలీసులు, ఆందోళనకారుల మధ్య ఘర్షణ చెలరేగింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు నిరసనకారులపై లాఠీచార్జ్ చేశారు. భాష్పవాయువు ప్రయోగించి వారిని చెదరగొట్టారు. ఈ ఘర్షణల్లో పలువురు గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రం మొత్తం కల్లోలంగా ఉందని ప్రకటించిన సర్కార్ సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం పరిధిని విస్తరించింది. 19 పోలీస్ స్టేషన్ల పరిధులు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఈ చట్టం అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. అక్టోబరు 1వ తేదీ నుంచి ఆరు నెలల పాటు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని వెల్లడించింది. అఫ్‌స్పా చట్టం అమల్లో ఉన్న ప్రాంతాల్లో భద్రతా బలగాలకు విశేషాధికారాలు లభిస్తాయి. వారంట్ లేకుండా వారు ఎక్కడైనా సోదాలు నిర్వహించవచ్చు. ఎవరినైనా అరెస్ట్ చేయవచ్చు. ఈ క్రమంలో సైనికులు ఎవరిని కాల్చి చంపినా వారిపై ఎలాంటి విచారణ జరగదు. ఈశాన్య రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో కొన్నేళ్లుగా ఈ చట్టం అమల్లో ఉండగా గతేడాది మణిపూర్‌లో ఈ చట్ట పరిధిని కుదించారు.

# కావేరీ జలాలపై సుప్రీం కోర్టులో సవాల్ చేస్తాం

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య




**బెంగళూరు, సెప్టెంబరు 27:** తమిళనాడుకు కావేరీ జలాలు విడుదల చేయాలంటూ కావేరీ జల నియంత్రణ కమిటీ జారీ చేసిన ఆదేశాలను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామన్నారు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య. బుధవారం మాలె మహదేశ్వర హిల్స్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన సిఎం సిద్ధరామయ్య తమ వద్ద తగినంత నీరు లేదని జల నియంత్రణ కమిటీకి నివేదిక సమర్పించామని సెప్టెంబరు 25 నాటికి కావేరీ బేసిన్‌లోని నాలుగు రిజర్వాయర్ల ఇన్‌ఫ్లో చాలా తక్కువగా ఉందని వాటి సామర్థ్యంలో 53.04 మాత్రమే ఉందన్నారు. ఈ ఆగస్టు సెప్టెంబరు నెలల్లో గత 123 ఏళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ వర్షపాతం నమోదైందని అన్నారు. 12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలంటూ తమిళనాడు కావేరీ జల నియంత్రణ కమిటీని కోరగా సెప్టెంబరు 28 నుంచి అక్టోబర్ 15 వరకు రోజుకు 3000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సిందిగా కమిటీ కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు చాలా తక్కువ వర్షపాతం నమోదైందని ఇప్పటికీ తాగునీటి సమస్య ఉన్నా వ్యవసాయానికి మాత్రమే నీటిని సమకూర్చగలుగుతున్నామన్నారు. ఇదిలా ఉండగా తమిళనాడు ప్రభుత్వం మొత్తం 12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కోరగా 3000 క్యూసెక్కుల నీటి ని విడుదల చేస్తే సరిపోతుందన్న సిడబ్ల్యూఆర్‌సి ఆదేశాలపై కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

# ఎంపిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రమేశ్ బిధూరీకి కీలక బాధ్యతలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** పార్లమెంట్‌లో బిఎస్పీ ఎంపి డానిష్ అలీపై మతానికి సంబంధించి వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపి రమేష్ బిధూరికీ ఆ పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. రానున్న రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన సేవల్ని వినియోగించుకునేందుకు ఓ నియోజకవర్గ ఇంఛార్జిగా పార్టీ నియమించింది. రాజస్థాన్ ఉపముఖ్యమంత్రి సచిన్‌పైలట్ టోంక్ నియోజకవర్గం నుంచి పోటీలో దిగనున్నారన్న ఊహాగానాల నేపథ్యంలో అక్కడ ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుతో ఉన్న బిజెపి రమేహ్ బిధూరికీ పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జిగా బాధ్యతలు అప్పగించింది. ఇటీవల ఆయన ఎంపిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై స్పీకర్‌తో సహా ప్రతిపక్షాలు విరుచుకుపడ్డాయి. స్పీకర్‌కు కాంగ్రెస్ పార్టీ రాసిన లేఖలో పార్లమెంట్ చరిత్రలో ఎన్నడూ మైనార్టీ వర్గానికి చెందిన సభ్యుడిపై ఇలాంటి పదాలు ఉపయోగించలేదు అని పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలు రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. వివాదం నేపథ్యంలో బిధురి చేసిన వ్యాఖ్యలపై బిజెపి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బిజెపి సైతం ఆయన కామెం ట్స్‌ని సీరియస్‌గా తీసు కుంది. ఇంతలో ఎన్నికల బాధ్యతలు అప్పగించడం చర్చనీయాంశం అయింది.

# అమెరికాలో టెక్ సిఇఒ దారుణ హత్య



**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** అమెరికాలో ఓ యువ టెక్ సిఇఒ దారుణ హత్యకు గురయ్యారు. బాల్టిమోర్ ప్రాంతంలో ఎకోమ్యాప్ టెక్నాలజీస్ కంపెనీ వ్యవస్థాపకురాలు, సిఇఒ పావాలాపెరి గత సోమవారం తన అపార్ట్‌మెంట్‌లోనే విగత జీవిగా కనిపించారు. ఓ నేరగాడు ఆమెను హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాల్టిమోర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లాపెరి ఉంటున్న అపార్ట్‌మెంట్ నుంచి సోమవారం ఉదయం పోలీసులకు ఓ ఎమర్జెన్సీ కాల్ వచ్చింది. ఆమె ఫ్లాట్ నుంచి ఎంతకీ బయటకు రావడం లేదని దాని సారాంశం. దీంతో పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని అపార్ట్‌మెంట్ తలుపు తెరిచి చూడగా లాపెరి విగతజీవిగా కనిపించారు. ఆమె తలకు బలమైన గాయ మైనట్లు గుర్తించారు. దీని కారణంగానే ఆమె మరణించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈమె హత్యకు 32 ఏళ్ల జేసన్ డీన్ బిల్లింగ్‌స్లే అనేవ్యక్తి కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. లైంగిక నేరం కేసులో గతం లో శిక్ష అనుభవించిన అతడు గతేడాది అక్టోబరులో జైలు నుంచి విడుదల య్యాడు. అతడు అత్యంత ప్రమాకరమైన వ్యక్తి అని, అతడివల్ల హానీ జరగొచ్చని బాల్టిమోర్ పోలీసులు ప్రజలను హెచ్చరించారు. అతడి కోసం ముమ్మర గాలింపు చేపట్టారు. అయితే లాపెరితో జేసన్‌కు ఎలాంటి పరిచయంలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. నేరప్రవృత్తిలో భాగంగానే అతడు ఆమెపై దాడిచేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తు న్నారు. 26 యేళ్ల లాపెరి 2018లో ఎకోమ్యాప్ టెక్నాలజీస్ పేరుతో స్టార్టప్ కంపెనీని ప్రారంభించారు. తక్కువ కాలంలో ఈ కంపెనీకి మంచి పేరొచ్చింది. మెటా వంటి దిగ్గజసంస్థలకు ఈకంపెనీ సేవలందిస్తోంది.దీంతో ఈ యేడాదిప్రఖ్యాత ఫోర్బ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన 30అండర్ 30జాబితాలో చోటు దక్కించుకున్నారు.

# సుకవి జీవించే ప్రజల నాలుకల యందు

## నేడు మహాకవి జాషువా 128వ జయంతి



నరసాపురంలో 49 జాషువా జయంతి సభ నిర్వహించారు. మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ నీరజ ఆధ్వర్యంలో జాషువా కవితా చక్రవర్తి సభ జరిగింది. కళాశాలలో జరిగిన జాషువా జయంతి సభకు జీవికే రామారావు అధ్యక్షత వహించారు .కడిమెళ్ళ వరప్రసాద శతావధాని కోరుప్రోలు గౌరీ నాయుడు కాకరపర్తి దుర్గాప్రసాద్ మాట్లాడారు .దేవరంజిత్ కటకం శెట్టి నారాయణరావు పొన్నపల్లి శ్రీరామారావు గంధం శ్రీరామకృష్ణ బాపు శ్రీ తదితరులు పాల్గొన్నారు. : ప్రభాతవార్త నరసాపురం



పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జగనన్నకు చెబుదాం స్పందనలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జంగారెడ్డిగూడెం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన అర్జీలను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, అడిషనల్ ఎస్పీ భాస్కరరావు, ఆర్డీవో డ్వామా పిడి ఝాన్సీరాణి, డీఆర్డీఏ పీడీ ఆర్.విజయరాజు, డ్వామా పీడీ రాము, జీఎస్‌డబ్ల్యుఎస్ నోడల్ అధికారి రమణ, మైనార్టీ సంక్షేమ అధికారి కృపావరం అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, తహసీల్దార్ & స్లీవ జోజి, ఎంపీడీవో కే.ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందనలో 124 అర్జీలు అందాయని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయిలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన ప్రజాసమస్యలను పారదర్శకంగా నిర్దేశించిన గడువు లోగా నాణ్యతతో సంబంధిత అధికారులు పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలో అందిన అర్జీల పరిష్కార తీరును సంబంధిత శాఖల జిల్లా అధికారులు క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్షించి వాటిని సత్వరం పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి మాట్లాడుతూ స్పందన అందిన దరఖాస్తుల్లో పరిష్కారం పెండింగ్ ఉండకూడదని, పరిష్కరించిన వాటిలో పరిష్కార తీరు అసంతృప్తిగా ఉన్నట్లు పేర్కొన్న అర్జీలను నాణ్యతతో పరిష్కరించి వాటి సంఖ్య తగ్గేటట్లు చూసుకోవాలన్నారు.

# అన్నదాతలు ఆరోగ్యదాతలుగా మారాలి ...

## జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి..





ప్రభాతవార్త .....గణపవరం : బుధవారం గణపవరం మండలం అప్పనపేట గ్రామంలో డా.వైయస్సార్ క్షేత్ర పొలంబడి కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పొలంబడి కార్యక్రమంలో రైతులతో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఇప్పటి వరకు మీరు అన్నదాతలుగా ఉన్నారని, ఆరోగ్యదాతలుగా అవ్వాలని ఆమె కోరారు. ఆరోగ్యమైన పంటలు పండిస్తే అందరికీ ఆరోగ్యంగా ఉండి అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మనకు జ్వరం వస్తే వెంటనే టాబ్లెట్ వేస్తాము, డాక్టర్లు ఎన్ని టాబ్లెట్లు వ్రాసినా మనకు కావాల్సిన కొద్ది టాబ్లెట్ మాత్రమే వేసుకుని జ్వరాన్ని తగ్గించుకుంటామన్నారు. మన బాడీలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుకున్నట్లయితే చిన్న చిన్న రోగాలు దరిచేరవన్నారు. అలాగే మొక్క కూడా ప్రాణం ఉంటుందని, మనం ఎక్కువ మోతాదులో ఎరువులు, పురుగు మందులు వాడితే పంట దిగుబడి తగ్గి అధిక ఖర్చు అవుతుందన్నారు. మన సేంద్రియ వ్యవసాయం ద్వారా చేసినట్లయితే ఖర్చు తగ్గి ఆరోగ్యమైన పంటలు పండించవచ్చునని అవకాశం ఉంటుందన్నారు. మన ఆరోగ్యంతో పాటు మన భూమిని కూడా కాపాడుకోవాలని ఆమె తెలిపారు. ప్రకృతి సేద్యానికి మక్కెల రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత తరుణంలో ప్రకృతి వ్యవసాయం తప్పనిసరిగా చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఇప్పుడు అంతా చిరుధాన్యాల వైపు చూస్తున్నారని రైతులు ఈ దిశగా అడుగులు వేయాలన్నారు. పంట పొలాలు, కాయగూరలు, పండ్లతోటలకు ఎరువులు, పురుగుమందులు అధిక మోతాదులో వినియోగిస్తున్నందున గాలి, నీరు, మట్టి అన్ని కలుషితంగా మారాయన్నారు. పంట పెట్టుబడి వ్యయంలో ఎక్కువ శాతం రసాయనిక ఎరువులు, పురుగు మందులపై వెచ్చిస్తున్నారన్నారు. దీనివలన భూమి భౌతిక, రసాయనిక మార్పులకు లోనై పంటల సాగుకు యోగ్యం కాకుండా, ఉత్పాదక శక్తి క్షీణిస్తుందని వివిధ పరిశోధనలలో తేలిందన్నారు. ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయం చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందన్నారు. కషాయాలు, సేంద్రియ ఎరువులను తయారుచేసుకుని పంటలపై పిచికారి చేసి పంటలు పండించాలన్నారు. తద్వారా భూసారం పెంపొందటంతోపాటు,



8వ పేజీలో

## నరసింహారావుపాలెం లో భారీగా అన్నదానం



చాట్రాయి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త : వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా చాట్రాయి మండలంలోని నరసింహారావుపాలెం గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, నరసింహారావు పాలెం ఎంపీటీసీ మరియు మండల పరిషత్ ఉపాధ్యక్షులు పువ్వాకాయల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు భగవన్నామ స్మరణ చేసి పుణ్యాత్ములు కావాలని ఆయన అన్నారు. పండుగలు హిందూ సాంప్రదాయ పద్ధతిలో చేసుకోవాలని భక్తి సంకీర్తనలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా భక్తి పరంగానే ఉండేవిధంగా చూసుకోవాల్సిన అవసరం ఉందని అప్పుడే హైందవ జాతి ఔన్నత్యం కనబడుతుందని చెప్పారు. అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఆల్ ఇండియా నవ సైనిక్ శిక్షణా శిబిరం

## వై యన్ కళాశాలలో .......



ప్రభాతవార్త నరసాపురం: సెవెంత్ ఆంధ్రా నేవల్ యూనిట్ వారి ఆధ్వర్యంలో పది రోజులు పాటు జరిగే ఆల్ ఇండియా నవ సైనిక్ శిక్షణా శిబిరాన్ని స్థానికకళాశాలలో నిర్వహిస్తున్నారు. బుధవారం భారీ స్థాయిలో ప్రారంభించారు గత నాలుగురోజులుగా ఈ శిక్షణా శిబిరము నందు నేవల్ కేడేట్స్ కు ఫైరింగ్, షిప్ మోడలింగ్, బోట్ పుల్లింగ్, సెయిలింగ్, సెమాఫోర్, రోప్ నాట్స్ వంటి అంశాలలో శిక్షణలు ఇవ్వడం జరుగుచున్నది. ఈ శిక్షణా శిబిరాన్ని గ్రూప్ కమాండర్ కాకినాడ విభాగం వారు కల్నల్ నవ్యసాచి దాస్ సందర్శించి కేడేట్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ, "సమైక్యత, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు కలిగి ఉన్న కేడేట్స్ జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదుగుతారని, అదేవిధంగా ఈ శిబిరంలో ఉన్న అన్ని అంశాలనందు తర్ఫీదు పొందినట్లయితే మీరు మీ జీవితంలో ఎక్కడైనా, ఎలాగైనా జీవించగల సత్తా, ధైర్యం మీకు వస్తాయని, ప్రతీ ఒక్క కేడేట్ తప్పనిసరిగా శిక్షణ ను క్రమశిక్షణతో పూర్తి చేసినట్లైతే దాని ఫలాలు ఎలా ఉంటాయో మీ భవిష్యత్తులో కనిపిస్తాయని, కాబట్టి మీరంతా సమైక్యంగా, సంఘటితంగా ఉంటూ మన దేశ భవిష్యత్ కై కృషి చేయగలరని ఆశ మిమ్మల్ని చూస్తుంటే నాకు కలుగుతుందని" ఉద్బోధించారు. ఈ సందర్భంగా క్యాంప్ కమాండెంట్ జి. భరత్ భూషణ్ మాట్లాడుతూ, "నేవీ రంగం దేశ రక్షణలో ఒక భాగమని, దానిలో మీరు నేవీ ఎన్.సి.సి. కేడేట్స్ గా చేరడం అభినందనీయమని, ఈ శిబిరంలో ఇచ్చే శిక్షణ తరగతులలో శిక్షణను తీసుకున్న ప్రతీ విద్యార్థి తరువాత దేశ సేవలో ముందుంటారని ఆశిస్తున్నానని, దీనికి ఉదాహరణ మీ కళాశాల లోని రంజిత్ దివిజన్ నుండి లోకేశ్ మరియు శ్రీను అనే కేడేట్స్ ఇటీవల జరిగిన ఆర్మీ ర్యాలీలో ఎంపిక కాబడి ఉద్యోగం పొందడం గర్వించదగిన విషయమని" అన్నారు. ఈ శిబిరాన్ని డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ హరిపీత్ సింగ్, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.ఏ.వి అప్పారావు, కళాశాల వైస్-ప్రిన్సిపాల్ డా. చింతపల్లి కనకారావు, బెజవాడ వెంకటరత్నం, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ, సబ్ లెఫ్టినెంట్ రమణ రామారావు, సబ్ లెఫ్టినెంట్ జి. సునీత, కళాశాల అధ్యాపకులు శిబిరాన్ని సందర్శించి కేడేట్స్ తో ఇంటరాక్ట్ అయ్యారు.





## సాంప్రదాయ పద్ధతిలో గణేశ నిమజ్జనోత్సవం



ఆగిరిపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త: స్థానిక వేద శాస్త్ర పాఠశాలలో గత తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడు బుధవారం గ్రామోత్సవంగా జయలుదేరి నిమజ్జనం చేయడం జరిగింది. సాంప్రదాయ పద్ధతులు ఎడ్ల బండిపై గణనాథుని ముందుగా వేద పండితులు విద్యార్థుల వేదపఠనంతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా గ్రామోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి సూర్య లక్ష్మీ నరసింహ శర్మ, కమిటీ సభ్యులు పార్థసారథి, వేద పండితులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదవారి ఆకలి తీర్చేందుకు దాతలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలి : ఎస్పీ ప్రశాంతి పిలుపు



ప్రభాతవార్త-ఏలూరు : పేదవారి ఆకలి తీర్చేందుకు దాతలు విరివిగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి పిలుపునిచ్చారు. వినాయక చవితిని పురస్కరించుకొని స్థానిక అశోక్ నగర్ లోని పోలీసు క్వార్టర్ ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు బుధవారంతో ముగిసాయి ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని భారీ ఎత్తు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అమీనాపేట లో పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల అభయాంజనేయ స్వామి గుడి ప్రక్కన గల శ్రీ సిద్ధి వినాయక ఆలయంలో వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఆకలి అన్ని వర్గాల వారికి, అన్ని మతాల వారికి, అన్ని వర్గాల వారికి ఒకటేనని గ్రహించిన మన పూర్వీకులు పండుగ పర్వదినాలను పురస్కరించుకుని అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించే వారిని అన్నారు. పూర్వీకులు అందించిన అటువంటి గొప్ప సాంప్రదాయం మన భావితరాల వారికి కూడా అదించే విధంగా అవగాహన కల్పించడంతో పాటు ఇటువంటి పండగల సమయంలో తరచూ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు అదనపు ఎస్పీ ఎన్.శేఖర్, ఏలూరు డిఎస్పీ ఈ.శ్రీనివాసులు, ఎస్పీ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఏలూర్ ఆర్ఐ పవన్ కుమార్, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్బికే కేంద్రాల్లో డిఈఓ పోస్టులకు 1364 దరఖాస్తులు స్వీకరణ : జెసి లావణ్య



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లా పౌరసరఫరాల సంస్థ నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల (రైతు భరోసా కేంద్రం) వద్ద పనిచేయుటకు అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్పర్లు భర్తీ చేయుటకు ఆన్ లైన్ లో 1364 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కాంపౌండ్లో గల గోదావరి మీటింగ్ హాల్ లో జిల్లా ఎంపిక కమిటీ చైర్మన్ హోదాలో సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎంపిక కమిటీ సభ్యులు చేత దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ నిర్వహించబడింది. 270 టెక్నికల్ అసిస్టెంట్లకుగాను 232 మంది అభ్యర్థులు, 270 డేటా ఎంట్రీ ఆపరేటర్లకుగాను 637 మంది అభ్యర్థులు, 421 హెల్పర్ పోస్టులకు గాను 495 అభ్యర్థుల దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా 822 మంది ధరఖాస్తుదారుల పరిశీలన కార్యక్రమానికి హాజరయ్యారన్నారు. గతంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, ఆర్బికేల ద్వారా ధాన్యం కొనుగోలులో అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్పర్లు కు కొంత శిక్షణ అవసరమని గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ మేరకు ఖరీఫ్ లో ధాన్యం కొనుగోలులో ఇటువంటి లోపాలు తలెత్తకుండా జిల్లాలోని 261 ఆర్బికే కేంద్రాల్లో వీరిని నియమించేందుకు అవసరమైన సరైన శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ నెలాఖరులోపు వీరిని ఎంపిక చేసి అక్టోబరులో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలను ఏలూరు జిల్లా అధికారిక వెబ్ సైట్ లో ప్రచురించడం ద్వారా గానీ లేదా ఎంపికైన అభ్యర్థుల వ్యక్తిగత ఫోన్లకు సమాచారం తెలియజేయబడుతుందన్నారు. జిల్లాలో ఖరీఫ్ లో సుమారు 2 లక్షల హెక్టార్లలో వరిపంట సాగుచేస్తున్నారన్నారు. ఇప్పటికే 70 శాతం ఈ-క్రాప్ నమోదు జరిగిందన్నారు. ఖరీఫ్ లో సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి కాగలదని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారన్నారు. రైతు భరోసా కేంద్రాలద్వారా సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## సమస్యకు పరిష్కారమే.... "జగనన్నకు చెబుదాం లక్ష్యం

### జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి



నరసాపురం: ప్రభాతవార్త:ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారం చూపి వారిలో సంతృప్తి స్థాయి పెంపొందించేందుకు ప్రభుత్వం "జగనన్నకు చెబుదాం" ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి పేర్కొన్నారు. "జగనన్నకు చెబుదాం" మండల స్థాయి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం బుధవారం స్థానిక పురపాల సంఘం కౌన్సిల్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇన్చార్జి ఆర్డీవో మరియు డిఆర్వో కె.కృష్ణవేణి, డిఎస్పీ కె.రవి మనోహరాచారి, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి నిర్వహించి, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుకు ప్రజలు కలెక్టరేట్ వరకు రాకుండా, మండలంలోనే అధికారులతో కలిసి "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇందులో భాగంగా ఈరోజు నరసాపురంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీదారులతో మాట్లాడి సెల్ఫీ తీసుకుని, తగిన విచారణ నిర్వహించి, నివేదనలు మేరకు పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులే గ్రామాలకు వెళుతున్నందువలన ప్రజల్లో సంతృప్తి పెరుగుతుందని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి నరసాపురం మండలంలో జగనన్నకు చెబుదాం పెండింగ్ అర్జీలతోపాటు, రీఓపెన్ కేసులు, అసంతృప్తి కేసులకు సంబంధించి అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. మండలంలో జగనన్నకు చెబుదాంలో రీ ఓపెన్, అసంతృప్తి కేసులలో సంబంధిత అధికారులు తీసుకున్న చర్య నివేదిక సమావేశంలో వివరించారు. జగనన్నకు చెబుదాం పెండింగ్ కేసులు అన్ని

8వ పేజీలో

# టీడీపీ నాయకుల జలదీక్ష



.అత్తిలి –సెప్టెంబర్ 27( ప్రభాత వార్త ): చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసనగా మండల తెలుగుదేశం ఆధ్వర్యంలో జలదీక్ష చేసారు .పెద్ద వంతెన వద్ద టీడీపీ కార్యకర్తలు అత్తిలి కాలువలోకి దిగి జలదీక్ష చేసారు. .టీడీపీ అధ్యక్షుడు అనాల ఆదినారాయణ పుటినీడ అల్లి సత్యనారాయణ పుటినీడ కొరిపల్లి ప్రసాద్ పుటినీడ తమ్మినీడి వెంకటేశ్వరరావు పుటినీడ చేకూరి రవి పుటినీడ కోరిపల్లి హరి పుటినీడ బలుసు వెంకటేశ్వరరావు పుటినీడ పూతిని శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# దంతుపల్లి లో జనసేన కార్యక్రమం .

అత్తిలి –సెప్టెంబర్ 27( ప్రభాత వార్త ): అత్తిలి మండలం దంతుపల్లి గ్రామంలో జనంలోకి జనసేన జనం కోసం జనసేన కార్యక్రమం అత్తిలి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు దాసం ప్రసాద్ ఆధ్వర్యంలో తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో విడివాడ రామచంద్ర ప్రతి ఇంటికి వెళ్లి పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు సిద్ధాంతాల్ని ముందుకు తీసుకువెళ్లి పవన్ కళ్యాణ్ చేసిన సేవా కార్యక్రమాలు తెలియజేశారు ఆరవల్లి నుండి దంతుపల్లి వెళ్లే రోడ్డు మార్గం సరిగా లేదని కనీస దంతుపల్లి గ్రామంలో మౌలిక సదుపాయాలు లేవని కక్ష సాధింపు చర్యలు తప్ప అభివృద్ధి లేదని అదేమైనా పార్టీ ఉందంటే వైసీపీ ప్రభుత్వం అని అన్నారు. రాబోయే రోజుల్లో తణుకు నియోజకవర్గం లో జనసేన పార్టీ జెండా ఎగరడం ఖాయమని విడివాడ రామచంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల , అత్తిలి టౌన్ కమిటీ జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## చనుబండ ప్రభుత్వ ఆసుపత్రికి మరోసారి టెండర్

చాట్రాయి, సెప్టెంబర్27 ప్రభాతవార్త : చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో నూతనంగా ఆసుపత్రి మంజూరైనప్పటికీ టెండర్ పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రావటం లేదు. దీంతో మరోసారి అధికారులు టెండర్ పిలిచారు. ఈసారైనా ఈ టెండర్ను ఎవరైనా కాంట్రాక్టర్లు దక్కించుకొని ఆసుపత్రి భవనాన్ని నిర్మాణం చేస్తారని ఆశాభావం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణం జరగకపోవడంతో ఇటీవల ఆ గ్రామంలో జ్వరాలు ఎక్కువగా ఉండటంతో ప్రైవేటు భవనంలో ఆసుపత్రిని కొనసాగింపు చేస్తున్నారు. విచిత్రం ఏమిటంటే దాతలు దానంగా ఇచ్చిన స్థలాన్ని వరి పంటకు కౌలుకు ఇవ్వటం విశేషం.దాతలు స్థలం ఇస్తే ఆసుపత్రి మంజూరు చేస్తామని ప్రకటించడంతో చనుబండ గ్రామానికి చెందిన ఎన్నారై మల్లె శ్రీనివాస్ 25 లక్షలు వ్యయంతో భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వానికి రిజిస్టర్ చేశారు. అయితే భవన నిర్మాణానికి 50 లక్షలు ప్రభుత్వం నిధులు కేటాయించి టెండర్ పిలిచినప్పటికీ నిర్మాణానికి ఎవరు ముందుకు రావడం లేదు. ఇప్పటికే మూడుసార్లు టెండర్ ఇచ్చినప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం భవన నిర్మాణం పనులు జరగటం లేదు. జగన్ ప్రభుత్వంలో కాంట్రాక్టులకు డబ్బులు వస్తాయా అనే అనుమానం ఎక్కువ ఉండటంతో ఎవరు ముందుకు రావడం లేదని పలువురు తెలియజేస్తున్నారు. గతంలో టెండర్ పిలిస్తే కాంట్రాక్టర్లు ఎగబడిముందుకు వచ్చి టెండర్ వేసే వారిని ఇప్పుడు ఎవరు కూడా ముందుకు రావటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే చాట్రాయి మండలంలో చాలా గ్రామాలలో సచివాలయ భవనాలు మొండి గోడలతో దర్శనమిస్తున్నాయని దీనికి బిల్లులు రాకపోవడమే కారణం అందువల్ల కాంట్రాక్టర్లు వెనుకంజ వేస్తున్నారని పలువురు అంటున్నారు. చనుబండలో ఆసుపత్రి నిర్మాణం అవసరమని ఇది ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్నారని స్థలం దాత ఇచ్చినప్పటికీ భవన నిర్మాణం చేయకపోవడం వల్ల ఆసుపత్రి మంజూరు ఆగిపోయిందని దీనివల్ల ప్రజలకు ఇబ్బందులు జరుగుతున్నాయని పలువురు ఆవేదన చేస్తున్నారు. భవన నిర్మాణం పూర్తి అయ్యేవరకు అద్దె భవనంలో ఆసుపత్రి కొనసాగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండలంలో అత్యధిక జనాభా ఉన్న చనుబండ గ్రామంలో ఆసుపత్రి అవసరం ఎంతైనా ఉందని చుట్టుపక్కల గ్రామస్తులు కూడా ఆసుపత్రికి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఉన్నతాధికారులు పరిశీలించి ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## భార్యను బ్లేడుతో దాడి చేస్తున్న భర్త నుండి కాపాడిన ఏలూరు 3 టౌన్ పిఎస్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ



ప్రభాతవార్త-ఏలూరు : ఒక వ్యక్తి విచక్షణ కోల్పోయి కట్టుకున్న భార్య మీదే బ్లేడుతో దాడి చేస్తూ రైల్వే ట్రాక్ పై రైలుకు ఎదురుగా తీసుకువెళ్తున్న ప్రమాదకర పరిస్థితి నుండి ఆ జంటను సురక్షితంగా కాపాడిన ఏలూరు త్రి టౌన్ పోలీసులను జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి నగదు బహుమతితో అభినందించారు. ఏలూరు శివారులోని వట్లూరు రైల్వే ట్రాక్ పై ఒక యువకుడు తన భార్యను బ్లేడ్ తో దాడి చేస్తున్నట్లుగా అందిన సమాచారంపై ఏలూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ 1877 కె. ఏడుకొండలు, హెడ్ కానిస్టేబుల్ 1105 ఐ.శ్రీనివాసరావు, కానిస్టేబుల్ 2513 కె.రమేష్ లు రైల్వే ట్రాక్ పైకి వెళ్లి చాకచక్యంగా భర్త చేతుల్లో నుంచి భార్యను కాపాడారు. అదే సమయంలో రైల్వే ట్రాక్ పై ఎదురుగా వస్తున్న రైలును సైతం గమనించి ఇరువురిని ఆ ప్రమాదంలో తప్పించి బాధితురాలను ప్రభుత్వ ఆసపత్రికి తరలించి దాడి చేసిన భర్తను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ధైర్య సాహసాలను ప్రదర్శించి ఇరువురిని కాపాడిన విషయాన్ని తెలుసుకున్న ఎస్పీ మేరీ ప్రశాంతి బుధవారం సిబ్బంది ధైర్య సాహసాలకు గుర్తింపుగా క్యాష్ రివార్డ్ ను అందజేసి పోలీసు శాఖ పేరు ప్రతిష్టలను నిలబెట్టినందుకు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిఎస్పి ఈ.శ్రీనివాసులు, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోమాకుల శివాజీ, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలంలో నాడు-నేడు ఫేజ్-2 పనులు నిర్వహిస్తున్న 55 పాఠశాలల పురోగతిని జిల్లా విద్యాశాఖ అధికారి పి.శ్యామ్‌సుందర్ అడిగి తెలుసుకున్నారు. ఆయన బుధవారం జంగారెడ్డిగూడెం మండలాన్ని సందర్శించారు. దీనిలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ పాఠశాలకు రివాల్వింగ్ ఫండ్ రూ.63.48 లక్షలు జమైతే రూ.45.90లక్షలు మాత్రమే ఖర్చు చేయడంతో వారి పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హైస్కూలులో నిర్వహిస్తున్న ఫిజికల్ సైన్స్ కాంప్లెక్స్ మీటింగ్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పట్ల ఉండవలసిన మెళకువలను వివరించారు. ఈ సమావేశంలో



బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెంమండలాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డీఈవో శ్యామ్‌సుందర్‌తో మండల విద్యాశాఖాధికారులు బి.రాముడు, జి.రాములు పాల్గొన్నారు.

## తొమ్మిదవ వార్డు నెంబర్ ప్రత్తికాయల శ్రీనివాస్ మృతి



పెనుమంట్ర, సెప్టెంబర్-27, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు పంచాయతి తొమ్మిదవ వార్డ్ నెంబర్ ప్రత్తికాయల శ్రీనివాస్(47) మంగళవారం రాత్రి గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు.జడ్పీటీసీ కర్రి గౌరి సుభాషిణి ,మార్టేరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కర్రి వేణు బాబు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మార్టేరు పంచాయతీ సర్పంచ్ మట్ట కుమారి రాము, సెక్రటరీ కావడి సత్యనారాయణ, పంచాయతీ సిబ్బంది శ్రీనివాస్ కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. జడ్పీటీసీ సుభాషిణి మాట్లాడుతూ పంచ గ్రామాల్లో చురుకుగా పాల్గొనే నాయకుడిని కోల్పోవడం వైకాపాకు తిరనిలోటు అన్నారు. శ్రీనివాస్ కు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇంత చిన్న వయసులో మృతి చెందటం విషాదకరం అని ఆమె అన్నారు.శ్రీనివాస్ కుటుంబాన్ని పలువురు నాయకులు బుధవారం పరామర్శించారు.

## ఆర్థిక సంఘం నిధులు దారి మళ్ళింపుపై విచారణ



బుట్టాయగూడెం - ప్రభాతవార్త : బుట్టాయగూడెం పంచాయతీలో ఆర్థిక సంఘం నిధులు దారి మళ్ళింపుపై గ్రామ సర్పంచ్ తెల్లం వెంకాయమ్మను పంచాయతీ రాజ్ డిప్యూటీ కార్యదర్శి విజయ్‌కుమార్ బృందం బుధవారం విచారించింది.సుమారు రూ.42లక్షలు విద్యుత్ ఛార్జీల పేరిట నిధులు మళ్ళించినట్లు పేర్కొన్నారు. పెదవేగి మండలం భోగాపురం సర్పంచ్‌ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ డిప్యూటీ సెక్రటరీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆర్థిక సంఘం నిధులు మొత్తం విద్యుత్ ఛార్జీ బకాయిలు పేరిట దారి మళ్ళింపు సరికాదని, విచారణ నివేదిక కేంద్రప్రభుత్వానికి అందజేసి, గ్రామ పంచాయతీలకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో శ్రీనివాస్, పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పాలడుగుల లక్ష్మణరావు, జంగారెడ్డిగూడెం మండలం చక్రదేవరపల్లి గ్రామ సర్పంచ్ సాయిల సత్యనారాయణ, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## వినాయకుని మండపం వద్ద ముగ్గుల పోటీలు



తణుకు - (అత్తిలి -ప్రభాత వార్త ): తణుకు పట్టణంలోని 1వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనిలో గల్లీ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక స్వామి వారి గణపతి నవరాత్రి మహోత్సవాలు 5 వ వార్షికోవైసవం ఘనంగా నిర్వహిస్తున్నారు .ఇందులో భాగంగా గణేశు ని మండపం వద్ద మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు .ఈముగ్గులు పోటీల్లో మహిళలు , విద్యార్థినిలు వందమంది ఉత్సాహంగా పాల్గొని వారిలోని ప్రావీణ్యంతో అందమైన రంగవల్లికలు తీర్చి దిద్దారు. గల్లీ బాయ్స్ యూత్ కమిటీ సభ్యుల్లోని మహిళా సభ్యురాలు కొండేటి విజయ కుమారి ఈ పోటీలను పర్యవేక్షించారు . పోటీలో పాల్గొన్న వారికీ ప్రధమ ,ద్వితీయ ,తృతీయ బహుమతులు పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు.

## తణుకు లో యూటీఎఫ్ స్వర్ణోత్సవాల జెండా ఆవిష్కరణ



తణుకు - (అత్తిలి -ప్రభాత వార్త ) : తణుకు లో యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు సందర్భంగా రాష్ట్ర కమిటీ కోశాధికారి బి .గోపిమూర్తి, జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు విజయరామరాజు, రామభద్రం, రాజశేఖర్ , మహిళా నాయకులు ఎస్ జయప్రభ . మాణిక్యమ్మ ,జి. రవి, కొడమంచిలి కిరణ్ కుమార్ పాల్గొన్నారు. తణుకు డివిజన్ యుటిఎఫ్ కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి పిల్లి విష్ణుమూర్తి, సీనియర్ నాయకులు టెన్నిసన్ రాజు జెండా ఆవిష్కరణ చేశారు, ఆర్. కర్నెలు, తణుకు డివిజన్ కన్వీనర్ టి జే జయ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

## జంగారెడ్డిగూడెం ప్రభుత్వాసుపత్రికి కాయకల్ప అవార్డు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కార్పొరేట్ ఆసుపత్రుల కన్నా రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తోందని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. బుధవారం స్థానిక ఏరియా ప్రభుత్వాసుపత్రిని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అన్ని వార్డులకు వెళ్ళి రోగులను పరామర్శించారు. ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం జరుగుతున్న భవనాలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి కాయకల్ప అవార్డుకు రికమండ్ చేసి పంపించడం జరిగిందన్నారు. ప్రతీ ఏటా కేంద్రం జాతీయ స్థాయిలో ప్రతీ రాష్ట్రం నుంచి ఒక ఆసుపత్రికి కాయకల్ప అవార్డు అందిస్తుందనాు్ర. జంగారెడ్డిగూడెం ఆసుపత్రిలో వైద్యులు రోగులకు ఎంతో వైద్య సౌకర్యాలు సమకూర్చి వైద్యం చేస్తున్నారని అభినందించారు. ప్రైవేట్ ఆసుపత్రికి ధీటుగా ఇక్కడ అన్ని సౌకర్యాలు ఉండటమే కాకుండా వైద్యులు కూడా అందుబాటులో ఉండటం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈఆసుపత్రి ప్రధానంగా ఏజెన్సీలోని ఐటీడీఏ ప్రాంత ప్రజలను జంగారెడ్డిగూడెం గ్రామీణ ప్రజలకు వైద్య సౌకర్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ ఆసుపత్రి ఆవరణలో ఎంసీహెచ్ బ్లాకు నిర్మాణం, పోస్టు మార్టం షెడ్డులు నిర్మాణం వేగవంతంగా జరుగుతున్నాయని, ఇవి డిసెంబరు, జనవరి నెలల్లో ప్రారంభమవుతాయన్నారు. రేడియాలజిస్ట్ పోస్టును భర్తీ చేయడం జరిగిందన్నారు. కలెక్టర్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబి కమల, డాక్టర్ వజ్రకిరణ్‌లు స్వాగతం పలికారు. గిరిజన ప్రాంతంలోని గర్భిణీ స్త్రీలకు సక్రమంగా ప్రసవం కావడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గర్భిణీ స్త్రీలలో హైరిస్క్, లో-రిస్క్ గర్భిణీలకు గుర్తించి వారిని ముందుగానే ఇక్కడ ఆసుపత్రిలో ప్రత్యేక సౌకర్యాలు కల్పించి వారికి వైద్య సహాయం అందించడంతో పాటు సక్రమంగా ప్రసవాలు జరగడానికి, తల్లీపిల్లలు సంరక్షణకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. వీరి కోసం ప్రత్యేక బ్లాకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి జిల్లా కేంద్రాల్లోనే కాకుండా మండల కేంద్రాల్లో కూడా జగనన్న గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయమని ఆదేశించడంతో ఈ రోజు జంగారెడ్డిగూడెం మండలానికి వచ్చి అర్జీలు స్వీకరించామని తెలిపారు.

## జంగారెడ్డిగూడెం మండలంలో రిలే నిరాహార దీక్షలు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : చంద్రబాబు నాయుడుతో మేము సైతం అంటూ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ ఆధ్వర్యంలో గుర్వాయిగూడెంలో బుధవారం రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. శిబిరంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. శిబిరాన్ని సందర్శించిన వారిలో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, జనసేన నియోజకవర్గ కన్వీనర్ మేకా ఈశ్వరయ్య నియోజకవర్గ టీడీపీ ఆశావహులు బొమ్మాజీ అనిల్, సొంగా రోషన్‌కుమార్; ఆకుమర్తి రామారావులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండించారు. సైకో సీఎం జగన్ పాలనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. పలువురు టీడీపీ నాయకులు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

### పిడుగుపాటుకు గురైన. జోష్నాను పరామర్శించిన లీడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్



చింతలపూడి ప్రభాతవార్త సెప్టెంబర్ 27.....లింగపాలెం మండలం తొమ్మండ్రు గూడెం లో పిడుగుపాటుకు గురై రెప్ప పాటులో ప్రాణాలతో బయటపడిన సొంగా జ్యోత్స్న ను చింతలపూడి హాస్పటల్ లో పరామర్శించిన లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ గారు. జ్యోత్స్న మాటల్లో నిన్న జరిగిన సంఘటన తన కళ్ల ముందే చనిపోయిన వారివురు తన కళ్ల ముందే జరిగిందని, తాను చెప్పులతో ఉండడం వలన ప్రాణాలతో బయటపడగలిగిందని సందీప్ గారికి వివరించడం జరిగింది.

## ఎలుకల నిర్మూలనా పథకం ప్రారంభించిన వైస్ ఎంపిపి.



అత్తిలి - సెప్టెంబర్ 27( ప్రభాత వార్త ) రైతులందరూ సామూహికంగా ఎలుకల నిర్మూలనా కార్యక్రమం చేపట్టినప్పుడే ప్రయోజనం ఉంటుందని మండల ఉపాధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి మండలం ఈడూరు గ్రామ రైతు భరోసా కేంద్రం వద్ద సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం ను మండల ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ నమోదు చేయించుకోండి

అత్తిలి -సెప్టెంబర్ 27( ప్రభాత వార్త ):మండలంలోని రైతులందరూ ఇ క్రాప్ నమోదు చేయించుకుని ఇ కెవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి టి కే రాజేష్ కోరారు. ఇ కెవైసి సెప్టెంబరు 30 లో గా చేయుకోనట్లైతే ధాన్యం కొనుగోలు, పంటల భీమా , పంట నష్ట పరిహారం , రైతు భరోసా, పి యం కిసాన్ ఇతర వ్యవసాయ సంబంధమైన పథకాలు వర్తించవని తెలిపారు. రైతులకు ఏ గ్రామంలో పోలాలు ఉన్నాయో ఆ గ్రామ రైతు భరోసా కేంద్రంలో ఈ కెవైసినమోదు చేయించుకోవాలని కోరారు.

## ఏపీ ఆర్టీసీ బహుజన ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాకు మద్దతు జిల్లా బీఎస్పీ కన్వనర్ వెన్నపు సుధాకర్



పెరవలి మండలం ప్రభాత వార్త : తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం పెరవలి లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తణుకు ఆర్టీసీ డిఎం పిఎస్విఎస్ సత్యనారాయణ మూర్తి ఆర్టీసీ కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న నియంతత్వవైఖరికి నిరసనగా అక్టోబర్ ఆరున తలపెట్టిన బహుజన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తణుకు డిపో దగ్గర ధర్నా కార్యక్రమానికి బీఎస్పీ మద్దతు తెలియజేస్తుందని డిపో మేనేజర్ కార్మికుల పట్ల అణచివేత ధోరణి వ్యవహరిస్తున్న నేపథ్యంలో 55 సంవత్సరాలు దాటిన వారికి ఆర్టీసీ నిబంధన ప్రకారం ఎనిమిది గంటలు డ్యూటీలు వెయ్యాల్సి ఉండగా 12 గంటలు డ్యూటీ వేసి కార్మికులను వేధిస్తూ ఆర్టీసీ రూల్స్ వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని డి ఎం చేస్తున్న అన్యాయంపై ప్రశ్నిస్తున్నందుకు ఇద్దరు కార్మికులకు ఐదు లక్షలు మరొకరికి 11 లక్షలు ఇంక్రిమెంట్లు కట్ చేసి ఇబ్బందులకు గురిచేస్తునందున బీఎస్పీ ధర్నా కార్యక్రమానికి పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్లు బిఎస్పి పార్టీ కన్వీనర్ వెన్నపు సుధాకర్ తెలియజేశారు. ఈ మద్దతు కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ఏలూరు అశోక్ కుమార్ ,నల్లి రమేష్ సి రా రాజు ,మర్రి మహాలక్ష్మణుడు, బద్ధ జాను ,బత్తిన ఆశీర్వాదం, జాషువా ,తదితరులు పాల్గొన్నారు

## ముక్కామల గ్రామం చెందిన ప్రకృతి వ్యవసాయ రైతుకు సన్మానం





పెరవలి మండలం ప్రభాత వార్త : తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం సి టి ఆర్ ఐ లో (సిటిఆర్ఐ)సెంట్రల్ టొబాకో రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయం శాఖతో ఒప్పందం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెరవలి మండలం ముక్కామల గ్రామానికి చెందిన కాశీ విశ్వనాథం రైతుకు ఉత్తమ సేంద్రియ వనరుల కేంద్రానికి ఉత్తమ బహుమానంగా మెమొంతాని ఇచ్చి సిరి సత్కారాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో సి టి ఆర్ ఐ డైరెక్టర్ శేషు మాధవ్, APCNF జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బీ తాతారావు సమక్షంలో సత్కరించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి విస్తరిస్తూ ప్రతి రైతుకు చేరే విధంగా వనరులను సరఫరా చేయాలని వీటి ద్వారా రైతులకు సేంద్రియ వ్యవసాయాన్ని మరియు సేంద్రియ పద్ధతులపై మరింత అవగాహన పెరిగించుకోవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విశ్వనాథం మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయాన్ని విశ్రయించడంలో నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మహమ్మద్ వల్లి జిల్లా Jr ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ రామకృష్ణ, అసోసియేట్ వెంకట గౌతమ్ సిబ్బంది వారి పాల్గొన్నారు.

## తణుకులో కొనసాగుతున్న టీడీపీ నిరసన దీక్షలు



తణుకు -.( అత్తిలి - ప్రభాత వార్త ) :స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు ను అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్ కు రిమాండ్ తరలించడాన్ని నిరసిస్తూ తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ నాయకత్వంలో నియోజకవర్గ తెలుగు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు 15వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రాధాకృష్ణ వారికి కండువా కప్పి దీక్షను ప్రారంభించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా తణుకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. తప్పుడు కేసులతో ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడు ని ఇబ్బందులు పెడుతున్నారని జగన్మోహన్ రెడ్డి చెవులు రింగుమనేలా పళ్లాలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు ని,నారా లోకేష్ ని ,అదేవిధంగా పవన్ కళ్యాణ్ ని ముగ్గురిని కేసుల్లో ఇరికించి అక్రమంగా జైల్లో పెట్టి ఎన్నికలకు వెళ్లాలనే దురాలోచనతో ముందుకు వెళ్తున్నాడని అన్నారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు రావడం ఖాయమని అన్నారు. చంద్రబాబు నాయుడు త్వరలోనే బయటకు వస్తారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల మధ్యకు వచ్చి తెలుగుదేశం పార్టీ ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ సేవలు అందించడానికి పునరంకితమవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పాలి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దొమ్మేటి వెంకట సుధాకర్, నరసాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ,క్లస్టర్ ఇంచార్జ్ అడ్డాడ శ్రీనివాసరాజు, కట్టా సూర్యారావు, ఆలపాటి కాశీ, వల్లభనేని వీరాస్వామి, బూరుగుపల్లి ఆనంద రమేష్, పాల నాగేశ్వరరావు, ఆత్మకూరి శివరామకృష్ణ, ఆలపాటి ఫణి, చుండ్రు రఘురాం, మన్నెం వంశీ, రెడ్డి కేశవ, వంక నాని, పితాని కార్తిక్, సిరిగిశెట్టి వెంకటేసులు పాల్గొన్నారు

## మేరీ మిట్టీ మేరీ దేశ్ కార్యక్రమం.



తణుకు -సెప్టెంబర్ 27:ఆజాదికా అమృత్ మహోత్సవ ఉత్సవాలలో భాగంగా, మేరీ మిట్టీ మేరీ దేశ్ కార్యక్రమం క్రింద తణుకు వెంకట్రాయపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రభాతభేరి నిర్వహించారు. దేశనాయకుల ఫోటోలు, అమృత కలశాలతో గ్రామంలోని వీధులలో ర్యాలీ నిర్వహించారు. మేరీ మిట్టీ మేరీ దేశ్ కార్యక్రమ ఆవశ్యకతను ప్రధానోపాధ్యాయుడు పెదపాటి గోపాలకృష్ణ ప్రసాద్ గ్రామస్థులకు వివరించారు. విద్యార్థులు జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, నా మట్టి నా దేశం, ఇంక్విలాబ్ జిందాబాద్ మొదలైన నినాదాలు ఆకట్టు కున్నాయి. అనంతరం విద్యార్థులచే పంచ ప్రాణ్ ప్రతిజ్ఞ చేయించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చేసి, స్వావలంబనగా మార్చండి. తదితర అంశాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమ్మాజీ, విద్యార్థులు పాల్గొన్నారు

## నూజివీడును విద్యావాడగా అభివృద్ధి చేస్తున్న ప్రతాప్.



ఆగిరిపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పలు జిల్లాలు పోటీ పడగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో 100 ఎకరాలలో నూజివీడుకు ట్రిపుల్ ఐటీ నీ ప్రతాప్ నాయన ఏర్పాటు చేశారు. నేడు రెండు సంవత్సరాలు కృషి ఫలితంగా కేంద్రీయ విశ్వవిద్యాలయం సాధించి నూజివీడుకి ఘన కీర్తిని సాధించిన మన శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు అని ఆగిరిపల్లి మండల నాయకులు బుధవారం తెలిపారు. త్వరలో మరొక సీబీఎస్ఈ పాఠశాల ఏర్పాటు చేయుటకు శాసనసభ్యులు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి చైర్మన్ పల్లగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, పావనజ్యోతి, ఎంపీపీ అనూష, జడ్పిటిసి వీరబాబు ఎంపీటీసీ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన పథకం పరిశీలన



టి. నర్సాపురం, సెప్టెంబర్-27, ప్రభాతవార్త: మండలంలోని బొర్రంపలెం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును జిల్లా విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ పరిశీలించారు. బుధవారం ఉదయం పాఠశాలకు చేరుకుని తొలుత మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగించుకుంటున్న విద్యార్థుల సంఖ్య తదితర వివరాలు ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంటశాలను చేరుకుని అక్కడి వసతులను, వంటకాలను పరిశీలించారు. సిబ్బంది అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులు ఇంటి నుంచి మంచినీటిని తెచ్చుకోవడం గమనించి వాటర్ ప్లాంట్ పని చెయ్యక పోవటానికి కారణాలు సిబ్బందిని అడిగారు. ప్రత్యేక విద్యుత్ సరఫరా కోసం ప్రయత్నిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. భోజన వితరణ జరిగే వరకు అక్కడే ఉండి విధానాన్ని గమనించారు. అనంతరం వినియోగదారుల క్లబ్బు ఏర్పాటుపై శిక్షణ పొందిన అధ్యాపకునితో చర్చించారు. తగిన సూచనలు ఇచ్చారు. ప్రధానోపాధ్యాయుని పిలుపు మేరకు పదవ తరగతి విద్యార్థుల తరగతి గదిని విజయ కృష్ణ సందర్శించారు. ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం తథ్యం అని విద్యార్థులకు ప్రేరణ కలిగించే విధంగా ఆయన ప్రసంగించారు. పలు సూచనలు చేశారు. క్లాస్ రూమ్ లో డిజిటల్ సేవలు పరిశీలించి అదనపు పరిజ్ఞానాన్ని పొందేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని ప్రతి విద్యార్థి సక్రమంగా వినియోగించుకోవాలని విజయకృష్ణ కోరారు.

## వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన మేయర్ దంపతులు



ప్రభాతవార్త-ఏలూరు :ఏలూరు నగరంలోని అర్.అర్ పేట ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు సందర్భంగా బుధవారం నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు స్వామివారికి పట్టు పవిత్రాలు సమర్పించారు. ఈ నెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు జరుగు స్థానిక ఆర్అర్ పేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 22వ వార్షిక పవిత్రోత్సవాలు రెండవ రోజు కార్యక్రమాలకు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు హాజరై స్వామివారికి పట్టు పవిత్రాలు సమర్పించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ తోలేటి శ్రీనివాసరావు, ఈవో నాగం సన్యాసిరావులు తొలుత ఆలయ మర్యాదలతో మేయర్ దంపతులను ఆహ్వానించారు. స్వామివారికి పట్టు పవిత్రాలు సమర్పణ, పూజా కార్యక్రమాలు అనంతరం మేయర్ నూర్జహాన్ దంపతులకు ఆశీర్వచనాలు ఇచ్చి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు, బత్తిన విజయకుమార్, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు మారుతి తదితరులు ఉన్నారు.

# శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి హుండీ ఆదాయం 22.54 లక్షలు

నిడదవోలు సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి దేవస్థానం నందు నిర్వహించిన హుండీ లెక్కింపు ద్వారా రూ.22.54,893 ఆదాయం లభించినట్లు కార్యనిర్వహణాధికారి బల్ల నీలకంఠం ఒక ప్రకటనలో తెలిపారు. 84 రోజులకు గాను ఈ హుండీ లెక్కించినట్లు ఆయన తెలిపారు. రెండు గ్రాముల బంగారం 307 గ్రాములు వెండి లభించినట్లు ఆయన తెలిపారు .అన్నదాన ట్రస్ట్ ద్వారారూ,78,678/-ఆదాయం లభించినట్లు ఆయన తెలిపారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారిగా తాడేపల్లి గూడెం తనిఖీ అధికారి ఏ సృజన్ కుమార్ వ్యవహరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గాజుల రంగారావు ఐనీడి వెంకటకృష్ణ మిద్దె శ్రీను రేలంగి మారుతి శివ భాస్కర్ రావు, వీర వెంకటలక్ష్మి భూనేపల్లి ఉమాదేవి వద్దిరెడ్డి మహాలక్ష్మి నిచ్చెన కోళ్ళ భవాని ప్రధాన అర్చకులు శివకోటి అప్పారావు శర్మ సేవా సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా సామూహిక ఎలుకల నిర్మూలనకు శ్రీకారం : వ్యవసాయ శాఖ జెడి -లక్షా 33 వేల ఎకరాల్లో ఎలుకల నిర్మూలన కార్యక్రమం

**ప్రభాతవార్త–ఏలూరు :** జిల్లాలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై. రామకృష్ణ తెలిపారు. బుధవారం దెందులూరు మండలం సోమవరప్పాడు గ్రామంలో ఎలుకల నిర్మూలనకు జరుగుతున్న మందు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా లక్షా 33 వేల 300 ఎకరాల్లో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టామని రామకృష్ణ తెలిపారు. ఇందుకోసం 532 కేజీల బ్రోమోడయోలిన్ మందును సరఫరా చేశామన్నారు. స్థానికరైతులతో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎలుకల నిర్మూలన చేపట్టి పంట దిగుబడిని పెంచుకోవాలని సూచించారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు ఎలుకలు పాడుచేయడం వల్ల చాలా నష్టం జరుగుతుందన్నారు. ఎలుకల నిర్మూలన కార్యక్రమం మూలంగా రైతులు ఎలుకల బారినుంచి ఎకరాకు సుమారు 10 బస్తాల దిగుబడిని రక్షించుకోవచ్చునన్నారు. రైతులు తమ పొలాల్లో ఉన్న ఎలుకల కన్నాల్లో ఎలుకల మందు పొట్లాలు ఉంచి వాటిని నిర్మూలించాలన్నారు. నిన్న మూసిన ఎలుకల కన్నాల్లో ఈరోజు ఏవైతే తెరుచుకున్నాయో ఆ కన్నాల్లో ఆ ఎలుకల మందు పొట్లాలు ఉంచాలన్నారు. ఎలుకల మందుల తయారీకి నూకలు, నూనె, బ్రోమోడయోలిన్ ఎలుకల మందు కలిపి ఇవ్వడం జరుగుతుందన్నారు. వాటిని జాగ్రత్తగా ఎలుకల కన్నాల్లో ఉంచాలన్నారు. వీరి వెంట వ్యవసాయశాఖ కమీషనరేట్ డిడిఏ జి.సునీత, ఏరువాక డాట్ సెంటర్ కో–ఆర్డినేటర్ టి. సుజాత, వ్యవసాయశాస్త్రవేత్త ఫణి కుమార్, డిప్యూటీ డైరెక్టర్ వై.సుబ్బారావు, ఏఓ జి.రమేష్, వ్యవసాయశాఖ సహాయకులు, రైతులు ఉన్నారు.



# జగనన్న సురక్ష ద్వారా ఇంటింటా వైద్య పరీక్షలు

నిడదవోలు సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిడదవోలు పట్టణంలో జయప్రదం చేసేందుకు ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు ఆదేశాల మేరకు ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహిస్తూ పదవ సచివాలయం రాయపేట గాంధీ నగర్ లో మున్సిపల్ కమిషనర్ కె.వి పద్మావతి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ కె.వి పద్మావతి మాట్లాడుతూ వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఆశ వర్కర్లు వాలంటీర్లు పాల్గొన్నారు.



## ఎలుకల నివారణ మందు పంపిణీ



నిడమర్రు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త : మండలంలోని అడవికొలను పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం మండల వ్యవసాయాధికారిణి గీతాదేవి ఆధ్వర్యంలో ఎలుకల నివారణ మందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ సామూహికంగా ఎలుక బొరియల్లో బ్రోమోడయోలిన్ మందును ఉంచినట్లయితే ఎలుకలను నివారించవచ్చున్నారు. ప్రతీ ఒక్కర రైతు పయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిమ్మల బుజ్జి, నిమ్మల నరేష్, రైతులు, ఏఈవో జ్యోతి, వీఏఏ హనుమంతు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాళ్లకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి 80 రోజులకు హుండీ ఆదాయం15,80,107

కాళ్ల, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త) : మండలంలోని కాళ్లకూరు శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవాలయం హుండీ ఆదాయం రూ.15,80,107లు వ చ్చినట్లు దేవాలయ కార్య నిర్వహణాధికారి అరుణ్ కుమార్, దేవస్థానం చైర్మన్ దండు వెంకట కృష్ణంరాజులు తెలిపారు. భీమవరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కార్య నిర్వహణాదికారి కృష్ణంరాజు పర్యవేక్షణలో ఈ హుండీ ఆదాయం లెక్కించడం జరిగిందన్నారు. దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు మహిళా మండలి సభ్యురాల్లు, ఏలూరుపాడు జ్ఞానానంద కాలేజీ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ దండు వెంకట కృష్ణంరాజు (డి.వి) మాట్లాడుతూ 80 రోజులకు రూ .15,89,107లు ఆదాయం వచ్చిందన్నారు. లెక్కింపు కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## పిడుగుపాటుకు గురైన మహిళల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం

లింగపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 27.: మృతుల కుటుంబాలకు 4 లక్షల రూపాయలు చొప్పున నష్ట పరిహారం అందిస్తాం: ఇంచార్జి సబ్ కలెక్టర్ జి.వి.వి. సత్యనారాయణ . లింగపాలెం మండలం పాశ్యానగరంలో మంగళవారం పిడుగుపాటుకు గురైన మహిళల కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని నూజివీడు ఇంచార్జి సబ్ కలెక్టర్ జి.వి.వి. సత్యనారాయణ చెప్పారు. లింగపాలెం మండలంలో మంగళవారం పిడుగుపాటుకు గురైన కుటుంబాలను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు బుధవారం ఇంచార్జి సబ్ కలెక్టర్ సత్యనారాయణ పరామర్శించారు. తీవ్ర గాయాలపాలై చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సొంగా జ్యోత్స్న ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రికి వెళ్లి ఆయన పరిశీలించారు. జ్యోత్స్న ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వైద్యులను సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. జ్యోత్స్న కు మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి అధికారులను సత్యనారాయణ ఆదేశించారు. పిడుగుపాటుకు గురై మరణించిన లింగపాలెం మండలం పాశ్యానగరంనకు చెందిన సొంగా దేవమాత,మనిషా మృతదేహాలకు చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న శవ పంచనామా ను పరిశీలించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వ జి.ఓ., 15 ప్రకారం 4 లక్షల రూపాయలు చొప్పున నష్ట పరిహారం అందించడం జరుగుందని, శవ పంచనామ నివేదిక అందిన వెంటనే ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. అంతేకాక ఆ కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్నివిధాలా ఆదుకుంటామని సత్యనారాయణ తెలియజేసారు. ఇంచార్జి సబ్ కలెక్టర్ వెంట తహసీల్దార్ మురళీకృష్ణ, ఉన్నారు.



## కౌలు రైతులను ఆదుకోవాలి



నిడమర్రు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త : వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టాలనే ఉద్దేశ్యంతో జీవో నెం.660 ఇచ్చింని, ఆ జీవో రద్దు చేసి, నష్టపోయిన రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి కోనా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో నిడమర్రు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కౌలు, రైతులందరికీ కులాలతో ప్రమేయం లేకుండా గుర్తింపు కార్డులివ్వాలన్నారు. ధాన్యం కొనుగోలు సమస్యను పరిశీలించి నాణ్యమైన గోనె సంచులు ఇవ్వాలని, పంటల బీమా పథకానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం నిడమర్రు తహసీల్దార్ సాయిరాజ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలగలేటి మోహన్, కానూరు రాజు, నేతి దొరబాబు, దుత్తాడ వెంకన్న, మిండి బాపిరాజు, మురపాకి నరసింహమూర్తి, దండుపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నేత సుధాకర్ మృతి ఉద్యోగ సంఘాలకు తీరని లోటు : ఏపిజేఏసీ చైర్మన్ బొప్పరాజు

ప్రభాతవార్త–ఏలూరు : నిరంతరం ఉద్యోగుల సేవకే జీవితాన్ని అంకితం చేసి ఉద్యమంలోనే అర్ధాంతరంగా అశువులు బాసిన ఉద్యమ కెరటం తోట సుధాకర్ ప్రసాద్ మృతి ఉద్యోగ సంఘాలకు తీరనిలోటని ఏపిజేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ మరియు రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు కొనియాడారు. బుధవారం ఏలూరులోని ఫైర్ స్టేషన్ సెంటర్లో గల రెవెన్యూ భవన్లో జిల్లా జేఏసీ చైర్మన్ జే రమేష్ కుమార్ ఆధ్వర్యంలో సుధాకర్ ప్రసాద్ 22వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిజేఏసీ అమరావతి స్టేట్ జనరల్ సెక్రెటరీ పి.దామోదర్, ఏపిజేఏసీ అమరావతి జిల్లా జనరల్ సెక్రెటరి రాంబాబు, రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎ.ప్రమోద్ కుమార్, ఏపిజేఏసీ అమరావతి జిల్లా కార్యవర్గ సభ్యులు, రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరై నివాళు లర్పించారు. సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రోజు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ లు లబ్ది పొందుచున్న జిఒలు మరియు రాయతీలు అన్ని కూడా అప్పటిలో తోట సుధాకర్ సాదించిన శ్రమ ఫలితమే అని కొనియాడారు. జిల్లా చైర్మన్ కే. రమేష్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలు పటిష్టతకు, భవనాల నిర్మాణానికి, అసోసియేషన్ భవనాలు ఏర్పాటుకు, కల్యాణ మండపాల నిర్మాణానికి తోట సుధాకర్ ప్రసాద్ కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కో– చైర్మన్లు వర్మ, వీరబాబు, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వేణు, గ్రామా వార్డ్ సచివాలయాల రాష్ట్ర నాయకురాలు జ్యోతి, ఏపీజెఎసి అమరావతి మహిళా జిల్లా చైర్మన్ సుందరి, మరియు వివిధ జిల్లా నాయకులు,



## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

లింగపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 27...రోగ్య విస్తరణ అధికారి పిలుపునిచ్చారు బుధవారం మండలంలోని ముడిచెర్ల గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను ఆయన పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఎం ఎల్ హెచ్ పి లు ఇంటింటికి తిరిగి వారి యొక్క ఆరోగ్య సమాచారాన్ని సేకరించి అందుబాటులో ఉన్న ఏడు రకాల వైద్య పరీక్షలను నిర్వహించి నివేదిక రూపొందిస్తారని తదుపరి వైద్య సేవ లు నిర్ణీత తేదీలో నిర్వహించే వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్లతో పరీక్షించి అందజేస్తారని ఆయన పేర్కొన్నారు ప్రజలు ఈ శిబిరాలను వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు



## రాష్ట్రస్థాయియోగా పోటీలకు ఎంపికైన కేతవరం విద్యార్థిని



టి. నర్సాపురం,సెప్టెంబర్–27, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి యోగా పోటీలకు కేతవరం విద్యార్థిని ఎంపిక స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన ఎస్ సి హెచ్. బి.ఆర్.ఎం ఉన్నత పాఠశాల భీమవరం నందు నిర్వహించిన యోగాసన పోటీలలో బాలికల అండర్–14 విభాగంలో టీ నర్సాపురం మండలం కేతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కసగాని మౌనిక జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ ఎంవి అప్పారావు గారు మరియు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ బి కృష్ణ గారు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల యందు విద్యార్థిని అభినందిస్తూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినికి శిక్షణను ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ జీ రమేష్ గారిని మరియు యోగా ఇన్స్ట్రక్టర్ శ్రీ కె. వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

# 5000 ఎకరాలకు ఎలుకల మందు పంపిణీ: వ్యవసాయ శాఖ అధికారి జయవాసుకి

కాళ్ల, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త) : మండలంలో ఐదువేల ఎకరాలకు ఎలుకల మందు పంపిణీ చేయడం జరిగిందని వ్యవసాయ శాఖాధికారిని జయ వాసుకి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలుకల నివారణమందు పెట్టుకునే ముందు వరి పొలం గట్లపై ఎలుకల బొరియలు పూడ్చడం జరిగిందన్నారు. ఆ బొరియలు మరుసటిరోజు పరిశీలించి నట్లయితే బొరియలు తెరుసుకుంటే ఆ బొరియల్లో నూనె, నూకలు కలిపిన బ్రోమోడైలిన్ మందు పొట్లాన్ని ఉంచాలన్నారు. మండలంలోని కాళ్ళ, కాళ్ళకూరు , కోపల్లె వ్యవసాయ సహకార సంఘాల వారు నూకలు సరఫరా చేయడం జరిగిందన్నారు. మండలంలోని 16 రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఈ పంపిణీ జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో జడ్పిటిసి పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఎంపిపి పెన్మత్సా శిరీష విశ్వనాథరాజు, ఆయా సొసైటీల అధ్యక్షులు వైసిపి నాయకులు, కార్యకర్తల, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఆర్.బి.కె. సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా వినాయకుడు గ్రామోత్సవం

పెనుమంట్ర, సెప్టెంబర్–27, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం మార్టేరు–పాలకొల్లు రోడ్డు నందు గల జెడ్ వంతెన వద్ద శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నవరాత్రులను ఘనంగా జరిగాయి. ఉదయం స్వామివారి ఉత్సవ విగ్రహంతో గొప్ప ఊరేగింపు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ ఊరేగింపు భాజా భజంత్రీలు, సన్నాయి వాయిద్యాలు తో గొప్ప బాణాసంచాతో సాగింది. స్వామివారి గ్రామోత్సవంలో పెద్ద ఎత్తున మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. తదనంతరం మధ్యాహ్నం నుండి స్వామివారి ఆలయం వద్ద అఖండ అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులందరికీ ఆలయ కమిటీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలతో తులతూగుతూ ఉండాలని ఆలయ కమిటీ కోరుకుంది. భక్తులందరికీ వారి వారి కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరగాలని మరియు ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకోవడం జరిగింది.



# తాత్కాలిక పద్ధతిపై ఉమ్మడి పశ్చిమ లో సెకండ్ ఎస్ జేఎం పోస్టులు భర్తీ : జిల్లా జడ్జి వెల్లడి

**ప్రభాతవార్త–ఏలూరు :** జిల్లాలోని ఏలూరు, తాడేపల్లిగూడెం, నర్సాపురం, పాలకొల్లు, కొవ్వూరులలో ఖాళీగా ఉన్న సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పోస్టులను తాత్కాలిక పద్ధతిపై భర్తీకి ప్యానెల్‌లో తమ పేర్లను చేర్చడం కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా జడ్జి సి. పురుషోత్తం కుమార్ తెలిపారు. జిల్లాలో సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పోస్టులు 6 ఖాళీలు ఉన్నాయని, వీటి భర్తీకి అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్దేశించిన దరఖాస్తు ఫారంలో, అర్హతల ధ్రువీకరణ పత్రాలు నకళ్ళు అట్టెస్ట్ చేసినవి, ఫోటోలు మూడు ప్రతులతో జిల్లా జడ్జి, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు కార్యాలయానికి అక్టోబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా అందేలా పంపాలన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.30 వేల రూపాయలు గౌరవ వేతనంగా చెల్లించబడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ హయ్యర్ జ్యుడిషియల్ లేదా, స్టేట్ జ్యుడిషియల్ రిటైర్ అయినవారు లేదా రాజీనామా చేసినవారు, లేదా ఆంధ్రప్రదేశ్ జ్యుడిషియల్ మినిస్టీరియల్ సర్వీసెస్ లో లా డిగ్రీ కలిగి జిల్లా మున్సిఫ్ కోర్ట్ స్థాయిలో హెడ్ క్లర్క్ స్థాయి లేదా అంతకంటే ఎక్కువ లేదా లా డిగ్రీ కలిగి ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ సర్వీసెస్ నందు సెక్షన్ ఆఫీసర్ లేదా ఆపై స్థాయి లేదా 45 సంవత్సరాల వయస్సు దాటి బార్ అసోసియేషన్ లో కనీసం 5 సంవత్సరాల ప్రాక్టీస్ కలిగినవారు, లేదా ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించిన క్రిమినల్ జ్యుడీషియల్ టెస్ట్ (భారత శిక్షాస్మృతి మరియు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్లో కూడిన పూర్తి పరీక్ష)లో ఉత్తీర్ణత సాధించిన మరియు తన పదవీ కాలంలో కనీసం మూడు సంవత్సరాలు మెజిస్టీరియల్ అధికారాలను వినియోగించిన ఎవరైనా రిటైర్డ్ గెజిటెడ్ అధికారి న్యాయ డిగ్రీని కలిగిన వారు అర్హులన్నారు. నోటిఫికేషన్ తేదీ నాటికి 65 సంవత్సరాలు పూర్తి చేయడానికి కనీసం ఒక సంవత్సరం ఉన్నవారు మాత్రమే అర్హులు, తగిన రిటైర్డ్ జ్యుడీషియల్ అధికారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. క్లాజ్ %అజ% కింద తన దరఖాస్తును సమర్పించాలనుకునే దరఖాస్తుదారు, స్టేట్ బార్ జారీ చేసిన ప్రాక్టీస్ సస్పెన్షన్ యొక్క మరొక సర్టిఫికేట్తో పాటు అతను బార్లో ఐదేళ్ల కంటే తక్కువ కాకుండా ప్రాక్టీస్ చేసినట్లు సమర్ధ అధికారి నుండి ధృవీకరణ పత్రాన్ని జతచేయాలని, దరఖాస్తుదారు రెవెన్యూ డిపార్ట్మెంట్లో రిటైర్డ్ ఆఫీసర్ అయినట్లయితే, అతను గెజిటెడ్ కేడర్లో తన సర్వీస్ పదవీకాలంలో మూడు సంవత్సరాలకు తక్కువ కాకుండా మెజిస్ట్రియల్ అధికారాలను వినియోగించినట్లు సమర్ధ అధికారి ద్వారా జారీ చేయబడిన సర్టిఫికేట్ జతచేయాలన్నారు. నోటిఫికేషన్ ను ఏలూరులోని జిల్లా కోర్ట్ కార్యాలయంలోనూ, జిల్లాలోని అన్ని కోర్టులలోని నోటీసు బోర్డులలోను మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయం, భీమవరం, ఏలూరు కార్యాలయాలు, జిల్లాలోని అన్ని బార్ అసోసియేషన్ లలోని నోటీసు బోర్డులలో అభ్యర్థుల సౌకర్యార్థం ప్రదర్శించాలని ఆదేశించడం జరిగిందని, అభ్యర్థులు గమనించాలని జిల్లా జడ్జ్ సి.పురుషోత్తం కుమార్ తెలియజేసారు.

# ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

గణపవరం ప్రభాతవార్త సెప్టెంబర్ 27: గణపవరం పంచాయతీ పరిధిలో గొల్లలదిబ్బ ఆవు బొమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడు విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు కూసంపూడి సురేంద్ర కుమార్ రాజు బుధవారం తెలిపారు. రెండోవ వర్షికోత్సవం పురస్కరించుకుని వినాయక చవితిని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాట్ల సత్తిబాబు, డీ.వీ . రమణ రాజు,చంపాటి నరసింహ రాజు,నంద్యల రవి కిరణ్ రాజు, నంద్యల సతీష్ రాజు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. శనివారం గుడి వద్ద భారీ అన్న సమారాధన జరుగుతున్నట్లు తెలిపారు.



## సమస్యకు పరిష్కారమే.... “జగనన్నకు చెబుదాం లక్ష్యం

కూడా వెంటనే విచారించి సరైన సమాధానం పంపాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు. జగనన్నకు చెబుదాం” ఈ రోజు 11 అర్జీలు వచ్చాయి. వాటిలో కొన్ని ఇలా ఉన్నాయి వాటిలో కొన్ని ఇలా ఉన్నాయి. నరసాపురం పురపాలక సంఘం 8వ వార్డు నందమూరికాలనీ నివాసి. పులఖండం నరసింహా రావు. నా పంట భూమి 11 సెంట్లు ఉంది. ఆన్లైన్ చేసి పట్టాదారు బుక్ ఇప్పించాలని కోరారు. నరసాపురం పురపాలక సంఘం 25వ వార్డు నివాసి. గంటి సురేంద్ర నాథ్. డ్రైన్లు, రోడ్లు అద్వానంగా ఉన్నాయి. వర్షం వస్తె రాకపోకలు చాలా ఇబ్బందిగా ఉంది. పరిష్కరించాలని కోరారు. నరసాపురం మండలం రుస్తుంబాధ గ్రామ నివాసి.వట్టిప్రోలు సతీష్ .చెత్తా చెదారం, బాత్రూంలో వేస్ట్ వాటరు రోడ్డు మీదకు వదులుతున్నారు. దీనివల్ల పాములు, దోమలు వస్తున్నాయి. డెంగ్యూ జ్వరాలతో బాధపడు పడుచున్నాము. విచారణ చేసి పరిష్కారం చూపగలరు. నరసాపురం పురపాలక సంఘం 6వ వార్డు రైతు బజారు సెంటరు నివాసి. దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు. బొమ్మిడి అప్పారావు, తాళ్ళం త్రిమూర్తి రావు. దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటర్లు నియోజకవర్గానికి 10 చొప్పున పంపిణీ చేశారు. అయితే పాలకొల్లు,తణుకు, ఆచంట నియోజవర్గాలకి పంపిణీ జరగలేదు. అవి కూడా పంపిణీ చేసి, దివ్యాంగులు అందరికీ గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని కోరారు. నరసాపురం మండలం రుస్తుంబాద గ్రామ నివాసి. మామిడిశెట్టి వెంకటేశ్వరరావు. నాకు ఐదేళ్లుగా వృద్ధాప్య పెన్షను ఇస్తున్నారు. జనవరి నుండి నాకు నిలుపుదలు చేశారు. పేదరికాన్ని దృష్టిలో పెట్టుకుని నాకు తిరిగి పెన్షన్ ఇప్పించవలసిందిగా కోరినారు. నరసాపురం మున్సిపాలిటీ 1వ వార్డు శ్రీహరి పేట నివాసి. యస్ ప్రభాకర్. కుళాయి చెరువు దగ్గర స్థలాన్ని ఆక్రమించి, ఇంటి నిర్మాణం చేస్తున్నారు విచారణ చేసి చర్యలు తీసుకోండి. మున్సిపల్ కమిషనరు, మండల తహాశీల్దారు, ఎంపీడీవో కార్యక్రమ ఏర్పాట్లును పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇంచార్చి ఆర్డీవో, జిల్లా రెవిన్యూ అధికారి కె కృష్ణవేణి, డిఎస్పీ కె రవి మనోహర ఆచారి, జిల్లా వివిధ శాఖలు అధికారులు, పురపాలక సంఘం కమిషనరు డా. కె వెంకటేశ్వర రావు, తహాశీల్దారు యస్.యం. ఫాజిల్, యంపిడివో వై.యన్.యస్ ప్రసాద యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉండి తాసిల్దారిగా బాధ్యతలు చేపట్టిన ఏడిద శ్రీనివాస్

ఉండి .సెప్టెంబర్ 27.ప్రభాతవార్త : ఉండి మండల రెవెన్యూ తాసిల్దారిగా ఏడిద శ్రీనివాస్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు .శ్రీనివాసుకు డిప్యూటీ తాసిల్దార్ వీరస్వామి నాయుడు,మండల సర్వేర్ రత్నమాల ,రెవెన్యూ సిబ్బంది సాదర స్వాగతం పలికారు .శ్రీనివాస్ నర్సాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా (ఏ.వో )గా పని చేసేవారు .సాధారణ బదిలీల్లో భాగంగా ఉండి తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు .ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ రైతు సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు .సిబ్బంది సహకారంతో భూ రికార్డులు సక్రమంగా అమలు అయ్యేటట్టు చూస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు ,వీఆర్ఏలు పాల్గొన్నారు .



# అన్నదాతలు ఆరోగ్యదాతలుగా మారాలి ...

పర్యావరణాన్ని కాపాడుకో కలిగినవారవుతామన్నారు. సేంద్రియ పంటల సాగు వలన ప్రజలకు ఆరోగ్యంతో పాటు, ఎరువుల ఖర్చు తగ్గి రైతులకు ఆదాయం చేకూరుతుందని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. రైతుల అనుభవాలు చెప్పాలని జిల్లా కలెక్టరు కోరగా ఇద్దరు రైతులు అభిప్రాయాలు ఇలా ఉన్నాయి. కె.రామారావు రైతు మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమము ద్వారా ఖర్చును తగ్గించుకొని నాణ్యమైన అధిక దిగుబడులు ఎలా పొందాలి, మంచి సాగు పద్ధతులను వ్యవసాయ శాఖ అధికారి తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. యాళ్ళ వెంకట్రావు రైతు మాట్లాడుతూ మాకు ఇంతక ముందు మిత్ర పురుగులకు శత్రు పురుగులకు తేడా తెలిసేది కాదు అని, పొలంబడి ద్వారా పొలంలో పరిశీలించి మిత్ర పురుగులు ఎక్కువగా వుంటే పురుగుమందులు కొట్టనవసరం లేదని తెలుసుకున్నాం అన్నారు. అలాగే ఉడ్చిన 10 రోజుల నుండి పొట్ట తగిలే వరకు ఎటువంటి పురుగుమందులు కొట్టవలసిన అవసరం లేదు అని, పిలకలు తొలగింపు, ఆకుల కత్తిరింపు రైతులతో స్వయంగా చేయించడం అనుభవ పూర్వకంగా తెలిసిందన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, జిల్లా వ్యవ సాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, తహాశీల్దారు పి.లక్ష్మి, యంపిడివో జి. జ్యోతిర్మయి, ఏడిఏ పి మురళీ కృష్ణ, మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏడిఆర్ ప్రభాత లక్ష్మి, మండల వ్యవసాయ శాఖ అధికారి వై. ప్రసాదు, జడ్పీటిసి సభ్యులు దేవరపు సోమలక్ష్మి, సర్పంచి నక్క సురి బంగారయ్య , ఉప సర్పంచ్ నూకపరు సుధాకర్, రైతులు, తదితరులు

# ఆమె కాన్సెప్ట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది..



**పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో పర్యావరణహితం కోరుకుంటోంది నేటి యువత. ఈ ఆలోచనతోనే మట్టి గణపతులకు ప్రాధాన్యమివ్వడం పరిపాటిగా మారిపోయింది. అయితే ఈ మట్టిని కూడా వృథా చేయకూడదనుకున్నారు ముంబయికి చెందిన రింటూ రాథోడ్. అందుకే తినే పదార్థాలైన చాక్లెట్, చిరుధాన్యాలతో రెండడుగుల ఎడిబుల్ వినాయకుడిని తయారుచేశారామె. వృత్తిరీత్యా కేక్ ఆర్టిస్ట్ అయిన ఆమె.** చాక్లెట్‌తో అందమైన కళాకృతుల్ని రూపొందించడంలోనూ దిట్ట. అయితే దీతూ ఇలా ఎడిబుల్ గణపతి ప్రతిమను తయారు చేయడం ఇది తొలిసారి కాదు. గత 13 ఏళ్లుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూన్నారామె. ఏటా 'రింటూస్ చాక్లెట్ గణేశ' పేరుతో వివిధ రకాల డిజైన్లలో గణపతి ప్రతిమల్ని తయారు చేస్తోన్న ఈ బేకర్.. ఈ ఏడాది తాను తయారుచేసిన చాక్లెట్ మిల్లెట్ గణపతి ప్రతిమ ఫొటోల్ని తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఎప్పటిలాగే ఈసారీ ఆమె కాన్సెప్ట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఈ నేపథ్యంలో రింటూ గురించి, ఆమె తయారు చేసిన మిల్లెట్ గణపతి గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు మీకోసం...

గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో పుట్టి పెరిగిన రింటూ కల్యాణి రాథోడ్ ప్రస్తుతం ముంబయిలో స్థిరపడ్డారు. ఆమెకు చిన్నతనం నుంచి కళలపై మక్కువ ఎక్కువ. ఈ ఇష్టంతోనే బరోడాలోని ఎంఎస్ యూనివర్సిటీలో 'ఫ్యాకల్టీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్'లో ఉన్నత విద్యనభ్యసించారు. కమర్షియల్ డిజైనింగ్‌లో డిగ్రీ పూర్తిచేసిన ఆమె.. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్ పట్టా అందుకున్నారు. రింటూ పిజిలో గోల్డ్ మెడలిస్ట్ కూడా.

**టీ పెట్టడమే రాదు !....** చిన్నతనం నుంచి కళలపై మక్కువ ఉన్న రింటూ భరతనాట్యం డ్యాన్సర్‌గా, పెయింటర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే పాకశాస్త్రంలో ముక్కువ పెరిగింది మాత్రం పెళ్లి తర్వాతే అంటున్నారామె.

పెళ్లికి ముందు వరకు నాకు టీ పెట్టడమే రాదు. పెళ్లయ్యాకే వంట నాకు పరిచయమైంది. క్రమంగా నాలో ఉన్న పాకశాస్త్ర ప్రావీణ్యం, కొత్త వంటకాలు చేయడంలో ఆసక్తి.. వంటివన్నీ ఒక్కొక్కటిగా బయటపడ్డాయి. అలా బేకింగ్‌పైనా మక్కువ పెరిగింది. చాక్లెట్‌తో వివిధ కళాకృతులు తయారుచేయడమూ నేర్చుకున్నా.. అంటోన్న రింటూ వినియోగదారుల అభిరుచులకు తగినట్లుగా కస్టమైజ్‌డ్ కేక్స్, సందర్భాన్ని బట్టి త్రీడీ కేక్స్, చాక్లెట్ స్కల్ప్చర్స్ తయారుచేస్తూ ప్రపంచవ్యాప్తి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక ప్రతి వినాయక చవితికి చాక్లెట్, ఇతర పదార్థాలతో ఎడిబుల్ గణపతి ప్రతిమల్ని తయారుచేస్తూ మరింత పావులారిటీ సంపాదించుకున్నారామె. రింటూస్ చాక్లెట్ గణేశా పేరుతో గత 13 ఏళ్లుగా వివిధ ఆకృతుల్లో ఆమె తయారుచేస్తోన్న ఈ ప్రతిమలు, ఆమె కాన్సెప్ట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.



**చాక్లెట్-మిల్లెట్స్‌తో...** వైట్ చాక్లెట్, డార్క్ చాక్లెట్, రోజ్‌మిల్క్, ఖీర్.. ఇలా వివిధ రకాల పదార్థాలతో వేర్వేరు రూపాల్లో గణపతి ప్రతిమల్ని తయారుచేస్తోన్న రింటూ.. గతేడాది పంచముఖ గణపతి విగ్రహంతో ఆకట్టుకున్నారు. ఇక ఈసారి చాక్లెట్-మిల్లెట్స్ తో ఆరోగ్యకరమైన గణపతిని తయారుచేశారామె.

'నా ఆలోచనలన్నీ పర్యావరణహితం కోరుకుంటాయి. ఏటికేడు నేను తయారుచేసే గణపతి విగ్రహాల్లోనూ ఇదే సూత్రం పాటిస్తున్నా. పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఇంట్లోనే సులభంగా నిమజ్జనం చేసుకునేలా ఈ ప్రతిమల్ని రూపొందిస్తున్నా. అలా ఈ ఏడాది తొమ్మిది రకాల చిరుధాన్యాలు, డార్క్, చాక్లెట్, డ్రైఫ్రూట్స్, నట్స్, గింజలు బెల్లం సత్తు, యాలకులు, మొదలైన పదార్థాలతో ఎడిబుల్ చాక్లెట్-మిల్లెట్ గణపతి విగ్రహాన్ని తయారుచేశా. ఇక ఈ విగ్రహం దృఢంగా ఉండడానికి గోంధ్ (ఎడిబుల్ గమ్) వాడాను. భారత ప్రభుత్వం ఈ ఏడాదిని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే ఈ సారి మిల్లెట్ కాన్సెప్ట్‌తో వినాయకుడిని తీర్చిదిద్దాను. ఇక ఇటీవలే న్యాచురోపతి కోర్సు పూర్తిచేసిన నేను.. కాస్త క్రియేటివ్‌గా ఆలోచించి.. వృశ్చికాసనం వేసినట్లుగా ఉన్న ఈ ప్రతిమను రూపొందించాను ఈ ఏడాది గణపతి విగ్రహా ఆర్డర్లన్నీ పూర్తయ్యాకే దీన్ని తయారుచేశా. రెండుడుగుల ఎత్తు, 40 కిలోల బరువున్న ఈ విగ్రహాన్ని తయారు చేయడానికి నాకు 30 గంటల సమయం పట్టింది. ఆరోగ్యం, ఆనందం, పర్యావరణహితం.. వంటివన్నీ ఈ విగ్రహంలో ప్రతిబింబిస్తున్నాయి. అంటోన్న రింటూ ఈ గణపతి ప్రతి ఫొటోల్ని తాజాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారాయి. ప్రతి ఏడాదిలాగే ఈసారీ ఈ విగ్రహాన్ని 11వ రోజు ఈ రోజు పాలతో నిమజ్జనం చేసి.. ఆ మిశ్రమాన్ని పేద చిన్నారులకు ప్రసాదంగా పంచిపెట్టనున్నట్లు చెబుతున్నారామె.

**సమాజ సేవలోనూ...** బేకింగ్, చాక్లెట్‌తో వివిధ కళాకృతులు తయారుచేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రింటూ.. తనలో ఉన్న ఈ నైపుణ్యాల్ని నలుగురికీ పంచుతూ వారికీ బేకింగ్ మెలకువలు నేర్పుతున్నారు. ఈ క్రమంలో వర్క్‌షాప్స్ కూడా నిర్వహిస్తూ చాక్లెట్‌తో గణపతి విగ్రహాల తయారీపై ఔత్సాహికులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. రింటూకు సామాజిక స్పృహ కూడా ఎక్కువే. ఈ క్రమంలోనే వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, నిర్వహించడం.. వంటివి చేస్తుంటారామె. 'ది ఫుడ్ ఆర్మీ' పేరుతో ఓ వేదికను ఏర్పాటుచేసిన ఆమె. పేదలు, ఆకలితో అలమటించే వారికి ఆహారం అందిస్తున్నారు. ఇక వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల బాధితులకు ఆహార పొట్లాలు, తగు నీరు పంపిణీ చేస్తున్నారు. తన డిజైనింగ్ నైపుణ్యాలకు గుర్తింపుగా పలు అవార్డులు రివార్డులు అందుకున్న రింటూ.. ఖాళీ సమయాల్లో ప్రయాణాలు చేయడానికి సాహసోపేతమైన క్రీడల్లో పాల్గొనడానికి ఆసక్తి చూపుతానంటున్నారు. ❑



# మధ్యాహ్నం నిద్ర ఆరోగ్యానికి మంచిది కాదా?

**శరీరానికి నిద్ర చాలా అవసరం. సాధారణంగా మనిషికి కనీసం 7 గంటలు పాటు నిద్ర అవసరం. అయితే మనలో చాలామందికి మధ్యాహ్నం పూట నిద్రపోయే అలవాటు ఉంటుంది. మధ్యాహ్నం భోజనం చేశాక కాసేపయినా కునుకు తీయాలనుకుంటారు. అయితే ఇదంత మంచిది కాదంటున్నారు నిపుణులు. 20 నిమిషాల నుంచి అరగంట వరకు నిద్రపోతే పర్వాలేదుగానీ. గంటల తరబడి నిద్రపోతే తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తాయట.**

కునుకు తీస్తున్నారా? ఇక అంతే సంగతి...

- పగటిపూట తరచుగా నిద్రపోయే వారిలో అధిక బరువు పెరిగే అవకాశం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.
- మధ్యాహ్న ఎక్కువసేపు నిద్రపోయే వారిలో కార్డియోవాస్కులర్ వ్యాధి 34 శాతం పెరిగినట్లు నిపుణులు గుర్తించారు.
- గంటల తరబడి నిద్రపోవడం వల్ల రాత్రినిద్రకు భంగం కలుగుతుందని, దీనివల్ల ఉదయం పూట అలసటగా ఉంటుందట.
- తరచూ మధ్యాహ్నం నిద్రపోవడం వల్ల నిద్రలేమి సమస్య తలెత్తుందని, అది తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని అధ్యయనంలో వెల్లడైంది.
- మరీ ముఖ్యంగా 20 ఏళ్ల పైబడిన వారు మధ్యాహ్నం అస్సలు నిద్రపోకూడదట. ఇది అనారోగ్య సమస్యలకు దారితీస్తుందట.
- మధ్యాహ్నం 90 నిమిషాల కంటే ఎక్కువసేపు నిద్రపోయే వారికి పక్షవాతం వచ్చే ప్రమాదం 25 శాతం ఉంటుందని మెడికల్ జర్నల్ ఆఫ్ అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ నిపుణులు తెలిపారు.
- మధ్యాహ్న నిద్ర వల్ల రాత్రి సమయాల్లో సరిగా నిద్రపోరు, దీనివల్ల రక్తపోటు, గుండె జబ్బులు, ఊబకాయం, డిప్రెషన్ వంటి సమస్యలకు దారితీస్తాయి.

**.. ఏ సమయంలో నిద్రపోతే మంచిది.....**

మధ్యాహ్నం నిద్రపోయేవారిలో చాలామందికి ఏ సమయంలో ఎప్పటినుంచి నిద్రపోతే మంచిది అన్న సందేహం ఉంటుంది. అయితే మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల మధ్యలోనే చిన్న కునుకు తీస్తే మంచిదట. అది కూడా 10 నుంచి గరిష్టంగా 30 నిమిషాల వరకు మధ్యాహ్నం నిద్రపోతే ఆరోగ్యానికి కూడా మంచిదే. ❑

# అందానికి లక్ష్మీ జుంకాలు..






ఆభరణాలంటే ఇష్టం లేని ఆడవారుండరు. ఒంటి మీద నగలెన్ని ఉన్నా ముఖంలో కళ ఉట్టిపడాలంటే ఈ లక్ష్మీ కమ్మలను పెట్టుకుని చూడండి. సాక్షాత్తు అమ్మవారి రూపం పీఠం వేసుకుని కూర్చున్నట్లే అనిపిస్తాయి. ఈ బుట్టలు. బాగున్నాయి కదూ! ఓసారి ప్రయత్నించేయండి.








# పాలకూరతో పొంగనాలు..



కావల్సినవి : పాలకూర-2 కప్పులు (పేస్ట్ చెయ్యాలి), అటుకులు-పావు కప్పు (ఒకసారి కడిగేసుకుని, 2 లేదా 3 నిమిషాల పాటు.. కొద్దిగా మంచినీటిలో నానబెట్టి, గుజ్జులా చేసుకోవాలి). ఉప్మారవ్వ-ముప్పావుకప్పు, బియ్యప్పిండి-పావుకప్పు, మజ్జిగ-పావు కప్పుపైనే, శనగపప్పు-1 టేబుల్ స్పూన్, ఉప్పు, నూనె-సరిపడా.

**తయారీ విధానమిలా...** ముందుగా ఒక బౌల్ తీసుకుని అందులో..పాలకూర గుజ్జు, ఉప్మారవ్వ, బియ్యపిండి, ఉప్పు, నానబెట్టిన అటుకులు గుజ్జు వేసుకుని..కొద్ది కొద్దిగా మజ్జిగ వేసుకుంటూ బాగా కలిపి.. 10 నిమిషాల పాటు పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలో రవ్వ, తగినంత ఉప్పు వేసుకుని.. మజ్జిగతో కాస్త జారుగా చేసుకోవాలి. ఇప్పుడు పొంగనాల పాన్‌లో ప్రతి గుంత లోనూ కొద్ది కొద్దిగా నూనె వేసుకుని.. అందులో రవ్వ మిశ్రమాన్ని వేసుకుని ఇరువైపు లా దోరగా వేయించుకోవాలి. టమోటో సాస్‌తో తింటే ఇవి భలే రుచిగా ఉంటాయి. ❑


# శాపంకాదు, ప్రవర్తనాలోపం



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న** : నాదొక విచిత్ర పరిస్థితి. తెలిసిన విషయాలు కొన్ని గంటలు కూడ దాచుకోలేనిది. ఎంత పెద్ద రహస్యమైనా ఎవరో ఒకరికి చెప్పక పోతే మానసు అల్లకల్లోలమైపోతుంది. శరీరంఅంతా చమటపడుతుంది .గుండె వేగంగా కొట్టుకుంటుంది.కడుపులో నొప్పి ప్రారంభం అవుతుంది. వాంతులు విరేచనాలను ఆపడం ఎంత కష్టమో రహస్యాలు దాచడం నాకు అంత కష్టంగా ఉంది. ఇది అలవాటో లేక ఏదైనా మానసిక రుగ్మతో తెలియడంలేదు.దీనికి నా స్నేహితులు కూడా ఒక కారణం అనిపిస్తుంది. నేను చెప్పకూడదు అని భావించినా వారు ఒత్తిడి చేయడంలేదా అలగిపోవడం వల్ల చెప్పవలసి వస్తోంది. నేను చిన్న పిల్లలను కాదు. బాగాచదువుకుని మంచి ఉద్యోగం చేస్తున్నాను. నా వయస్సు **26** సంవత్సరాలు. విద్య, వివేకం, జ్ఞానం, సంస్కారం ఉన్న నేను ఈ బలహీనతలను జయించలేకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఈ సమస్య నుంచి బయటపడటానికి పలు ప్రయత్నాలు చేస్తున్నాను. రోజు కొద్ది సేపు దేవుని ప్రార్థిస్తున్నాను. క్రమం తప్పకుండా ధ్యానసాధన చేస్తున్నాను. అయినా నన్ను నేను నియంత్రించుకోలేకపోతున్నాను. దీనివల్ల కొన్ని సమస్యలు, కొందరికి నష్టాలు తలెత్తాయి. నా స్నేహితురాలు ఒక అమ్మాయి తన బాయ్‌ఫ్రెండ్‌తో పాటు మరొక అబ్బాయితో సన్నిహితంగా ఉంటుంది. ఇద్దరిని కొద్దిరోజుల పాటు పరిశీలించి ఒకరిని ఎంపిక చేసుకుంటానని చెప్పింది. ఆ విషయం దాచుకోలేక ఇద్దరికి చెప్పేసాను. ఇది పెద్ద గొడవకు దారితీసింది. నా స్నేహితులు అందరూ నన్ను తప్పు పట్టారు. అలాగే ఆఫీసులో ఒకరి విషయాలు ఒకరికి చెప్పడం వల్ల తరచు సమస్యలు వస్తున్నాయి. దీంతో నాతో మాట్లాడాలంటే కొందరు భయపడుతున్నారు. నేను చిన్నప్పుడు విన్నమాటలు నా విషయంలో జరుగుతున్నది అనిపిస్తోంది. కుంతీదేవి కురుక్షేత్ర యుద్ధంలో పాండవులను చంపవద్దని ప్రాధేయపడటానికి తన రహస్య పుత్రుడు అయిన కర్ణుని వద్దకు వెళ్లింది. ఆ సందర్భంలో ఆయన ఆడవారినోటిలో రహస్యాలు దాగవని శాపం పెట్టాడు.రామాయణంలో బట్టలు ఉతికే వారి మాటలు విన్న గూడచారి ఆ విషయం దాచుకోలేక రామునికి చెప్పాడు. దీంతో ప్రజలు అనుమానిస్తున్నందున శ్రీరాముడు సీతాదేవిని అడవులకు పంపారు. ఇలాగే నాకు కూడా ఏదైనా శాపాలు ఎదురయ్యాయో అనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సమస్య నుంచి బయట పడటానికి నాకు సరైన సలహా చెప్పండి.

**- ఒక సోదరి, నెల్లూరు.**



**జవాబు :** అమ్మా మీది శాపంకాదు ప్రవర్తనా లోపం. పూర్వం విజ్ఞానలేమి వల్ల ప్రతివిషయాన్ని పాపం పుణ్యం, శాపం, వరం అనేవారు. అప్పటిల్లో కథలు చెప్పేవారు కూడ గత జన్మ శాపం లేదా పుణ్యం అంటూ వృత్తాంతాలు రాసేవారు. ప్రకృతి సహజంగా జరిగే అంశాలకు, మానసిక ధోరణులు, ప్రవర్తనలకు కర్మ సిద్ధాంతాలు ఆపాదించి చెప్పేవారు. అయితే ఇప్పుడు వివిధ కోణాలలో శాస్త్రీయత విస్తరించింది. మనిషి వ్యక్తిత్వ నిర్మాణం, అలవాట్లు ఆలోచనలు, ప్రవర్తన తదితర అంశాలపై లోతుగా అధ్యయనాలు, పరిశోధనలు జరిగాయి. అలవాట్లు, భయాలు, వ్యసనాలు, ఫోబియాలు మనిషినిఎలా ఆవహిస్తాయో అర్థం చేసుకుంటున్నాము. అలాగే మానసిక రుగ్మతలు తలెత్తడానికి కారణాలు, పరిష్కారమార్గాలు తెలుసుకుంటున్నాము. కొన్ని సందర్భాలలో మాటలకు తగ్గని సమస్యలను మందులతో తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కోణంలో చాలా వరకు సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులు సఫలీకృతులు అవుతున్నారు. అత్యంత సంక్లిష్టమైన రుగ్మతలను పూర్తిగా తగ్గించలేక పోయినా నియంత్రించగలుగుతున్నారు. ఇవన్నీ చదివి మీరు భయపడవలసిన పనిలేదు. మీతోపాటు పాఠకులకు అవగాహనకోసం రాయవలసివచ్చింది. ఇక మీ విషయానికి వస్తే అలవాటుగా ఉన్న అంశం మీ ప్రవర్తనలో భాగమయ్యింది. సహజంగా ప్రతివారికి ఇతరుల విషయం తెలుసుకోవాలన్న ఆసక్తి ఉంటుంది. దీంతో ఇతరుల విషయాలు, సమస్యలు శ్రద్ధగా వింటుంటారు. దానిని మరికొందరితో పంచుకుంటుంటారు. ఈ నేపథ్యంలో ఇలా విషయాలు, తెలుసుకుని, సమాచారం అందించే వారికి ఎక్కువ సమయం కేటాయిస్తుంటారు. దీనితో తమకు తెలిసిన విషయం అందరికంటే ముందుగా చెప్పి, విలువ పెంచుకోవాలని కొందరికి అనిపిస్తుంది. నెమ్మదిగా అలవాటు చేసుకుంటారు. అది ప్రవర్తనలో భాగమవుతుంది. ఇప్పుడు సోషియల్ మీడియా, మీడియా వార్తా పత్రికలు కూడా సమాచారం సేకరించడం, అందించడంలో పోటీ పడుతున్న విషయం తెలిసిందే. రేటింగ్ కోసం విలువలు మరచి సంచనాలు సృష్టించేవారు ఉన్నారు. అలాగే రహస్యాలు లేదా ఇతరుల విషయాలు తెలుసుకుని అందరికి చెప్పడం కొందరికి అలవాటుగా మారుతుంది. రాజకీయాలలో కూడా ఇలాంటి వారు ఎక్కువగా ఉంటారు. మీలో ఈ అలవాటు తప్పన్న భావన కలగడంతో సంఘర్షణ ప్రారంభమయ్యింది. తప్పనితెలిసినా చెప్పకుండా ఉండలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో మానసిక ఆందోళన, ఒత్తిడి తలెత్తి చెమట పట్టడం కడుపునొప్పి రావడం జరుగుతున్నది. కాబట్టి స్వీయనియంత్రణ కోసం ప్రయత్నించండి. ఆలోచన తలెత్తినప్పుడు మనసును మరొక దానిపై మళ్లించేందుకు కృషి చేయండి. ఖాళీగా లేకుండా అభిరుచులపై దృషి పెట్టండి. వీలుకాకపోతే కౌన్సెలింగ్ తీసుకోండి. ❑

వ్యధ

ఆధ్యాత్మికం

# కలయో! వైష్ణవ మాయయో !

**ఒకరోజు షిరిడీ సంస్థానం** అధికారి పాఠక్ గారికి ఉన్నట్లుండి 600 మంది భక్తులు వస్తున్నారని వర్తమానం అందింది. కనీసం రూ.1,200/- కావాలి. ఉన్న డబ్బును అప్పటికే ట్రెజరీలో కట్టేశారు. ఏం చేయాలా అని అంతా ఆలోచిస్తున్నారు. అంతలోనే ఇద్దరు వ్యక్తులు పాఠక్ దగ్గరకు వచ్చి, మాది షిరిడి, ఈ పైకం రేపు వినియోగించండి అని ఇచ్చి గబ గబా వెళ్లిపోయారు. విచారిస్తే, ఆ వ్యక్తులు షిరిడీ వాసులు కానేకారు. సొమ్ము సమయానికి అందింది. మూడవ రోజున ఒక భక్తుడు పాఠక్‌తో సాయి అబ్దుల్ వచ్చి మీకు డబ్బు ఇచ్చినట్లు మూడు రోజుల క్రితం కల వచ్చింది అన్నాడు. మల్కీగ్రామ నివాసి వెంకటరావు. ఒకసారి ఆయన కూతురు ఆపదలో ఉంటే షిరిడీ పోదాము అనుకున్నాడు. కానీ వెళ్లటం కుదరలేదు. సరిగ్గా అప్పుడే ఆయనకు సాయిబాబా ఫొటో, ఊది వచ్చాయి షిరిడీ నుంచి. ఊది పెట్టుకుని సాయిబాబా ఫొటోకు నమస్కారం చేసుకున్నాడు వెంటరావు. ఇక వెంటకరావు కుమార్తెకు అదే సమయంలో బలమైన ప్రేరణ కలిగి, ఫలానా రోజున. ఫలానా సమయంలో సాయిబాబాకు పూజ చేసి, ఆశీస్సులు కోరావా? అని ఉత్తరం రాసింది. సరి చూసుకున్నాడు. అదే సమయంలో ఊది, సాయిబాబా ఫొటో రావటం, తాను ప్రార్థించటం జరిగింది. ఇక వెంకటరావుకు సాయిబాబాపై నమ్మకం ఎక్కువ కాసాగింది. ఒకసారి ఆయనకు ఉండె నొప్పి వచ్చింది. స్పృహతప్పి పడిపోయాడు కూడా. ఆ సమయంలో ఆయనకు సాయినాథుని దర్శనమైంది. సాయిబాబాయే కాదు మరిద్దరు సాయి సేవకులు కూడా కనిపించారు. ఆ ఇద్దరు సాయి సేవకులు వెంకటరావు కాళ్ళు పట్టసాగారు. వెంకటరావు వద్దంటే వద్దని ఆ ఇరువుని వారించసాగాడు. కానీ వారు అంగీకరించలేదు. కొంత సమయం తరువాత ఆ ముగ్గురు అదృశ్యుల యారు. ఆయన 1918 ఈస్టర్ సెలవులకు (సుమారు ఇవి మార్చి చివరలో వస్తాయి) షిరిడీకి వెళ్లి సాయిబాబా దర్శనం చేసుకున్నాడు. అతని ఆశ్చర్యానికి అంతులేదు. కారణం ఆయన కాళ్ళను పట్టిన ఇద్దరు సేవకులు అక్కడ ఉన్నారు. కలయో? వైష్ణవమాయయో! అన్నట్లుంటాయి సాయీశనితో సంఘటనలు.



**- యం.పి.సాయినాథ్**

ఆట



# ఆసీస్ చేతిలో భారత్ చిత్తు!

## రీఎంట్రీలో మ్యాక్సీ మాయ, తేలిపోయిన మిడిలార్డర్

**రాజ్‌కోట్:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో భారత బ్యాటింగ్ విభాగం తేలిపోయింది. రాజ్‌కోట్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఏకంగా 66 పరుగుల తేడాతో టీమిండియా ఓటమిపాలైంది. గాయం నుంచి తిరిగొచ్చి తొలి మ్యాచ్ ఆడుతున్న ఆసీస్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ బ్యాటుతో తేలిపోయినా, బంతితో చెలరేగాడు. ఏకంగా నాలుగు వికెట్లు తీసుకున్నాడు. స్పెషలిస్ట్ ఓపెనర్ లేని టీంలో వాషింగ్టన్ సుందర్‌తో కలిసి రోహితశర్మ ఇన్నింగ్స్ ఆరంభించాడు. అయితే వాషింగ్టన్ పెద్దగా ఆకట్టుకోలేదు. మొత్తం 30 బంతుల్లో కేవలం 18 పరుగులే చేసి మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. రోహిత్ 81 పరుగులతో ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన కోహ్లి కూడా చూడచక్కని షాట్లతో రాణించాడు. రోహిత్‌పై ఒత్తిడి తగ్గించేందుకు తను బౌండరీల కోసం ప్రయత్నించాడు. అయితే మాక్స్‌వెల్ బౌలింగ్‌లో స్ట్రైయిట్ షాట్ ఆడబోయిన రోహిత్ అవుటయ్యాడు. మాక్స్‌వెల్ అందుకున్న షాకింగ్ క్యాచ్‌తో అతను పెవిలియన్ చేరాడు. దీంతో ఇన్నింగ్స్ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విరాట్ కోహ్లిపై పడింది. అప్పటికే భారత్ చేయాల్సిన రన్‌రేట్ పెరిగిపోతోంది. దీంతో ఇన్నింగ్స్ వేగం పెంచేందుకు ప్రయత్నించిన కోహ్లి మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో బౌండరీలకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో మ్యాక్సీ వేసిన బంతిని పుల్ చేయబోగా ఎడ్జ్ తీసుకున్న బంతిని స్టీవ్ స్మిత్ పట్టేశాడు. దీంతో కోహ్లి కూడా అవుటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లలో ఎవరూ కూడా పెద్దగా రాణించలేదు. శ్రేయాస్ అయ్యర్ ఫర్వాలేదనిపించగా కెఎల్‌రాహుల్ పెద్దగా ఆకట్టుకోలేదు. సూర్యకుమార్ యాదవ్ కీలకమైన సమయంలో విఫలమయ్యాడు. చివర్లో రవీంద్రజడేజా పెద్దగా ప్రభావం చూపలేదు. ఇక చివర్లో ఆసీస్ బౌలర్లు పుంజుకోవడంతో భారత బ్యాటర్లు తేలిపోయారు. మ్యాక్స్‌వెల్ ఏకంగా నాలుగు వికెట్లతో చెలరేగాడు. జోష్ హాజిల్‌వుడ్ రెండు వికెట్లు తీయగా, ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, కామెరూన్ గ్రీన్, తన్వీర్ సంఘా తలో వికెట్ తీసుకున్నారు. దీంతో భారత జట్టు 49.4 ఓవర్లలో కేవలం 286 పరుగులే చేయగలిగింది. భారత్‌ను 66 పరుగులతో ఆసీస్ ఓడించింది. అయితే ఇప్పటికే రెండు మ్యాచ్‌లు గెలిచిన భారత్ ఈ సిరీస్‌ను తమ ఖాతాలో వేసుకుంది.

## అఫ్ఘానిస్థాన్ పేసర్ నవీన్ ఉల్ హాక్ సంచలన నిర్ణయం




**కాబూల్:** ఆఫ్ఘనిస్తాన్ పేసర్ నవీన్ ఉల్ హాక్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. 2023 వరల్డ్‌కప్ తర్వాత వన్డే ఫార్మాట్ నుంచి వైదొలుగుతానని తెలిపాడు. గాయాల బారిన పడకుండా కెరీర్‌ను ప్రొలాంగ్ చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇన్‌స్టా వేదికగా వెల్లడించాడు. వన్డేలకు గుడ్‌బై చెప్పినా పొట్టి క్రికెట్‌కు అందుబాటులో ఉంటానని అన్నాడు. 2016లో ఆఫ్ఘనిస్తాన్ తరఫున వన్డేల్లో ఆరంగేట్రం చేసిన నవీన్ 2021లో తన చివరి వన్డే ఆడాడు. కెరీర్‌లో కేవలం 7 వన్డేలు మాత్రమే ఆడిన నవీన్ 24 ఏళ్ల వయసులోనే రిటైర్మెంట్ నిర్ణయం తీసుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. నవీన్ తన వన్డే కెరీర్‌లో 14 వికెట్లు పడగొట్టాడు. అతని అత్యుత్తమ గణాంకాలు 4,42గా ఉన్నాయి. నవీన్ ఐపిఎల్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ ఫ్రాంచైజీ లీగ్‌ల్లో పాల్గొంటున్నాడు. ఐపిఎల్ 2023లో కోహ్లితో గొడవతో నవీన్ ఒక్కసారిగా పాపులర్ అయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్ జట్టులో రషీద్‌ఖాన్ తర్వాత అంతటి పాపులారిటీ ఉన్న నవీన్ ఫ్రాంచైజీ క్రికెట్ కోసం తన అంతర్జాతీయ కెరీర్‌ను వదులుకున్నాడు. ఇదిలా ఉంటే ఆఫ్ఘనిస్తాన్ జట్టు తమ రెండో వరల్డ్‌కప్ ఆడేందుకు నిన్ననే భారత్‌కు వచ్చింది. వార్మప్‌గేమ్ కోసం ఆఫ్ఘన్‌క్రికెటర్లు త్రివేండ్రంలో ల్యాండయ్యారు. తమ తొలి వరల్డ్‌కప్‌లో లీగ్‌స్టేజ్ దాటలేని ఆఫ్ఘన్ టీమ్ ఈసారి అగ్రశ్రేణి జట్లకు షాక్ ఇచ్చి సంచనాలు క్రియేట్ చేయాలని భావిస్తుంది. ఆఫ్ఘన్ జట్టులో నవీన్, రషీద్‌ఖాన్, మొహ్మద్ నబీ, రహ్మానుల్లా గుర్బాజ్, ముజీబ్ ఉర్ రెహ్మాన్ లాంటి స్టార్ క్రికెటర్లు ఉన్నారు.

## ఎవర్ని సెలెక్ట్ చేయాలో మీరు చెప్తారా?

### జర్నలిస్టులపై మండిపడిన బాబర్ ఆజమ్!

**ఇస్లామాబాద్:** భారత్‌లో జరిగే వరల్డ్‌కప్ కోసం అన్ని జట్లు వరుసగా ఇక్కడకు చేరుకుంటున్నాయి. ఈ క్రమంలో పాకిస్తాన్ కూడా భారత్‌కు బయల్దేరింది. దీని కన్నా ముందు మీడియాతో ఆ టీం కెప్టెన్ బాబర్ ఆజమ్ మాట్లాడాడు. ఈ ప్రెస్ మీట్‌లో విలేకరుల ప్రశ్నలకు బాబర్ వెటకారంగా సమాధానాలు చెప్పడం వైరల్ అవుతోంది. ఇటీవలే పాకిస్తాన్ వరల్డ్ కప్ టీంను ఆ దేశ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో యువ పేస్ సంచలనం నసీంషాకు చోటు దక్కలేదు. గాయంతో ఇబ్బంది పడుతున్న అతను వరల్డ్ కప్ మిస్సయ్యాడు. అయితే పాక్ జట్టులో సరైన క్వాలిటీ స్పిన్నర్ లేడని వైస్ కెప్టెన్ షాదాబ్‌ఖాన్, మహ్మద్ నవాజ్, ఉసామా మిర్‌ను స్పిన్ బౌలింగ్ ఆప్షన్లుగా తీసుకున్నారు. ఈ క్రమంలో పాకిస్తాన్ దగ్గర సరైన స్పిన్నర్ లేడని, సెలెక్ట్ చేసిన స్పిన్నర్లు అంత గొప్పగా లేరని విలేకరులు ప్రశ్నించారు. ఈ క్వశ్చన్ ఏ మాత్రం నచ్చని బాబర్ సదరు విలేకరిని ఏకిపారేశాడు. సెలెక్ట్ చేసిన వాళ్లు బాగలేకపోతే ఎవరు మంచి స్పిన్నరో మీరే చెప్పండి అంటూ నిలదీశాడు. ఈ టీంను విలేకరులు తమ పాయింట్ ఆఫ్ వ్యూ నుంచి చూస్తున్నారని, అందుకే వాళ్లు అంత గొప్పగా లేరని అంటున్నారని బాబర్ చెప్పాడు.

# అమ్మాయిలు అదరగొట్టారు

## సింగపూర్‌ను చిత్తు చేసిన భారత్ మహిళల హాకీ టీం!

**హాంగ్‌ఝూ:** చైనా వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు సత్తా చాటారు. 22 ఏళ్ల భారత షూటర్ సిఫ్ట్ కౌర్ సమ్రా వరల్డ్ రికార్డు నమోదు చేసింది. 469.6 స్కోర్‌తో టాప్‌లో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఆ తర్వాత జరిగిన క్రీడల్లో భారత పురుషుల స్కీట్ బృందం కాంస్యం సాధించారు. గుర్జోత్ ఖంగూర,




అంగద్ వీర్‌సింగ్ బజ్వా, అనంత్ జీత్‌సింగ్‌తో కూడిన బృందం కాంస్యం నెగ్గింది. అలాగే 24 ఏళ్ల భారత సెయిలర్ విష్ణు శరవణన్ కూడా పతకంతో మెరిశాడు. పురుషుల డింగీ విభాగంలో తలపడిన అతను కాంస్యంతో ఆకట్టుకున్నాడు. ఇది సెయిలింగ్‌లో భారత్ సాధించిన మూడో పతకం కావడం గమనార్హం. షూటింగ్‌లో 18 యేళ్ల ఇషాసింగ్ చెలరేగింది. టీం ఈవెంట్‌లో కూడా స్వర్ణ పతకంతో మెరిసిన ఆమె 25 మీటర్ల మహిళల ఈవెంట్‌లో సిల్వర్ మెడల్‌సాధించింది. పురుషుల స్కీట్ ఈవెంట్‌లో 24 ఏళ్ల షూటర్ అనంత్‌జీత్‌సింగ్ నారుక సిల్వర్ పతకంతో మెరిశాడు. ఈ ఈవెంట్‌లో 58,60 పాయింట్లు సాధించిన అతను రెండో స్థానంలో నిలిచాడు. ఈ పోటీలో కువైట్‌కు చెందిన 60 ఏళ్ల అబ్దుల్లా అల్ రషీద్ స్వర్ణం సాధించాడు. ఇక భారత మహిళల హాకీ జట్టు తమ ఓపెనింగ్ మ్యాచ్‌లో చెలరేగింది. సింగపూర్‌ను ఏకంగా 13,0తో ఓడించింది. భారత అమ్మాయిల్లో 10 మంది గోల్స్ చేయడం గమనార్హం. పురుషుల టెన్నిస్‌లో భారత నెంబర్ వన్ ప్లేయర్ అయిన సుమిత్ నగాల్‌కు అదృష్టం కలిసి రాలేదు. పురుషుల సింగిల్స్ విభాగంలో క్వార్టర్ ఫైనల్స్ చేరిన అతను తడబడ్డాడు. చైనాకు చెందిన ఝూంగ్ జిజెన్ చేతిలో ఓడిన అతను వెనుతిరిగాడు. అలాగే ఆరుసార్లు ఆసియా ఛాంపియన్‌గా నిలిచిన బాక్సర్ శివ థాపా ఏకంగా 5,0 తేడాతో ఓడి ఇంటి ముఖం పట్టాడు. టేబుల్ టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో సాథియాన్ జ్ఞానశేఖరన్, మనికా బాత్రా జోడీ ముందడుగు వేసింది. థాయ్‌లాండ్ జోడీపై విజయంతో రౌండ్ 16లో7 అడుగుపెట్టింది జంట. ఈ స్పోర్ట్స్ విభాగంలో భారత బృందం అయిదో స్థానంలో నిలిచింది. ఇక భారత వుషూ ప్లేయర్ నారెమ్ రోషిబినా దేవి ఫైనల్ చేరింది. 2018లో కాంస్యం సాధించిన ఆమె ఈ సారి స్వర్ణం కోసం పోటీ పడనుంది. వరుసగా టెన్నిస్ ప్లేయర్లు ఇంటి దారి పడుతున్న సమయంలో డబుల్స్ ప్లేయర్లు రామ్‌కుమార్ రామనాథన్, సాకేత్ మైనేని జోడీ సెమీఫైనల్ చేరింది. దీంతో టెన్నిస్‌లో కూడా భారత్‌కు ఒక పతకం ఖాయమైనట్లే. ఇక ఆసియా గేమ్స్‌లో ఇప్పటి వరకు పాకిస్తాన్ చేతిలో ఓడని భారత పురుషుల స్క్వాష్ బృందం ఈసారి ఓటమిపాలైంది. పూల్ ఎ లో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో పాక్‌చేతిలో 2,1 తేడాతో భారత్ ఓడింది.



## ఆసియా క్రీడల్లో ఈషాసింగ్‌కు స్వర్ణం

### హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ సిఎం కెసిఆర్

**హాంగ్జౌ:** చైనాలోని హాంగ్ ఝూ నగరంలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్ పతకాల జోరు కొనసాగుతోంది. భారత్ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. ఈషాసింగ్, మనుబాకర్, రిథిమ్ సంగ్వాన్‌లతో కూడిన భారత మహిళల జట్టు షూటింగ్‌లో పసిడి ప్రదర్శన కనబరిచింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో భారత మహిళల జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. ఈ జట్టులో తెలంగాణ అమ్మాయి ఈషాసింగ్ కూడా సభ్యురాలు కావడంతో బిఆర్ఎస్ ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది. దీనిపై తెలంగాణ సిఎం కెసిఆర్ స్పందించారు. తెలంగాణ బిడ్డ ఈషాసింగ్ టీం స్వర్ణం సాధించిందంటూ సంతోషం వెలిబుచ్చారు. ఆసియా క్రీడల షూటింగ్ ఈవెంట్లో ఈషాసింగ్ టీమ్ 1759 పాయింట్లతో స్వర్ణం చేజిక్కించుకుందని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అమలు చేస్తున్న పటిష్ట కార్యాచరణే జాతీయ అంతర్జాతీయ వేదికల్లో తెలంగాణ క్రీడాకారులు కనబరుస్తున్న ప్రతిభకు నిదర్శనమని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. తెలంగాణ క్రీడాకారులు రానున్న రోజుల్లో మరెన్నో పతకాలు సాధించడం ద్వారా తెలంగాణ ఖ్యాతిని జగద్విదితం చేయాలని ఆకాంక్షించారు.

# వాణిజ్యం

## ఎయిర్‌బ్యాగ్‌ల కేసుపై మహీంద్రా వివరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** మహీంద్రా అండ్ మహీంద్రా సంస్థ తయారు చేసిన వాహనాల్లో ఎయిర్‌బ్యాగ్‌ల పనితీరులో ఎలాంటి లోపం లేదని కంపెనీ స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతికి మహీంద్రా వాహనం కారణమంటూ నమోదైన కేసుపై సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి ఉపయోగిస్తున్న కారులోని ఎయిర్‌బ్యాగ్‌లలో ఎలాంటి లోపం లేదని స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన డాక్టర్ అపూర్వ్ మిశ్రా గతేడాది జనవరి14న కాన్పూర్ నుంచి లక్నోకు మహీంద్రా ఎస్‌యుపి వాహనంలో ప్రయాణిస్తున్నారు. మార్గమధ్యంలో ఎస్‌యుపి వాహనం రోడ్డు ప్రమాదానికి గురైంది. ప్రమాద సమయంలో అపూర్వ్ సీటు బెల్టు పెట్టుకున్నా, కారులోని ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోలేదని ఆయన తండ్రి ఆరోపించారు. తన కుమారుడికి మృతికి మహీంద్రా సంస్థ చైర్మన్ ఆనంద్ మహీంద్రా సహా మరో 12 మంది కారణమని ఆరోపిస్తూ కోర్టులో అపూర్వ్ తండ్రి కేసు వేశారు. ఈ నేపథ్యంలో మహీంద్రా వాహనాల్లో భద్రతా ప్రమాణాలపై పలువురు సందేహాలు వ్యక్తంచేశారు. దీంతో మహీంద్రా సంస్థ ఈ కేసు గురించి ఒక ప్రకటన విడుదల చేసింది. అలానే ప్రమాద సమయంలో ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకోకపోవడానికి గల కారణాలు వివరించింది.




అపూర్వ్ ఎస్‌యుపిలో ప్రయాణిస్తున్న సమయంలో సీటు బెల్టు పెట్టుకున్నప్పటికీ, ప్రమాద సమయంలో కారు పల్టీలు కొట్టిన కారణంగా ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకోలేదని వెల్లడించింది. కొంతమంది ఆరోపిస్తున్నట్లు తమ వాహనంలో ఎయిర్‌బ్యాగ్‌లు లేవనే వాదనలో వాస్తవం లేదని స్పష్టం చేసింది. ప్రయాణికుల భద్రత విషయంలో తమ సంస్థ ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తుందని వెల్లడించింది. ప్రస్తుతం ఈ కేసు కోర్టు పరిధిలో ఉందని, దర్యాప్తు బృందాలు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపింది. అలాగే బాధితుడిని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నామని ప్రకటనలో పేర్కొంది.

## టెక్ సిఇఒ దారుణ హత్య..

**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** ఫోర్బ్స్ అండర్-30 జాబితాలో స్థానం సంపాదించుకున్న టెక్ కంపెనీ సిఇఒ, 26యేళ్ల పావ లాపెరే దారుణ హత్యకు గురయ్యారు. ఆమె నివసిస్తున్న అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో చనిపోయి ఉండడాన్ని పోలీసులు గుర్తించినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. డేటా క్యూరేటింగ్ కంపెనీ ఎకోమ్యాప్ టెక్నాలజీస్ కో-ఫౌండర్ లాపెరే అమెరికాలోని బాల్టిమోర్ సిటీ కౌంటీలోని ప్రముఖ అపార్ట్‌మెంట్ మౌంటన వెర్నాన్‌లో నివసిస్తున్నారు. అయితే ఆ అపార్ట్‌మెంట్ సర్వీస్ విభాగం నుంచి సమాచారం అందుకున్న బాల్టిమోర్ పోలీస్ డిపార్ట్‌మెంటన (బిపిడి) అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. తలమీద తీవ్రగాయమై మరణించినట్లు పోలీసు



లు గుర్తించారు. అనంతరం ఆమె మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు ప్రారంభించారు. సిఇఒ హత్యలో ప్రమేయం ఉందని అనుమానిస్తున్న జాసన్ డీన్ బిల్లింగ్స్లిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అధికారుల ప్రకారం జాసన్ డీన్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి. హత్య చేస్తాడు. అఘాయిత్యాలకు పాల్పడతాడు. ఇతరులకు హాని కలిగించేలా అతను చేయాల్సినందతా చేస్తాడని' తాత్కాలిక పోలీసు కమిషనర్ రిచర్డ్ వర్లీ తెలిపారు. లాపెరే మరణంపై ఈ-కోమ్యాప్ టెక్నాలజీ సిబ్బంది విచారం వ్యక్తంచేస్తున్నారు. ఊహించలేని విషాదం. ఆమె మరణానికి కారణమైన పరిస్థితులు తీవ్ర బాధని కలిగిస్తున్నాయని ట్వీట్ చేసింది. ఈ-కోమ్యాప్ వృద్ధిలో లాపెరే దూరదృష్టి, అంకిత భావం కలిగిన గొప్ప లీడర్' అంటూ కొనియాడింది. వెలుగులోకి వచ్చిన నివేదిక ప్రకారం, లాపెరే స్టార్టప్ కంపెనీ ఇ-కోమ్యాప్ టెక్నాలజీ సిఇఒగా బాధ్యతలు నిర్వహించేవారు. ఫోర్బ్స్ అండర్ 30 ధనవంతుల జాబితాలో స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ యేడాది ఆగస్టులో, ఈ-కోమ్యాప్ విలువ 8 మిలియన్లకు చేరుకుందని వెలుగులోకి వచ్చిన నివేదికలు హైలెట్ చేస్తున్నాయి.

## సిగ్నేచర్ గ్లోబల్ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, సెప్టెంబరు 27:** సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా బుధవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇది లిస్టింగ్ సమయంలోనే 15.5 శాతం ప్రీమియం ధరతో బిఎస్ఇలో దూసుకుపోయింది. దీంతో కంపెనీ షేర్ ఒక్కొక్కటి రూ.445 వద్ద జాబితా చేయబడింది. అయితే కంపెనీ మాత్రం షేర్ ధర ప్రైస్ బ్యాండ్ రూ.366-385గా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఈ ఐపిఒ సెప్టెంబరు 20 నుంచి సెప్టెంబరు 22 వరకు తెరవబడింది. సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా బిఎస్ఇలో రూ.445 వద్ద జాబితా చేయబడింది. కంపెనీ ఇంట్రాడేలో గరిష్టంగా రూ.474 రేటుకు చేరింది. అంటే మొదటి రోజే ఐపిఒలో పాల్గొన్న ఇన్వెస్టర్లు దాదాపు 20శాతాని కిపైగా మంచి లాభాలను అందుకున్నారు. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.730 కోట్లను సమీకరించింది. దీని కోసం రూ.1.57 కోట్ల విలువైన తాజా షేర్లు జారీఅయ్యాయి. అలాగే ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంది.





రియాల్టీ రంగంలో వ్యాపారం చేస్తున్న కంపెనీ కరోనా తర్వాత మిడిల్ క్లాస్ ప్రజల అవసరాలకు గృహాలను నిర్మించే పనిలో ఉంది. ఇందులో భాగంగా ఢిల్లీ-నేషనల్ కేపిటల్ రీజియన్‌లో సరసమైన గృహాలపై ప్రధానంగా దృష్టిసారించిందని సిగ్నేచర్ గ్లోబల్ వ్యవస్థాపకుడు, చైర్మన్ ప్రదీప్ అగర్వాల్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రజత్ కతురియా వెల్లడించారు.

## మైక్రోసాఫ్ట్‌తో ఇన్ఫోసిస్ టైఅప్

**ముంబై, సెప్టెంబరు 27:** మానవ జీవితంపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఓపెన్‌ఏఐ రూపొందించిన చాట్‌జిపిటి రాకతో ఏఐ టెక్నాలజీ దశ, దిశ పూర్తిగా మారిపోయింది. గూగుల్ వంటి దిగ్గజాలతో పాటు పలు సంస్థలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతలో తమ మార్కు చూపించడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయి. భారతీయ సాంకేతిక ప్రపంచాన్ని మరింత ముందుకు నడిపించేందుకు మైక్రోసాఫ్ట్‌తో ఇన్ఫోసిస్ జత కట్టింది. సంయుక్తంగా జెన్‌ఏఐ సొల్యూషన్లను అభివృద్ధి చేయడానికి ఇరు దిగ్గజాలూ సిద్ధమయ్యాయి. తద్వారా ఇన్ఫోసిస్ టోపాజ్, అజూర్ ఓపెన్‌ఏఐ సర్వీసెస్, అజూర్ కాగ్నిటివ్ సేవల అభివృద్ధికి రెండూ సహకరించుకోనున్నాయి. ఇరు కంపెనీలు తమ సొల్యూషన్స్‌తో ఎంటర్‌ప్రైజ్ ఫంక్షన్స్ మెరుగుపరచేందుకు కృత్రిమ మేధస్సు సామర్థ్యాలను ఓ చోట చేర్చనున్నాయి. ఇంటిగేటెడ్ సొల్యూషన్స్ డేటా, ఏఐ కలయికతో బిజినెస్ ఉత్పాదకత పెంచడానికి, ఆదాయ వృద్ధిలో కొత్త మార్గాల అన్వేషణకు నడుం బిగించినట్లు ప్రకటన విడుదల చేశాయి. మైక్రోసాఫ్ట్ సహకారంతో ఇన్ఫోసిస్ టోపాజ్ తన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి, డిజిటల్ నుంచి ఏఐ సొల్యూషన్‌లకు మారడానికి ప్రయత్నిస్తోంది. ఇందుకోసం అజూర్ ఓపెన్‌ఏఐ సర్వీస్ మరియు అజూర్ కాగ్నిటివ్ సేవలను ఉపయోగించనుంది. ఈ తరహా ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్‌లు కస్టమర్ల ఉత్పాదకసామర్థ్యాన్నిపెంచి, టర్న్-అరౌండ్ టైం ని తగ్గిస్తాయి. తద్వారా భవిష్యత్ కొత్త వ్యాపారాల్లో పెట్టుబడులకు ద్వారాలు తెరుస్తాయి.

## టాప్ ఇండియన్ స్టార్టప్‌గా 'జెప్టో'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ఇటీవల యూనికార్న్‌గా అవతరించిన ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ జెప్టో మరో ఘనత సాధించింది. ఎక్కువ మంది ఇష్టపడే వర్క్ ప్లేస్‌ల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. లింక్డిన్ తాజాగా విడుదల చేసిన టాప్ 25 అంకుర సంస్థల జాబితాలో టాప్ స్టార్టప్‌గా నిలిచింది. ఎంప్లాయిమెంట్ సోషల్ నెట్‌వర్క్ అయిన లింక్డిన్ బుధవారం 'టాప్ 25 ఇండియన్ స్టార్టప్'ల పేరిట ఈ జాబితా విడుదల చేసింది. నిపుణులు పని చేయాలనుకునే అంకుర సంస్థలకు యాన్యువల్ ర్యాంక్స్ ఇచ్చింది. అందులో జెప్టో ఫస్ట్ ర్యాంకుని సాధించింది. ఉద్యోగంలో ఎదుగుదల, ఉద్యోగార్థుల ఆసక్తి, సంస్థలో ఉద్యోగుల మధ్య సుహృద్భావ వాతావరణం వంటి కారణాలలో జెప్టో ఈస్థానంలో నిలిచింది. దీంతో గతేడాది నాలుగో స్థానంలో ఉన్న ఈ స్టార్టప్ మూడు స్థానాలు మెరుగుపరుచుకొని అగ్రగామిగా నిలిచింది. జెప్టో తర్వాత స్థానాల్లో ఈవీ క్యాబ్ అగ్రిగేటర్ బ్లూస్మార్ట్, ఫిన్‌టెక్ కంపెనీ డిట్టో ఇన్సూరెన్స్, ఆడియో ఓటిటి ప్లాట్‌ఫామ్ పాకెట్ ఎఫ్‌ఎం, స్కైరూట్ ఏరోస్పేస్ ఉన్నాయి. 'ఈ యేడాది జాబితాలో ఉన్న 20 అంకుర సంస్థల్లో 14 కొత్త స్టార్టప్‌లు కావడం విశేషం. ఇది దేశంలో స్టార్టప్ రంగంలో ఉన్న అపారమైన సామర్థ్యానికి అద్దంపడుతోంది' అని లింక్డిన్ ఇండియా తెలిపింది.





## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలకు ఇంట్రాడే కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతు లభించింది. దీంతో మధ్యాహ్నం తర్వాత నష్టాల నుంచి లాభాల్లోకి మళ్లాయి సూచీలు. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మూలంగా సూచీలు ఉదయం నష్టాలు చవిచూశాయి. చివరికి సెన్సెక్స్ 173.22 పాయింట్లు పెరిగి 66,118.69 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 51.75 పాయింట్లు పెరిగి 19,716.45 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.22 వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, ఐటిసి, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్స్, భారతీ ఎయిర్‌టెల్, విప్రో, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్, నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పిఎన్‌బి షేరు ఇంట్రాడేలో నాలుగేళ్ల గరిష్టానికి చేరింది. దీంతో మార్కెట్ విలువ లక్ష కోట్ల రూపాయలకు చేరువైంది. చివరకు షేరు విలువ 2.48 శాతం పెరిగి 81.30 రూపాయల వద్ద నిలిచింది.



## బైజూస్‌లో ఉద్యోగాల కోత..

**బెంగళూరు, సెప్టెంబరు 27:** దేశీయ అతిపెద్ద ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ భారీ పునర్వ్యవస్థీకరణకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా దాదాపు 3,500 మంది ఉద్యోగులను తొలగించే అవకాశం ఉందని సమాచారం. బైజూస్ ఇండియాకు ఇటీవలే కొత్త సిఇఒగా అర్జున్ మోహన్ బాధ్యతలు స్వీకరించిన విషయం విదితమే. ఇది జరిగిన కొన్ని రోజుల్లోనే భారీ మార్పులకు సంస్థ సిద్ధం కావడం విశేషం. తొలగించబోయే ఉద్యోగుల్లో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా ఉంటారని తెలుస్తోంది. ఫలితంగా ఉద్యోగుల వేతనాల కోసం వెచ్చిస్తున్న వ్యయాన్ని తగ్గించుకోవాలన్నది ప్రణాళిక. అలాగే వివిధ విభాగాలను విలీనం చేసి అన్నింటినీ బైజూస్ కిందకే తీసుకొచ్చేందుకు అర్జున్ మోహన్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఆయన కంపెనీలోని సీనియర్ ఉద్యోగులకు తెలియచేసినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు. ఈ వారమే ఈ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నిధుల ప్రవాహంలో ఇప్పటికే ఆటంకాలు ఎదురవుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో వీలైనంత వేగంగా పునర్వ్యవస్థీకరణ ప్రణాళికలను అమలు చేసి వ్యయాలను నియంత్రించాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ రెండు విభాగాల్లో ఒకే స్టాఫ్‌ను ఉంచాలని బైజూస్ యోచిస్తున్నట్లు తెలిసింది. ఫలితంగా అదనంగా ఉన్నవారిని బయటకు పంపనున్నారు. అనుబంధ సంస్థ 'ఆకాశ్ సహా విదేశీ వ్యాపారాల్లో ఎలాంటి తొలగింపులు ఉండబోవని తెలుస్తోంది. బైజూస్‌లో 2021లో అత్యధికంగా 52వేల మంది ఉద్యోగులు పనిచేశారు. ఇప్పుడు ఆ సంఖ్య 35వేలకు చేరి ఉంటుందని అంచనా.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.